22-12Pg1exHMNWJQE.qxd:22-12Pg1exHMNWJQE.qxd 1/1/02 8:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
22-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 324 పేజీలు: 16 వెల: 8.00

అగ్ర రాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్లే!
కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి
5లో

## ప్రభుత్వ పథకాలను అధికారులు ప్రజలకు చేర్చాలి

### ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తెలుసుకొని ముందుకు వెళ్లాలి

### ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం

### ఎస్‌హెచ్‌జి సభ్యుల తలసరి ఆదాయం పెంచాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరంగా ఉండాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశలో అనేక చర్యలు చేపడుతున్నాం, అవి ప్రజలకు తెలియాలి.ఆ పథకాల విషయంలో లబ్దిదారులకు సహకరించాలి.ఒక సమస్య ఎలా పరిష్కారమవుతుందో వారికి తెలియాలి. మానవీయ కోణంలో వారికి అండగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా పథకాలను ప్రజలకు దగ్గరగా తీసుకుని వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు.

ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్ పతిగా, రూ. లక్ష నుంచి రూ. 10 లక్షలు వరకు లాక్‌పతి, రూ. 10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో, రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ. కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్‌ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్‌ఎంఇ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలన్నారు. డ్రోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయకబృంద సభ్యులకు శిక్షణ అందించాలని చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయమార్గాలు మెరుగు పరిచేలా ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం >>2



## మహిళలకు ఉచిత బస్సుపై జనవరి 2న నిర్ణయం!

### కేబినెట్ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలకు అవకాశం

**విజయవాడ డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కొన్నింటిని వరుసగా అమలు చేస్తూ వస్తోంది. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కూడా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. గతంలోనే ఈ పథకం అమలు చేస్తారనే ప్రచారం జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం, మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ అమలులో ఉన్న రాష్ట్రాలలో పర్యటించడానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది. ఎపి రవాణా శాఖ మంత్రి ఛైర్మన్‌గా హోంమంత్రి మహిళా శిశు సంక్షేమం శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఈ కమిటీ సభ్యులుగా చేర్చింది ప్రభుత్వం. ఇక ఈ కమిటీ కన్వీనర్‌గా రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించింది. కమిటీ సమావేశాలు నిర్వహించడం కమిటీ ఇచ్చే సమాచారం పొందుపరచడం వంటి బాధ్యలను కన్వీనర్‌కు అప్పగించింది.

సాధ్యమైనంత త్వరగా సదరు రాష్ట్రాల్లో పర్యటనలు ముగించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వచ్చే నెల అంటే 2025 జనవరి 2వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

## అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

### హీరో అర్జున్ వైఖరిపై అసెంబ్లీలో వ్యాఖ్యానించిన తెలంగాణ సిఎం రేవంత్

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఒప్పుకోం

### తొక్కిసలాటలోనూ కొడుకు చేయి వదలని తల్లి

### మృతురాలి కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు21:** 'సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వంనుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగ్‌కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు' అని సినిమా ప్రముఖులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. తాను కుర్చీలో ఉన్నంత వరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. శనివారం అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై చర్చ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లి పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే, సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని చెప్పారు. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్నుపోయిందా? కాళ్లుపోయాయా? చేతులు పోయినవా, కిడ్నీ పోయిందా? ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తొక్కిసలాటలో ఒక తల్లి చనిపోయింది, కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు, ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా అని ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. 2వ తేదీన అనుమతి కోసం థియేటర్ వాళ్లు దరఖాస్తు చేసుకుంటే సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అనుమతి ఇవ్వడం లేదని 3న పోలీసులు థియేటర్ వాళ్లకు లేఖ రాశారన్నారు. పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా 4వ తేదీన రాత్రి 9.30 సమయంలో వాహనం రూఫ్‌టాఫ్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. >>2



## వ్యక్తిత్వ హననం చేయొద్దు

### ఒక్క మాటతో నా క్యారెక్టర్‌ను కించ పరచకండి

### పోలీసుల అనుమతితోనే సంధ్య థియేటర్‌కు వెళ్లా

### రోడ్‌షో చేయలేదు: హీరో అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** సంధ్య థియేటర్ ఘటన జరిగినప్పటి నుంచి తన మీద కొంత తప్పుడు ప్రచారం జరుగుతోందని, తన క్యారెక్టర్‌ను కించపరిచారని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రేవతి, గాయపడ్డ ఆమె కుమారుడు శ్రీతేజ్ కుటుంబానికి క్షమాపణలు చెప్తున్నానని తెలిపారు. పోలీసుల అనుమతి ఉంటేనే ఆరోజు థియేటర్‌కు వెళ్లానని.. >>2


## ఘోర ప్రమాదం నలుగురు మృతి

**మడకశిర టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని బుళ్ళ సముద్రం గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని టెంపో ట్రావెల్ వాహనం ఢీకొని నలుగురు మృతులు అనంత వాయువుల్లోకి కలిశారు, శనివారం వెకువజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు >>2

## పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

### 145 ఉత్పత్తులపై పన్ను శ్లాబ్ రేటు మార్చాలని కౌన్సిల్ సమావేశం నిర్ణయం

**జైసాల్మేర్, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్యబీమాలపై జిఎస్‌టిని రద్దుచేయడం లేదా తగ్గించడంనే నిర్ణయాన్ని అధ్యయనంచేసిన కమిటీ వాయిదావేసింది. శనివారం జైసాల్మర్‌లో జరిగిన 55వ జీఎస్టీ మండలి సమావేశంలో చర్చించిన రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఈనిర్ణయాన్ని వాయిదావేసారు. జిఎస్టీ రద్దులేదా తగ్గింపును మంత్రులు వ్యతిరేకించారు. బీహార్ డిప్యూటి ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మంత్రుల కమిటీ బీమాపై తన నివేదికను ఇచ్చింది. గ్రూప్ బీమా లేదా వ్యక్తిగ బీమా, లేక సీనియర్ సిటిజెన్ల బీమాయా అన్నది ఇదమిద్ధంగా స్పష్టం కాలేదు. >>2






శనివారం వివిధ రాష్ట్రల ఆర్థిక మంత్రులతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నిర్వహించిన సమావేశంలో ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## పథకాల కేటాయింపులలో ఎపికి ప్రాధాన్యమివ్వండి

### కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌ను కోరిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల

### వివిధ రాష్ట్రాల ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనపై కేంద్రం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదింపులు చేపట్టారు.ఇందు కోసం రాజస్థాన్‌లో జరిగిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎపి రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్‌ల కేటాయింపుల్లో ఎపికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. రెండువేల టిఎంసిల నీరు సముద్రం పాలవుతోంది. ఎపి సిఎం చంద్రబాబు పట్టి సీమద్వారా కృష్ణాగోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణాపెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందు తుంది. దేశంలోనే అతి తక్కువ వర్ష పాతం నమోదయ్యే అనంతపురం జిల్లా >>2

## రాంగోపాల్ వర్మకు ప్రభుత్వం షాక్

### నోటీసులు జారీ చేసిన ఫైబర్ నెట్



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదస్పద సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు రాష్ట్ర ప్రభుత్వం ఉహించని రీతిలో షాక్ ఇచ్చింది. వ్యూహం సినిమాకు నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వంనుంచి నిధులు పొందడంపై ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఆయనకు నోటీసులు పంపింది. వ్యూహం సినిమాకు తగినన్ని వ్యూస్ లేకపోయినా ఫైబర్‌నెట్ నుంచి కోటీ 15 లక్షల రూపాయల మేర అనుచితంగా లబ్ధి పొందడంపై రామ్‌గోపాల్ వర్మకు లీగల్ నోటీస్ జారీచేశారు. ఈ మేరకు ఫైబర్‌నెట్ ఛైర్మన్ జి.వి.రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఫైబర్‌నెట్ ఎండీ సహా ఐదుగురికి నోటీసులిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినందున 15 రోజుల్లోపు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వ్యూహం సినిమాకు వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా రామ్‌గోపాల్‌వర్మతో ఒప్పందం >>2

22-12pg2exHMNWJQE.qxd:22-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:29 AM Page 1





శనివారం కువైట్ విమానాశ్రయంలో ఓ ప్రవాస భారతీయుని పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

# మోడీజీ! మాతాతతో మాట్లాడండి..

## కువైట్‌లో ఉన్న తాతకోసం అభ్యర్థించిన ఓ మనవరాలు

### అక్కడికి చేరగానే మట్లాడి ఆమెకు తిరిగి సందేశం పంపిన ప్రధాని

**కువైట్, డిసెంబరు 21:** గల్ఫ్‌దేశాల పర్యటనలో భాగంగా కువైట్ పర్యటనకువెళ్లిన ప్రధాని ప్రవాసభారతీయులతో సమావేశం అయ్యారు. తానిచ్చిన మాటప్రకారం 101 ఏళ్ల మంగళ్‌సేన్ హాండా అనే మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని కలిశారు. ఆయనతో ఆత్మీయంగా మాట్లాడారు. ఓవైపు ప్రవాసభారతీయులంతా చప్పట్లు వందేమాతరం నినాదాలతో హోరెత్తిస్తుండగా అక్కడున్నవారందరినీ మోడీ పలకరించారు. మంగళ్‌సేన్ హాండాను కలవాలంటూ ఎక్స్ వేదికగా ఆయన మనవరాలుచేసిన అభ్యర్థనను అంగీకరించిన మోడీ కువైట్‌కు చేరుకున్న అనంతరం ఆయనతో ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. అదేవిధంగా రామాయణం, మహాభారతాలను అరబిక్‌భాషలో అనువదించిన అబ్దుల్లా అల్‌బరూన్, వీటిని అరబిక్‌భాషలో ప్రచురించిన అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌లనుకూడా పలకరించారు. కువైట్‌లో ఉన్న ప్రవాసుల్లో భారతీయులే ఎక్కువమంది ఉన్నారు. దేశ జనాభాలో 21శాతం మంది భారతీయులే. ప్రైవేటు ఉద్యోగుల్లో 30శాతంమంది భారతీయులే కనిపిస్తారు. వాణిజ్యపరంగా ఇరుదేశాలమధ్య మంచి సంబంధాలున్నాయి. 2023-24 ఆర్ధిక సంవత్సరంలో ఇరుదేశాలమధ్య 10.47 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం జరిగినట్లు అంచనా. భారతకు ముడిచమురును సరఫరాచేస్తున్న దేశాల్లో ఆరో అతిపెద్ద దేశం కువైట్. మనదేశపు అవసరాల్లో మూడుశాతంవరకూ కువైట్ మాత్రమే తీరుస్తోంది. భారతనుంచి కువైట్‌కు ఎగుమతులు రెండు బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే భారత్‌లోకువైట్ పెట్టుబడులు 10 బిలియన్‌డాలర్ల మార్కును దాటాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతంచేసే లక్ష్యంతోనే ప్రధానిమోడీ పర్యటనలో ఉన్నారు. కువైట్‌రాజు షేక్ మిషాల్ అల్‌అహ్మద్ అల్‌జుబేర్ అల్ సబహ్‌తో ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు.

# ప్రజలకు చేర్చాలి

అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఆయా ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ వెస్ట్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇందులోనే పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా, దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. పౌర సేవలపైనా అభిప్రాయ సేకరణతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవీఆర్ఎస్‌ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంతో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యతపెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పింది ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఇలా ప్రభుత్వంనుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు ప్రజలు ఓపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్‌కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమవంతుగా సహకరించాలన్నారు. ఈ క్రమంలోనే 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేష్ తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి పెట్టుబడి విషయంలోనూ కార్యదర్శి స్థాయిలో జాగ్రత్తగా డీల్ చేయాలని సూచించారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇప్పించడం ముందుకు వచ్చిందని చెప్పారు. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేశ్ వివరించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కు మంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా తానే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నట్లు చెప్పారు.ప్రాజెక్టు ఆలస్యమైతే వారికి వడ్డీలతో విషయంలో ఇబ్బందులు వస్తాయని చంద్రబాబు వివరించారు. ఆ కారణంగా ఇతర రాష్ట్రాలవైపు వారు చూసే అవకాశం ఉందన్నారు. అందుకే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై పదేపదే చెబుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకం కూడా ఉపాధి కల్పనలో కీలకమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు, సమర్థ పాలన అందించేలా అన్ని ప్రభుత్వశాఖలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.




శనివారం యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ లక్నోలోని మెడికల్ వర్సిటీ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

# రాంగోపాల్ వర్మకు ప్రభుత్వం షాక్

>> చేసుకున్నారని జీవి.రెడ్డి పేర్కొన్నారు. సినిమాకు కేవలం 1863 వ్యూస్ ఉన్నాయని ఈ లెక్కన ఒక్కో వ్యూస్‌కు 11 వేల రూపాయల చొప్పున నిబంధనలకు విరుద్ధంగా చెల్లించారని వివరించారు. దీనిపై వివరణ కోరుతూ లీగల్ నోటీస్ ఇవ్వనున్నామని జీవి.రెడ్డి వెల్లడించారు. ఇక ఏపి ఫైబర్ నెట్ సంస్థ చెల్లింపులపై ప్రస్తుత ఛైర్మన్ జీవి.రెడ్డి మీడియాకు సమాచారం అందించారు.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకు కేబుల్, ఇంటర్నెట్ అందించడమే లక్ష్యంగా 2016లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌ను అప్పటి సిఎం చంద్రబాబు ప్రారంభించారని జీవి రెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో ఎపిఎస్ఎఫ్ఎల్ కనెక్షన్ల సంఖ్య 5 లక్షలకు పడిపోయి, సంస్థ ప్రస్తుతం దివాలా అంచున ఉందని వివరించారు. గత ప్రభుత్వ తీరువల్లే దివాలా తీసే పరిస్థితి వచ్చిందని ఆయన సంస్థలో అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని తెలిపారు. "2019లో 108 మంది ఉద్యోగులతో నెలకు 40లక్షల ఖర్చుతో నడిపి 10 లక్షల కనెక్షన్లను పెంచాం. కనెక్షన్లు 10 లక్షల నుంచి 5 లక్షలకు పడిపోయినా భారీగా అక్రమంగా ఉద్యోగులను నియమించారు. గత ప్రభుత్వం 1363 మంది ఉద్యోగులను నియమించి నెలకు 4 కోట్లు వేతనాలు చెల్లించింది. ఉద్యోగుల వేతనాలు పదరెట్లు పెరిగినా ఆ మేరకు కనెక్షన్లు పెరగాల్సి ఉండగా తగ్గాయి. కేబుల్ ఆపరేటర్లను చిత్రహింసలకు, వేధింపులకు గురి చేశారు. ఏపీఎస్ఎఫ్ఎల్ కు 1262 కోట్లు అప్పు చేశారు. టిడిపి హయాంలో 3513 కోట్లు పెట్టుబడి పెట్టి 10లక్షల కనెక్షన్లు పెంచాం. అంతా రెడీగా ఉన్న సంస్థను వైఎస్సార్సీపీ హయాంలో 6869 కోట్లు ఖర్చుపెట్టి దివాలా తీయించారు. వందల మంది ఉద్యోగులను నియమించారు, వారంతా జీతాలు తీసుకుంటూ వైఎస్సార్సీపీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఇళ్లల్లో పనిచేశారు. విజిలెన్స్ విచారణ జరుగుతోంది.. నివేదిక వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వ్యూహం సినిమాను ఫైబర్ నెట్ లో టెలికాస్ట్ చేసి అక్రమంగా అధిక మొత్తాన్ని దర్శకుడు రాంగోపాల్ వర్మకు చెల్లించారు. ఎక్కడా లేని విధంగా 1863 వ్యూస్ వస్తే 2 లక్షలు చెల్లించాల్సి ఉండగా ఏకంగా 2.10 కోట్లు రాంగోపాల్ వర్మకు అక్రమంగా చెల్లించారు" అని జివి రెడ్డి వెల్లడించారు.

# అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

>> ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. అతను కేవలం థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు.కానీ థియేటర్‌కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారని పేర్కొన్నారు.దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగిందని వివరించారు.తొక్కిసలాట ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు.అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు... బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది..కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయిందని తెలిపారు. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది.ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా, శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదని,బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని,దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు.అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్‌షోచేస్తూ వెళ్లారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యం పై పోలీసులు కేసు పెట్టారు.బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారని తెలిపారు.ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈఘటనలో కేసు నమోదు చేసి, కొంతమందిని అరెస్టు చేశారని చెప్పారు. ఘటన తర్వాత హీరో ఇంటికి వెళ్లి కేసునమోదు అయ్యిందని పోలీసులుచెప్పారన్నారు. పోలీసుల పట్ల హీరో అల్లుఅర్జున్ దురుసుగా ప్రవర్తించారని, విచారణలో భాగంగాహీరోను పోలీసులు పీఎస్‌కు తీసుకెళ్లార న్నారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది.ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం అని ప్రశ్నించారు.

# వ్యక్తిత్వ హననం చేయొద్దు

>> అక్కడ థియేటర్ ముందు రోడ్ షో చేయలేదన్నారు. థియేటర్ లోకి వెళ్లిన తర్వాత తనతో ఎవరూ ఏమీ చెప్పలేదని, పోలీసులు వచ్చి జనం అధికంగా గుమికూడారని, వెళ్లమని చెప్తే వెళ్లిపోయానని తెలిపారు. తనపై చేసినవన్నీ తప్పుడుఆరోపణలేనని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. సిఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లుఅర్జున్ శనివారం రాత్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. తన క్యారెక్టర్‌ను తక్కువచేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్దిదూరంలో నాకారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చి జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకు నాకు తెలియదు. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్‌చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దనివారించింది. అందుకే నేను ఆస్పత్రికివెళ్లలేదు అన్నారు. "నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననంచేస్తున్నారు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో మీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నా. త్వరలోనే అన్నింటికీ సమాధానమిస్తా" అని అల్లు అర్జున్ అన్నారు.

# ప్రాధాన్యమివ్వండి

>> రాయలసీమలోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలోనే వర్షపాతం తక్కువ కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఎపిలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయా స్కీంలో భాగంగా ఇఎపి ప్రాజెక్టుల ద్వారా రాయితీలు ఎపికి అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఇఎపి ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90 : 10 పద్ధతిన పూర్వోదయా స్కీం నిధులను అందివ్వాలి.

గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ, ఏవియేషన్ యూనివర్శిటీ సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్‌టైల్ క్లస్టర్లను ఏర్పాటుకు నిధులివ్వాలని కోరారు.

THE GOVERNMENT OF BODOLAND

Results of 21/12/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 939115
2nd Prize Rs.7000/- 80011
3rd Prize Rs.3500/-
10429 16158 32773 34632 48104
48256 57735 69691 85766 95646
4th Prize Rs.200/-
2661 2996 3756 5398 5429
5512 7131 7449 7697 8025
5th Prize Rs.100/-
0329 1133 1968 2287 2778
2969 4595 7095 7522 8716
6th Prize Rs.50/-
0001 1548 3768 5399 7275 8517
0025 1713 3782 5533 7288 8696
0087 1787 3813 5750 7358 8734
0254 1876 3865 5877 7611 8771
0263 1985 4021 5908 7618 8945
0410 2102 4117 5928 7640 8989
0531 2161 4349 6010 7739 9074
0593 2256 4502 6219 7807 9141
0652 2563 4618 6541 7914 9236
0687 2678 4639 6587 7948 9325
0719 2799 4640 6626 8253 9442
0739 2984 4743 6650 8285 9641
0969 3056 4868 6710 8299 9813
0986 3221 5176 6810 8306 9937
1033 3438 5268 6840 8396 9989
1139 3464 5281 6931 8439
1157 3509 5393 6996 8450

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 844004
2nd Prize Rs.7000/- 04313
3rd Prize Rs.3500/-
11549 16916 39075 40731 47493
49867 57529 64786 66826 78825
4th Prize Rs.200/-
2184 3969 4135 5017 6782
7626 7859 7875 8043 9706
5th Prize Rs.100/-
0187 0523 1055 3289 4785
4994 5073 7516 7713 8665
6th Prize Rs.50/-
0037 1845 3349 5285 7146 9088
0420 1945 3362 5294 7167 9094
0586 2008 3430 5340 7171 9137
0793 2203 3442 5450 7268 9187
0866 2338 3522 5484 7684 9239
0905 2544 3577 5677 7746 9246
0948 2594 3733 5785 7895 9276
0980 2627 3751 5788 8112 9481
1006 2685 4151 5992 8161 9570
1166 2756 4397 6121 8450 9754
1217 2758 4436 6133 8469 9778
1276 2840 4527 6259 8577 9848
1318 2879 4664 6371 8611 9959
1403 2921 4712 6377 8743 9965
1679 3138 4756 6447 8767 9966
1770 3215 4773 6621 8818
1818 3336 5205 6756 9072

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 832698
2nd Prize Rs.7000/- 92233
3rd Prize Rs.3500/-
16279 31797 35599 63021 77209
77293 81090 89645 97501 99375
4th Prize Rs.200/-
0296 0840 1074 1430 1595
2679 3112 4711 5475 7005
5th Prize Rs.100/-
3221 4048 4118 5535 7089
7401 9259 9545 9627 9901
6th Prize Rs.50/-
0018 1456 3572 5711 7325 8601
0118 1594 3637 5749 7772 8767
0169 1607 3794 5828 7790 8798
0230 1850 3798 5837 7899 8847
0241 2028 3917 5910 7950 8987
0331 2187 4001 5958 8069 9017
0805 2249 4252 5963 8093 9172
0873 2305 4282 6038 8177 9174
0903 2435 4380 6310 8195 9302
0911 2474 4471 6359 8230 9416
0931 2478 4487 6571 8234 9603
0985 2488 4703 6643 8271 9617
1034 2868 5169 6680 8383 9832
1089 2929 5386 6707 8503 9983
1104 2998 5493 6720 8517 9985
1237 3089 5494 7048 8570
1367 3413 5661 7088 8600

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 329862
2nd Prize Rs.7000/- 95303
3rd Prize Rs.3500/-
12532 14352 14674 17883 37019
44458 58089 59663 70257 85888
4th Prize Rs.200/-
0992 2005 2455 3525 6298
6378 7392 8734 9274 9405
5th Prize Rs.100/-
0912 2269 2414 3845 6012
6373 6905 7715 8011 8599
6th Prize Rs.50/-
0080 1870 3975 5075 7118 8131
0232 1882 4047 5234 7230 8173
0353 1889 4195 5371 7318 8225
0439 1910 4270 5815 7356 8374
0472 2018 4278 5841 7395 8458
0560 2172 4285 5875 7433 9175
0705 2294 4288 5885 7464 9301
0793 2436 4320 5978 7468 9393
0816 2451 4335 6221 7575 9453
0843 2586 4488 6437 7632 9460
0933 2723 4533 6602 7669 9501
1001 2944 4677 6656 7697 9667
1168 2955 4738 6671 7712 9697
1220 2956 4767 6695 7804 9980
1314 3092 4841 6870 7850 9985
1606 3164 4850 6945 7914
1781 3893 4892 7086 8070

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 529490
2nd Prize Rs.7000/- 69194
3rd Prize Rs.3500/-
04143 10714 13530 44906 53501
77469 86766 93073 95852 97249
4th Prize Rs.200/-
0578 0608 2137 3808 4234
4408 5172 5705 7417 9896
5th Prize Rs.100/-
0107 0405 0444 1785 2857
4511 4528 6611 8369 9447
6th Prize Rs.50/-
0047 2638 4494 5790 7045 8742
0136 2702 4497 5825 7098 9228
0250 2909 4527 5973 7222 9288
0414 2991 4639 6089 7329 9339
0577 3110 4741 6133 7411 9379
0588 3282 4801 6263 7480 9394
0815 3350 4953 6312 7484 9446
0916 3613 5079 6323 7651 9678
1173 3638 5115 6391 7828 9768
1201 3640 5298 6482 7908 9781
1474 3878 5360 6550 7915 9826
1671 3889 5367 6564 7917 9901
1714 4103 5399 6713 8037 9913
1791 4250 5560 6848 8100 9987
2144 4256 5613 6907 8147 9995
2223 4313 5631 6957 8401
2598 4320 5709 6973 8699

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 737414
2nd Prize Rs.7000/- 48340
3rd Prize Rs.3500/-
00630 03283 19625 33219 34719
48228 54407 75311 76082 81683
4th Prize Rs.200/-
0484 1250 1770 2447 3013
4325 5359 6611 6762 9113
5th Prize Rs.100/-
0525 0699 0719 2002 2341
5099 5199 6447 7378 9953
6th Prize Rs.50/-
0041 1756 3362 5622 7709 9179
0066 1763 3582 5814 7711 9183
0234 2248 3586 5917 8026 9227
0342 2498 3646 6121 8062 9238
0393 2557 3647 6132 8158 9386
0547 2611 3705 6156 8170 9479
0568 2700 3734 6220 8321 9503
0755 2850 3853 6260 8400 9524
1253 2882 3910 6534 8410 9605
1304 2947 4344 6628 8539 9611
1488 3020 4540 6665 8829 9699
1508 3047 4690 6723 8847 9715
1538 3091 5356 6950 8965 9864
1625 3275 5414 7154 9044 9942
1662 3304 5566 7155 9055 9961
1711 3307 5581 7329 9151
1713 3353 5604 7447 9160

THE GOVERNMENT OF BODOLAND

Results of 21/12/2024

M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 579113
2nd Prize Rs.7000/- 86559
3rd Prize Rs.3500/-
05629 11142 19619 24234 29834
38573 41549 59145 84841 91010
4th Prize Rs.200/-
3255 3539 3762 4290 4665
7903 8911 8972 9321 9524
5th Prize Rs.100/-
1753 1773 2361 3377 4374
5919 7389 8613 9818 9879
6th Prize Rs.50/-
0053 1677 2944 4688 6102 7733
0142 1868 2962 4907 6264 7794
0217 1882 2963 4960 6290 7981
0252 1920 2981 5038 6465 8230
0523 2001 3245 5085 6642 8455
0583 2026 3367 5131 6729 8587
0681 2053 3391 5155 6778 8970
0819 2154 3506 5343 6783 9026
1207 2206 3513 5436 6940 9179
1243 2246 3524 5474 7038 9251
1405 2269 3651 5486 7157 9428
1456 2373 3938 5688 7226 9481
1463 2548 4129 5693 7457 9494
1497 2559 4161 5811 7465 9917
1541 2730 4167 5853 7521 9955
1558 2757 4296 5899 7528
1591 2795 4438 6033 7710

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 669824
2nd Prize Rs.7000/- 49988
3rd Prize Rs.3500/-
03577 27450 28794 30058 35080
42473 60004 76425 82815 92622
4th Prize Rs.200/-
0295 0707 2535 2975 4853
5064 5485 7346 8102 9972
5th Prize Rs.100/-
0145 1482 1945 3995 4638
6305 6960 7746 8303 9086
6th Prize Rs.50/-
0053 1778 3200 5359 6866 8243
0434 1802 3237 5609 6924 8252
0548 1892 3412 5848 6942 8445
0603 1926 3438 6031 6952 8556
0613 1992 3649 6032 7115 8755
0820 2004 3823 6075 7118 8827
0829 2179 4306 6116 7137 8880
1027 2229 4329 6208 7220 8897
1118 2515 4351 6306 7274 9015
1180 2567 4494 6328 7383 9042
1360 2615 4581 6567 7386 9099
1387 2666 4641 6614 7628 9461
1405 2673 4676 6619 7700 9605
1629 2709 4702 6631 7983 9699
1688 2734 4727 6648 8128 9860
1723 3008 5071 6674 8231
1747 3176 5160 6753 8235

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 845577
2nd Prize Rs.7000/- 61781
3rd Prize Rs.3500/-
14354 16256 34343 39104 45854
47953 48996 76751 90626 95901
4th Prize Rs.200/-
0786 2731 2930 3197 3887
4509 4868 5045 5561 7030
5th Prize Rs.100/-
0197 1019 2774 3089 3870
5048 6592 8075 8355 9069
6th Prize Rs.50/-
0059 1856 3672 5239 6836 8353
0067 2032 3807 5290 7199 8462
0165 2055 3913 5291 7214 8520
0679 2097 4265 5367 7284 8594
0685 2334 4289 5525 7328 8596
0736 2499 4334 5781 7339 8694
0782 2655 4340 5954 7594 8752
0902 2657 4414 6097 7680 9028
0947 2694 4437 6114 7930 9047
1424 2867 4440 6120 7979 9185
1465 3124 4544 6158 7989 9235
1467 3436 4651 6329 8059 9348
1578 3454 4655 6348 8123 9363
1626 3587 4781 6428 8165 9373
1727 3610 4900 6503 8199 9844
1730 3651 5049 6711 8321
1749 3666 5175 6716 8322

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 273163
2nd Prize Rs.7000/- 73185
3rd Prize Rs.3500/-
09131 16204 26893 28476 36002
50909 51244 52015 54910 98096
4th Prize Rs.200/-
0527 1333 2733 3207 3462
4425 5587 6089 8198 8512
5th Prize Rs.100/-
2084 2146 3272 3587 5404
5624 6708 6870 8335 8463
6th Prize Rs.50/-
0060 1492 3511 4734 6424 8204
0308 1627 3541 4739 6645 8486
0431 1719 3559 5004 6800 8895
0557 1922 3577 5095 6947 8958
0611 2012 3744 5127 7133 8997
0713 2344 3791 5156 7186 9098
0838 2466 3873 5182 7445 9119
0878 2552 3892 5265 7596 9219
0947 2923 3938 5295 7624 9263
1006 2932 3979 5558 7640 9514
1021 3090 4020 5727 7719 9519
1066 3360 4107 5764 7727 9577
1069 3382 4238 5873 7778 9590
1318 3431 4254 5919 7848 9749
1365 3453 4331 6017 7874 9925
1431 3463 4556 6128 7994
1452 3498 4596 6316 8004

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 971110
2nd Prize Rs.7000/- 82727
3rd Prize Rs.3500/-
14280 14747 25232 36370 47692
58256 58827 71759 82433 93247
4th Prize Rs.200/-
1702 1816 2221 2736 5078
5083 5181 6554 6649 8439
5th Prize Rs.100/-
1467 3577 4235 6353 6364
6628 8383 8467 8907 9940
6th Prize Rs.50/-
0205 1982 3432 5288 7153 8599
0294 1997 3493 5343 7157 8697
0334 2127 3666 5441 7176 8714
0645 2188 3721 5524 7305 8855
0680 2364 3882 5560 7381 8959
0687 2416 4065 5911 7417 9107
0943 2447 4317 5947 7436 9303
0950 2755 4493 5984 7524 9522
1352 2776 4537 6409 7627 9537
1367 2980 4627 6418 7703 9593
1409 3069 4745 6615 7812 9624
1451 3076 4943 6673 7942 9721
1458 3092 4971 6692 8033 9931
1493 3114 4973 6785 8314 9950
1542 3151 5018 6842 8378 9951
1576 3409 5106 6931 8448
1675 3426 5250 6942 8596

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 824790
2nd Prize Rs.7000/- 35169
3rd Prize Rs.3500/-
13525 24422 35699 46450 57302
68508 68838 79791 81711 92354
4th Prize Rs.200/-
0413 3661 4105 4725 4998
5092 6012 8310 8492 9857
5th Prize Rs.100/-
0009 0383 0511 0950 6165
6286 6577 6919 8243 8510
6th Prize Rs.50/-
0184 1586 3063 4757 6546 9027
0252 1850 3112 4793 6630 9074
0254 1972 3146 4947 6812 9235
0295 2005 3368 4979 6848 9237
0734 2146 3628 5094 7014 9241
0736 2279 3643 5120 7599 9242
0762 2325 3648 5146 7613 9263
0838 2375 3702 5547 7829 9380
0927 2408 3787 5696 7861 9413
1019 2446 3827 5705 8082 9438
1021 2556 3973 5741 8110 9547
1074 2676 3987 5763 8270 9562
1202 2739 4086 5813 8404 9588
1297 2798 4231 6204 8676 9673
1303 2813 4268 6205 8787 9967
1384 2840 4478 6279 8831
1520 2979 4497 6298 8959

# మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

## పోలీసులు అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వలేమని వెల్లడి

## విష్ణుపై ఎలాంటి పోస్టులు వద్దని మనోజ్‌కు సిటి సివిల్ కోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** టాలీవుడ్ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురయ్యింది. జర్నలిస్టుపై దాడిచేసిన ఘటనలోపోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషన్‌ను హైకోర్టు శనివారం తిరస్కరించింది, మోహన్ బాబు హైదరాబాద్‌లోనే వున్నట్లు అఫిడవిట్ దాఖలు చేస్తే అప్పుడు ఏదైనా తేలుస్తామని హైకోర్టు పేర్కొంది. ఇతర ప్రాంతాలలో వుండి పిటిషన్ దాఖలు చేయడం వల్ల ప్రయోజనం వుండదని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు మోహన్ బాబు చిన్న కుమారుడు మనోజ్‌కు సిటీ సివిల్ కోర్టు మధ్యంతర నిషేధ ఉత్తర్వులు జారీ చేసింది. సోదరుడు విష్ణు గురించి యూట్యూబ్ లేదా ఇతర సోషల్ మీడియా ద్వారా ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, ఆయన పరువు నష్టం కలిగించే విధంగా మాట్లాడవద్దని ఆదేశాలు జారీచేసింది. కుటుంబవివాదాల నేపథ్యంలో మనోజ్‌చేసిన వ్యాఖ్యలు విష్ణును మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టులో శనివారం నాడు వాదనలు జరిగాయి. దీనికి సంబంధించిన ఆధారాలను విష్ణు తరపు న్యాయవాదులు కోర్టుకు సమర్పించారు. దీనిని విచారించిన న్యాయమూర్తి మనోజ్ భవిష్యత్తులో తన సోదరుడు విష్ణుపై ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని మధ్యంతర నిషేధ ఉత్తర్వులు ఇచ్చారు.

# ఉత్తరాంధ్రలో వర్షాలపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

>> ఇందుకోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చౌదరి చెప్పారు. అంతకు ముందే మంత్రులకమిటీ ఆరోగ్యబీమాపై సీనియర్ సిటిజన్లకు మినహాయింపు ఇవ్వాలని, అలాగే జీవితబీమాపై జిఎస్టీని ఐదుశాతంకు తగ్గించాలనిసూచించింది. ఐదులక్షల బీమా కవరేజి ఉన్న పాలసీలపై ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. ఈ రేట్ క్రమబద్ధీకరణకోసం ఏర్పాటుచేసిన కమిటీకి కన్వీనర్ అయిన సామ్రాట్ చౌదరి ఈ నివేదికలో 148 ఉత్పత్తులపై సమావేశంలో ప్రస్తావనకు రాలేదన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబ్‌లకు తోడు 35శాతం జీఎస్టీతో మరో శ్లాబ్‌ను కూడా తీసుకువచ్చేందుకు సిఫారసుచేసింది. హానికర ఉత్పత్తులకు ఈ శ్లాబ్ అమలవుతుంది. బీమా ప్రీమియంలపై ఏకాభిప్రాయానికి రాలేదు. బీమాప్రీమియం టాక్స్ తగ్గించడం వల్ల తమకు రాబడులు దెబ్బతింటాయని అనేక రాష్ట్రాలు వ్యతిరేకించాయి.

# ఘోర ప్రమాదం, నలుగురు మృతి

>> మృతి చెందగా.. మరో ఇద్దరు మడకశిర ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందారు.మరో పది మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించగావారికి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్ణాటక ప్రాంతం తూమ కూరు , మరికొందరిని బెంగళూరు తరలించారు. అమరాపురం మండలం , గుడిబండ మండలం , 13 మంది రెండు మండలాలకి చెందినవారు .

అనంతరం కర్ణాటక ప్రాంతానికి చెందిన డ్రైవర్ మనోజ్ కుమార్ కూడా మృతి చెందారు .తిరుమల దేవస్థానంలో దర్శనానికి వెళ్లి స్వగ్రామమైన అమరాపురం ,గుడిబండ మండలాలకు తిరుగు ప్రయాణంలో క్షతగాత్రులు వస్తుండగా టెంపో ట్రావెల్ వాహనం ఆగి ఉన్న లారీని ఢీకొని ప్రమాదం కు చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వ్యాన్‌లో 14మంది యాత్రికులు ఉన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతులు గుడిబండ, అమరాపురం మండలాల వాసులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు ఈ ప్రమాదం ఏలా జరిగిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు

## వారం - వర్జ్యం

తేది : 22-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.2.33
ఉత్తర పూర్తి
వర్జ్యం : మ.2.18-4.05
దు.సా.4.14-4.58
శుభసమయం : ఉ.6.00-7.00,
2) 5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** గతంలో చేయించిన ఇన్సూరెన్స్‌లు ఉపయోగకారిగా పరిణ మిస్తాయి. నూతన పరిచయాల పెరుగుతాయి.

**వృషభం:** కొంత ధనాన్ని అడ్వాన్సులుగా ఇస్తారు. ఉద్యోగస్థులకు అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే అధికారంగా పత్రాల మీద సంతకములు జరుగవచ్చు.

**కర్కాటకం :** అనుకున్న బదిలీ లభిస్తుంది. ప్రచురణ, స్టేషనరీ వ్యాపారస్థులకు అనుకూలం.

**సింహం:** సహోదర, సహోదరీ వర్గమునకు మీ శక్తికి మంచి సహాయ సహకారములను అందిస్తారు.

**కన్య :** పొదుపు చేసిన ధనాన్ని కొత్త పెట్టుబడిగా పెడతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**తుల :** లిటిగేషన్ మనస్తత్వము కలిగిన వారి వలన చికాకులు తప్పకపోవచ్చు.

**వృశ్చికం:** పిల్లల పురోగతి మీరు ఊహించిన దాని కన్నా మెరుగ్గా వుంటుంది. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు.

**ధనుస్సు:** ఆశించిన విధంగా కాక పోయినా బ్యాంకు ఋణాలు మంజూరు అవుతాయి.

**మకరం:** గృహ ముందు కొన్ని సౌకర్యములను ఏర్పరచుకుంటారు. పనులు సకాలంలో పూర్తి.

**కుంభం:** తనఖా వస్తువులను విడిపిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**మీనం :** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ నుంచి జాతీయస్థాయి అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కార్ అవార్డును అందుకున్న గుంతకల్లువాసి అంథోనీ దొరైరాజ్

# గుంతకల్లు వాసికి రైల్వే అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కార్ అవార్డు

## దక్షిణ మధ్య రైల్వేలో మరో ఐదుగురికి..

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21, ప్రభాత వార్త:** భారతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని దేశస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను 101 మంది సిబ్బందికి రైల్వేశాఖ ప్రతిష్టాత్మక " అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కారం " వ్యక్తిగత అవార్డులతో పాటు, సివిల్ ఇంజనీరింగ్, నిర్మాణాల విభాగం సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్ లతో ఘనంగా సత్కరించించింది. రైల్వేశాఖలో 202324 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామార్థ్యాలను కనబరిచిన రైల్వేజోన్ లను, విభాగాలను గుర్తించి, ఈనెల13, 16 తేదీల్లో ఎంపిక చేసిన రైల్వే బోర్డు శనివారం విజేతలకు రైల్వేబోర్డు వ్యక్తిగత అవార్డులను ప్రదానం చేసింది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం, భారత్ మండపం ఆడిటోరియంలో శనివారం జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వేశాఖామంత్రి అశ్వినీవైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేశారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే నుంచి రైల్వే బోర్డు వ్యక్తిగత అవార్డుకు ఎంపికైన వారు: ౖైల్వే వాణిజ్య వర్తక విభాగం ద్వారా రైల్వే రెవెన్యూను పెంపొందించే విధానాలను అభివృద్ధి చేయడంతోపాటు అమలుచేస్తే రైల్వే రెవెన్యూ పెరిగేందుకు దోహద పడుతుంది. రైల్వేలో సరికొత్తగా ఈ విధానాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా రైల్వే ఆదాయం పెరుగుతుందని రూపొందించిన ఈప్రక్రియను అనంతపురం జిల్లా, గుంతకల్లులోని సత్యనారాయణ పేటకు చెందిన అంటోనీ దొరైరాజ్ రైల్వే బోర్డుకు నివేదించారు. ప్రస్తుతం ఆంటోనీ దొరైరాజ్ సికింద్రాబాద్ లోని పి సి సి ఎం కార్యాలయంలో సి సి ఐ/సి సి ఎస్ గా పనిచేస్తున్నారు. అతనితో పాటు సీనియర్ డి ఇ ఎన్ కోఆర్డినేషన్ గా పనిచేస్తున్న జె.వెంకట అనూష, సీనియర్ డి సి ఎం గా పనిచేస్తున్న వావిల్లపల్లి రాంబాబు, సుహీత్ శర్మ, ఎస్ ఎస్ ఇ లుగా పనిచేస్తున్న ఆదినారాయణ, వినోద్ లు ఎంపికయ్యారు.కాగా దక్షిణ మధ్య రైల్వే సివిల్ ఇంజనీరింగ్ విభాగం షీల్డ్ ను జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, పి సి ఇ పి ఎస్ బ్రహ్మానందం, సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాల విభాగానికి సంబంధించిన షిల్డ్ ను జీఎం జైన్, ముఖ్య పరిపాలన అధికారి సత్య ప్రకాష్ లు షేరింగ్ షీల్డ్ లను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ నుంచి అందుకున్నారు.

# రూ.1.20 లక్షలు విలువ చేసే గంజాయి స్వాధీనం

## - నలుగురు నిందితులు అరెస్టు

**చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: చిత్తూరు** టుటౌన్ స్టేషన్ పరిధిలో శనివారం ఇన్స్పెక్టర్ నెట్టికంఠయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఇరువారం బోడిగుట్ట పరిసరాల్లో దాడులు నిర్వహించి గంజాయి నిల్వ వుంచి రవాణా చేయడానికి సిద్ధంగా వున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 1.20 లక్షల రూపాయల విలువైన 8.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ నెట్టికంఠయ్య వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు నగర పరిధిలో పలువురు గంజాయి విక్రయాలు నిర్వహిస్తూ యువతను చెడు వ్యసనాలకు బానిసలు చేస్తున్నారని సమాచారం వుండటంతో ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో తన నేతృత్వంలో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది ఇరువారం బోడిగుట్ట పరిసరాల్లో శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనికీల్లో బోడిగుట్ట పరిసర ప్రాంతంలో ఒక స్కూటీలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కన్పించడంతో తనిఖీలు నిర్వహిస్తే వారి నుండి 8.1 కేజీల గంజాయి లభ్యమైందన్నారు. ఈ మేరకు వీరిలో సంతపేట తంగవేలు కాలనీకి చెందిన బిఆర్ అమరనాథ్(37), చిత్తూరు హాస్పిటల్ రోడ్డుకు చెందిన దేవేంద్ర(47), గూలింగ్స్‌పేట ఎంజిఆర్ వీధికి చెందిన డి.లోకేష్(25), కార్తీక్(20)లు వున్నారని వీరికి బంగారుపాళ్యం చీకూరుపల్లికి చెందిన వాసు అనే వ్యక్తి గంజాయిని వైజాక్ ఏజెన్సీ ఏరియా నుండి తెప్పించి విక్రయిస్తాడన్నారు.

# వైకుంఠద్వార దర్శనాలకు రేపు, ఎల్లుండి

## శ్రీవాణి బ్రేక్, ఎస్ఇడి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో

### - జనవరి 10నుండి 19వరకు అవకాశం
### - ఆ రోజు మాజీలకు దర్శనాలు రద్దు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిగే తిరుమల ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు శ్రీవాణి బ్రేక్, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు టిక్కెట్లు ఆన్‌లైన్‌లో సోమవారం, మంగళవారం ఉదయం టిటిడి విడుదల చేస్తోంది. రానున్న జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులు గోవిందుని ఆలయంలో మోక్షమార్గమైన వైకుంఠద్వారాలను తెరచి భక్తులను అనుమతించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లు, కార్యాచరణ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సిద్ధం చేశారు. జనవరిలో పదిరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులను తిరుమలకు అనుమతించినా ,దర్శనానికి ఆలయంలోనికి అనుమతించరు. ఆ పదిరోజులు రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనాలను రోజుకు వెయ్యిలెక్కన విడుదల చేయనున్నారు. ఇక 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేల లెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. ఈ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిడి అధికారులు పారదర్శకంగా విడుదల చేసి సామాన్యభక్తులు అందుకునే చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులు సులభంగా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఐటి విభాగం చర్యలు తీసుకుంది. 23వతేదీ రేపు సోమవారం ఉదయం 11గంటలకు శ్రీవాణి బ్రేక్‌దర్శన టిక్కెట్లు, 24వతేదీ మంగళవారం ఉదయం 11గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు .పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఇప్పుడు రానున్న జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 500 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 10 ప్రాంతాల్లో జనవరి 9వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేయనున్నారు.ఆ పదిరోజులు ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐ దర్శనాలను రద్దుచేయడం జరిగింది. జనవరి 10వతేదీ శుక్రవారం కావడం, ఆ రోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి 3.30గంటలకు అభిషేకం నిర్వహిస్తారు. ఈ పవిత్రమైన సేవ అనంతరం స్వామివారికి అలంకరించి ఆ తరువాత ఏకాదశిరోజు ఉదయం 5.45గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి. అధికరద్దీ కారణంగా ఆలయంలో వేదాశీర్వచనం రద్దుచేశారు. అదేరోజు ఉదయం 9గంటలకు స్వర్ణరథం, 11న ఉదయం చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరుగుతుంది. గోవిందమాల భక్తులకు ఎటువంటి ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించరు. వైకుంఠద్వార దర్శనాల రోజుల్లోరోజుకు 3.50లక్షలు లడ్డూలు అదనంగా నిల్వచేస్తారు. భక్తులకు టీ,కాఫీ, పొంగల్, చక్కెరపొంగలి, ఉప్మా పంపిణీ చేసేలా ఆదేశాలు వెలువడ్డాయి. ఆ పదిరోజుల్లో భక్తులు తిరుపతిలోనూ గదులు పొందాలి.ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. జనవరి 10వతేదీ మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లకు దర్శనాలు ఇవ్వరు.

# విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



ఠాగూర్ గ్రంథాలయంలో ప్రపంచ ధ్యాన దినోత్సవంలో విద్యార్థినిలు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** స్ఫూర్తి కుటుంబం ఆంధ్ర ప్రదేశ్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో బందర్ రోడ్ లోని ఠాగూర్ మెమో రియల్ గ్రంధాలయంలో డిసెంబర్ 21 న ప్రపంచ ధ్యాన ఉత్సవం సందర్భం గా ఆధ్యా త్మిక విశ్వగురువు , సైంటిఫిక్ సెయింట్ , పూర్ణ గురుదేవులు శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు అనుగ్రహించిన ఆసన , ప్రాణాయామ , ధ్యాన ప్రక్రియలో విద్యార్థి ,విద్యార్థునులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లుగా యోగ శిక్షకులు శ్రీప్రభాకర్ చెప్పారు. ఆసన ,ప్రాణాయామం ,ధ్యానం గురించి ,వాటి వల్ల ఉపయోగాలు గురించి కూడా వివరిం చారు . స్ఫూర్తి కుటుంబం ట్రస్టీ శ్రీ చొప్పరపు నారాయణ రావు గారు ప్రస్థాన సాధన లో కలిగే ఖిపరివర్తనఖి కారణంగ, మనసుకుఇన్నోవేటివ్ కాన్స్ియస్ నెస్ కలుగుతుంది అని గురుదేవులు గురు విశ్వస్ఫూర్తి తెలియచేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి శ్రీమతి రమాదేవి గారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు స్ఫూర్తి కుటుంబం వాలంటీర్స్ శిక్షణకులు 35 మంది పాల్గొన్నారు.

# పిఎం రాష్ట్రీయ బాల పురస్కార్‌కు క్రీడాకారిణి ఎంపిక



క్రీడాకారిణి జెస్సీ రాణి

విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి: పీఎం రాష్ట్రీయ బాల పురస్కార్‌కు ఏపీ క్రీడాకారిణి ఎంపికైంది.అంతర్జాతీయ స్కేటింగ్ వేదికపై రాణిస్తున్న గుంటూరు జిల్లాలోని మంగళగిరి క్రీడాకారిణి మాత్రపు జెస్సీరాజ్‌ను ప్రతిష్టాత్మక ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025 వరించింది.14 ఏళ్ల జెస్సీరాజ్ విజయవాడలోని ఓ ప్రైవేటు పాఠశాలలో తొమ్మితో తరగతి చదువుతోంది. దేశవ్యాప్తంగా ఏటా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన 25 మంది చిన్నారులకు కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. తాజా జాబితాను ఇటీవల కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ ప్రకటించింది. విజయవాడలో జెస్సీరాజ్ చదువుకుంటునే స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుంటుంది.ఆమె తన తొమ్మిదో ఏట నుంచి స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుంటుంది. తల్లిదండ్రులు రాధ, సురేష్‌ల ప్రోత్సాహం, కోచ్ సింహాద్రి సూచనలతో ఇప్పటి వరకు జాతీయ అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తూ 50 పతకాలు బహుమతులు సాధించింది. ఈ ఏడాది జూన్‌లో న్యూజిలాండ్ వేదికగా జరిగిన పోటీల్లో ఇన్‌లైన్ ఫ్రీ స్కేటింగ్ విభాగంలో బంగారు పతకం సాధించి సత్తా చాటింది. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఈ నెల 26న పురస్కారం అందుకోనున్నట్లు ఆమె తండ్రి సురేష్ తెలిపారు.

# అమ్మ భక్తులకు అరచేతిలో సమాచారం!

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని ఇంద్రకీలాద్రికి నేటి నుంచి ఈ నెల 25 వరకూ భవాని దీక్షల విరమణ కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారు. కొండపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దర్శించు కొని, ఇరుముడులు సమర్పిస్తారు. అంతమంది భక్తులు సులువుగా సేవలు పొందేలా ప్రభుత్వం ఈ ఏడాది సాంకేతిక సాయం తీసుకుంది. దర్శనాల బుకింగ్ ప్రసాదం కేంద్రాలు రవాణా సౌకర్యం పార్కింగ్ ప్రదేశాల్లో రద్దీ ప్రథమ చికిత్స కేంద్రాలు, కేశఖండశాల వివరాల సెల్‌ఫోన్‌లో తెలుసుకునే వీలు కల్పించింది. ముఖ్యంగా భవానీలు ఇరుముడలతో చేసే గిరి ప్రదక్షిన కోసం ఒక యాప్‌ను రూపొందించింది. ప్రదక్షిణ చేస్తున్న భక్తులు ఎక్కడున్నారు. ఎంత సేపటోల్ల ప్రదక్షిణ పూర్తి చేయగలరు వంటి వివరాలు అందులో తెలుసుకోవచ్చు.

# రాష్ట్రంలో కొన్ని బ్రాండ్ల మద్యం ధరలు తగ్గింపు

విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో కొత్త సంవత్సరం వేళ మందు బాబులకు మంచి కిక్కు ఇచ్చే వార్త. మద్యం కంపెనీల మరి కొన్ని ఏపీలో ధరలు తగ్గించేందుకు నిర్ణయించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే అందిస్తామని హామీ ఇచ్చింది. కొత్త మద్య పాలసీ మేరకు కొత్తగా మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. ధరల విషయంలోనూ వస్తున్న ఫిర్యాదులతో ప్రభుత్వం అలర్ట్ అయింది. కొద్ది రోజుల క్రితం మూడు కంపెనీల ధరలు తగ్గించగా తాజాగా మరో 11 కంపెనీలు తమ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఏపీలో మద్యం ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన సమయం నుంచి అనేక అంశాలు తెర మీదకు వచ్చాయి. అధిక ధరలు, బెల్టు షాపుల నిర్వహణపైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. వీటిని నియంత్రించేందుకు మద్యం దుకాణాలకు హెచ్చరికలు చేసింది. అధిక ధరలకు విక్రయించినా బెల్టు షాపులను ప్రోత్సహించినట్లు గుర్తిస్తే తొలి సారిగా జరిమానా ఆ తరువాత లైసెన్సు రద్దు చేస్తామని స్పష్టం చేసింది. అటువైద్యం విక్రయాలను ఎక్సైజ్ శాఖ గమనిస్తోంది. అదే సమయంలో ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం బెల్టు షాపుల పై న అలర్ట్ అయింది. ఇక గత ప్రభుత్వంలో దూరమైన బ్రాండెడ్ మద్యం ప్రస్తుతం ఏపీలో అందుబాటులోకి వచ్చింది. రూ.99కే క్వార్టర్ మద్యం అందిస్తామని గతంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ లో మద్యంఅమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ధరలు తగ్గింపు విషయంలో ప్రభుత్వం లిక్కర్ కంపెనీలతో వరుసగా చర్చలు చేసింది. కొద్ది రోజుల క్రితం మూడు కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పుడు మరో 11 కంపెనీలు తాము అందించే మద్యం ధరల ఎమ్మార్పీ దాదాపు రూ.30 మేర తగ్గిస్తున్నట్లు ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి. దీంతో ఏపీలు పలు రకాల మద్యం ధరలు తగ్గుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ దర రూ. 220 నుంచి రూ.190 కు తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380 ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760 కు తగ్గించారు. రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ దర రూ.230 నుంచి రూ.210 తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ దర రూ.920 నుంచి రూ.840 కు తగ్గించారు. యాంటిక్విటి బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400 తగ్గించారు. ఇప్పుడు మరిన్ని కంపెనీలు మద్యం ధరలు ముందుకు రావటంతో వాటి ఉత్పత్తులు ధరలను ఖరారు చేసారు. ప్రతీ దుకాణం వద్ద ధరల పట్టిక ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.

# ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపి యత్నం: షర్మిల

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచిప్రజల దృష్టి మళ్లించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. పార్లమెంట్‌లో చోటుచేసుకున్న ఘటనలే ఇందుకు నిదర్శమని ఎక్స్‌లో శుక్రవారం ఆమె పేర్కొన్నారు. భాజపా ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఉంటాయి. అందుకే ఆయన జ్ఞాపకాలను చెరిపేయాలని చూస్తున్నాం. పార్లమెంట్ లోపలికి వెళుతున్న రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ప్రియాంకా గాంధీలను భాజపా ఎంపీలు అడ్డుకొని, పక్కకు తోయడం వారి అహంకారానికి నిదర్శనం , అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల వీడియోను తొలగించాలని ఎక్స్‌కు కేంద్రం నోటీసులివ్వడం చూస్తుంటే వారు తప్పు చేశారని అర్థమవుతోంది. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం చేస్తూనే ఉంటుంది అని స్పష్టం చేశారు.

# శ్రీవారి సేవలో సంయమేంద్రతీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని వారణాశి కాశీ మఠం సంస్థాన్ పీఠాది పతి శ్రీమద్ సంయ మేంద్రతీర్థస్వామి దర్శించుకున్నారు. శని వారం ఉదయం ఆల యం వద్దకు విచ్చేసిన స్వామికి, శిష్యులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ సాంప్రదాయంగా పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 28న డయల్ యువర్ టిటిడి ఇఒ

**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 28వతేదీ శనివారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను 28న ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా టిటిడి ఇఒ శ్యామలరావుతో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# తిరుమల సమాచారం

## జనవరి 7న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### - 6వతేదీ సిఫార్సులేఖలు తీసుకోరు
### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం జనవరి 7వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహాద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 7వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. జనవరి 6వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు.

## ఆలయం ముందు రాజకీయవ్యాఖ్యలు

### బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌పై కేసు నమోదు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆలయ నిబంధనలు ఉల్లంఘించి ఇటీవల తిరుమల శ్రీవారి ఆలయం ముందు వివాదాస్పద రాజకీయ వ్యాఖ్యలుచేసిన బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌పై చట్టపరంగా కేసు నమోదు చేయాలని టిటిడి యోచిస్తోంది. ఇందుకు అవసరమైన విషయంపై న్యాయనిపుణులతో టిటిడి ఆలయ అదికారులు. విజిలెన్స్ అధికారులు చర్చిస్తున్నారు. మూడురోజుల క్రిందట బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు రావడం, విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆలయం వెలుపల వివాదాస్పద రాజకీయ వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ఈ నేపధ్యంలో టిటిడి నిబంధనలను ఉల్లంఘించి వ్యాఖ్యలు చేయడంతో వివాదాస్పదమైంది. దీనిపై స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అసహనం వ్యక్తం చేసి తీవ్రంగా పరిగణించారు. ఇదే సమయంలో మంగళవారం తిరుమలలో టిటిడి పాలకమండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఈ అంశంపై చర్చించి కేసు నమోదుకు ముందుకు వెళతారని విశ్వసనీయ సమాచారం. కాగా ఇప్పటికే వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న రాజకీయ నేతలు ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి నిర్ణయించింది. తొలిసమావేశంలోనే దీన్ని ఆమోదించింది. మంగళవారం తిరుమలలో జరిగే రెండవ ధర్మకర్తలమండలి సమావేశంలో తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో భాగంగా ఎవరూ కూడా కొండపై రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనలు కఠినంగా అమలుచేసే దిశగా ,ఇందుకు ఉత్తర్వులు కూడా వెలువడించే అవకాశం కనిపిస్తోంది.


**VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY**

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
| --- | --- | --- | --- |
| 1 | 25/2024-25/EE-IX/VMRDA, Dt. 21-12-2024 (2nd Call) | 20,33,898/- | 06-01-2025 by 3.30 P.M. |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA



Vi

మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్ స్టోర్ నుంచి Vi ఆప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శ్రీ. గిరీష్ హోల్లా, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శ్రీ. గిరీష్ హోల్లా, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్- 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345



**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

**'E' Procurement Notice No.36/VMC/CDB/2024-25, Dt.21-12-2024**

Roads, Pipe lines, Supply of Workers, Supply of Laptops, Toilets, Flooring, Booster, Slabs,Pump sets, Silt, Painting, Octogonal Poles, Drain, Culvert, Compound wall, Water supply, repairs, Housekeeping services. (Total 61 works)-Est. Amount Rs.1660.32 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER

# నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా కోట వీరబాబు



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా సీనియర్ తెలుగుదేశం నేత,న్యాయవాది కోట వీరబాబును ఎన్నికయ్యారు.విద్యార్ది దశ నుంచి చురుగ్గా రాజకీయాల్లో పాల్గొంటున్న కోట వీరబాబు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన దగ్గర నుంచి పార్టీలో క్రియాశీలకంగా నిర్వహించారు.పలు పదవులు,వివిధ నియోజక వర్గాల పరిశీలకులుగా వ్యవహరించారు.ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికైన కోట వీరబాబు ఈ రోజు విజయవాడ లోని జలవనరుల శాఖ రైతు శిక్షణ కేంద్రం లో ప్రత్యేక కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా తన ఎన్నిక ఎకగ్రీవం గా జరిగేందుకు సహకరించిన తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నాయకులకు, కూటమి నాయకులకు, రాష్ట్ర మంత్రులకు, ఎంపీలకు,ఎన్డీఏ భాగస్వామ్యపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని శాసనసభ్యులకు, జిల్లా పార్టీ నాయకులకు రైతు సంఘాల ప్రతినిధులకు, డిసి చైర్మన్ లకు నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన పార్టీ శ్రేణులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్ గా ఎకగ్రీవం గా ఎన్నిక కావడానికి సహకరించిన కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు °, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కుమార్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గబాటి పురంధరేశ్వరి గారికి రాష్ట్ర మంత్రులు కోల్లు రవీంద్ర గారికి, కోలుసు పార్ధసారథి గారికి ఇన్ చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయిడు యంపిలు కేశినేని శివనాథ్ , బాలశౌరి గారికి, పుట్టా మహేష్ యాదవ్ జిల్లాలోని ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య గారికి,తంగిరాల సౌమ్య , వసంత వెంకట కృష్ణ ప్రసాదు కోలికపూడి శ్రీనివాసరావు °,యార్లగడ్డ వెంకట్రావు చింతమనేని ప్రభాకర్ గారికి జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టం రఘురాం ఆర్టీసీచైర్మన్ కోనకళ్ళ నారాయణ , ఒడేటి బుజ్జి గారికి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు గారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.సాగర్ కాల్వలకు మరమ్మత్తులు,టైల్యాండ్ వరకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# వైఎస్సార్సీ అధినేత జగన్ జన్మదిన కార్యక్రమాలు



జగన్ జన్మదిన కార్యక్రమాల్లో కేక్ కోస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు

## కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించిన సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాయి,రక్తదాన శిబిరాలు,అన్నదానాలు చేసారు.ఇకవిజయవాడ శివారు తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానుల సంబరాలతో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది. పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, రుహుల్లా, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ నేతలు పుత్తా ప్రతాప్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, హర్ష వర్ధన్ రెడ్డి, అంకంరెడ్డి నారాయణమూర్తి, కాకుమాను రాజశేఖర్, కొమ్మూరి కనకారావు, చిల్లపల్లి మోహన్ రావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మితో పాటు పలువురు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా వైయస్ జగన్ కు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు జరిగాయి. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అలాగే పార్టీ కార్యాలయం ప్రాంగణంలో గుంటూరు రెడ్ క్రాస్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైయస్ జగన్ పుట్టినరోజున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన అభిమానులను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. ప్రపంచంలో వైయస్ జగన్ గారిని అభిమానించే తెలుగువారికి నేడు పండగ రోజు. రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, గొప్ప విజనరీ వైయస్ జగన్ జన్మదినం మన అందరికీ నిజమైన పర్వదినం. ప్రతి ఇంటిలోనూ కుటుంబసభ్యుడుగా ప్రజల ప్రేమాభిమానాలను సొంతం చేసుకున్న ప్రజానాయకుడు వైయస్ జగన్. కోట్లాది మంది అభిమానుల గుండె చప్పుడు, ఆత్మస్థైర్యం వైయస్ జగన్. అన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా రూపం దిద్దుకోవడానికి ముందు నుంచి విలువలు, నిబద్ధతతో కూడిన నాయకుడుగా ఆయన తన ప్రస్థానం మొదలుపెట్టారు. కేవలం పదేళ్ళలో ఒక విజనరీగా, తాను ఏం అనుకుంటున్నాడో దానిని కార్యరూపంలోకి తీసుకురాగలిగిన ప్రజాప్రతినిధిగా, మంచి పరిపాలకుడు, జనరంజకుడుగా ఎదిగారు. వైయస్ జగన్ గారు తన ఆదర్శపాలనను దేశం అంతా గొప్పగా చెప్పుకునే స్థాయికి తీసుకువెళ్లారు.

మాటకు కట్టుబడే నాయకుడుగా జనం ఆయనను మెచ్చారు. అందుకే అధికారంను కట్టబెట్టారు.

రాజకీయాల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ నిలువెత్తు నిదర్శనం. ఆయన నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వడానికి ఏనాడు అంగీకరించలేదు. ప్రతిసారీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులను సగౌరవంగా స్వీకరించారు. గెలుపు ఓటములు కాదన్నారు.

# బయోమెట్రిక్ ద్వారా జీతాలివ్వడాన్ని ఖండిస్తున్నాం:

## గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం

**విజయవాడ, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ ఈనెల 19 న గ్రామ వార్డు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులందరికి బయోమెట్రిక్ ఆధారంగా జీతాలివ్వాలని అన్ని జిల్లాకలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఖండన వ్యక్తం చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్లో కీలకంగా టైంతో సంబంధం లేకుండా రాత్రులు, పగలని చూడకుండా, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో కూడా ఏ టైంలో పిలిచినా పనిచేసే మాగ్రామ రెవెన్యూ అధికారులను కూడా సచివాలయ వ్యవస్థలో భాగంగా చూపిస్తూ గతంలో 2021లో ఇచ్చిన మెమోలో మార్పులు చేస్తూ గ్రేడ్ 1 విఆర్‌వోలను కూడా ఇపుడు సచివాలయంలో బయోమెట్రిక్ వేస్తేనే జీతాలిస్తామని ఎలా మెమో ఇస్తారని ప్రశ్నించారు. గతంలో ఏపి ఎఫ్ఆర్ఎస్ అని యాప్ ఇచ్చి అందరినీ ఎఫ్ఆర్ఎస్‌లో ఫేస్ అటెండెన్స్ వేయమని తహసీల్దార్‌లు చెప్పడంతో అప్పటినుండి విఆర్‌వోలు ఏపిఎఫ్ఆర్ఎస్‌లో వేస్తున్నారన్నారు. తీవ్రమైన పనిఒత్తిడితో వుండే తమకు బయోమెట్రిక్ ద్వారా జీతాలు ఇస్తామనడంపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎక్కడైనా బయోమెట్రిక్ వేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు.

# పెన్షన్ ఎవరో పెట్టే భిక్ష కాదు కార్మికుడి హక్కు

## ఎఐఆర్ఆర్ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.వి.సుంకప్ప

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21, ప్రభాత వార్త:** పెన్షన్ ఎవరో పెట్టే బిక్ష కాదు, అది కార్మికుడి హక్కు అని " అఖిల భారత రిటైర్డ్ రైల్వే సమాఖ్య జాతీయ ప్రెసిడెంట్, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి డాక్టర్. వి.సుంకప్ప ఉద్ఘాటించారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో గొప్ప బహిరంగసభ జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సి ఎం ఎస్ డాక్టర్. వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డి పి ఓ క్యాప్రియల్ అరోరా, సీనియర్ డి ఎఫ్ ఎం పగడాల వి రామిరెడ్డి, డాక్టర్. మధుకుమార్ ప్రభుతులు మాట్లాడుతూ రైల్వే పెన్షనర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పెన్షనర్స్ డే ను నేపథ్యంలో డివిజనల్ రైల్వే ఆసుపత్రి యాజమాన్యం పెన్షనర్లకు, అర్హులైన వారి కుటుంబ సభ్యులకు మెడికల్/హెల్త్ చెకప్ క్యాంపును ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..ఉమ్మీద్ కార్డుల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, కమ్యూటేషన్ మొత్తాన్ని 15 ఏండ్లకు బదులు 12 సంవత్సరాలకే చెల్లించాలని కోరారు. అలాగే అదనపు పెన్షన్ ను 65 సంవత్సరాలకు 5 శాతం, 70 ఏండ్లకు 10 శాతం, 75 ఏండ్లకు 15 శాతం చొప్పున మంజూరు చేయాలని కోరారు. ఫిక్స్ డ్ మెడికల్ అలవెన్సును వెయ్యి రూపాయల నుంచి మూడు వేల రూపాయలకు పెంచాలని, గౌరవ న్యాయస్థానం తీర్పు, రైల్వే బోర్డు ఆదేశాల మేరకు జూన్ 30న పదవి విరమణ చేసిన వారికి ఒక నోషనల్ ఇంక్రిమెంట్ ను మంజూరు చేయాలని,కోవిడ్19 నేపంతో 01 012020 నుంచి 30062021 వరకు స్తంభింప జేసిన 11 శాతం డి ఆర్ ను వెంటనే చెల్లించాలని వారు కోరారు. సమావేశంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రామ్మూర్తి, భాస్కర్, డాక్టర్.వీరన్న, సత్యవిజయరాజ్, ఆంజనేయులు, చింతలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిన పెట్టే సామర్థ్యం సిఎం చంద్రబాబుకే ఉంది

## - ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి



**కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఛిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టే సామర్థ్యం సిఎం చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం నారా భువనేశ్వరి రామకుప్పం మండలం మొద్దులవంక, గాంధీనగరం, శాంతిపురం మండలం మొరసనపల్లి, శాంతిపురంలో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, మహిళలతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమాల్లో ఆమె ప్రస ంగించారు. సిఎం చంద్రబాబు 2047 విజన్‌తో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడుపై నమ్మకంతో ప్రజలు రాష్ట్రాన్ని ఆయన చేతుల్లో పెట్టారని ఆ నమ్మకాన్ని చంద్రబాబు నిలబెట్టుకుంటారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల గురించే ఆలోచించే సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీరి ్చదిద్దుతారన్నారు. మహిళలు రూపాయి కోసం బాధపడుతున్నారని అలాంటి మహిళలు ఆర్థికంగా పైకి రావాలని భావించి సిఎం చంద్రబాబు ముప్పై ఏళ్ల క్రితం డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు స్త్రీలు లక్షలాది రూపాయల లావాదేవీలు బ్యాంకుల్లో జరుపుతున్నారని అది డ్వాక్రా సంఘాలతోనే సాధ్యపడిందన్నారు. మహిళలు కుటుంబానికి ఎంతో ముఖ్యమన్నారు. అలాంటి మహిళలు సంతోషంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయన్నారు. సిఎం చంద్రబాబు మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలు తెచ్చారని ఇంకా కొత్త పథకాలు తీసుకువస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి రక్కసిపై ఉక్కుపాదం మోపేందుకు సిఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు తగ్గాయని పేర్కొన్నారు. కుప్పాన్ని సిఎం చంద్రబాబునాయుడు రోల్‌మోడల్ నియోజకవర్గంగా చేస్తారన్నారు. ఈసందర్భంగా మహిళలు, ప్రజలు వివిధ సమస్యలపై నారా భువనేశ్వరికి వినతిపత్రాలు అందించారు.

# మంత్రుల పేషీల్లో సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు, అసిస్టెంట్ పోస్టులు

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రుల పేషీల్లో తాత్కాలిక ప్రాతిపదికన సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు సోషల్ మీడియా అసిస్టెంట్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి మంత్రి పేషీలో ఒక సోషల్‌మీడియా ఎగ్జిక్యూటివ్ ఒక సోషల్ మీడియా అసిస్టెంట్ చొప్పున నియమించనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేస్తూ సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లకు బీఈ/బీటెక్ సోషల్ మీడియా అసిస్టెంట్లకు ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలి. ఆయా శాఖల పనితీరుపై అవగాహన ఉండాలి. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఎండీ చైర్మన్‌గా, సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ అర్హుల్ని ఎంపిక చేస్తుంది. ఎంపికైన అభ్యర్థులకు రెండు నెలల పాటు శిక్షణ ఉంటుంది. శిక్షణ పూర్తయ్యాక అభ్యర్థి పనితీరును మదింపు చేస్తారు. ఏడాది కాలపరిమితిలో పొరుగు సేవల ప్రాతిపదికన వీరిని ఉద్యోగాల్లో నియమిస్తారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లకు నెలకు రూ.50 వేలు, సోషల్ మీడియా అసిస్టెంట్లకు నెలకు రూ.30 వేల వేతనం చెల్లిస్తారు.

# తిరుమల రెవెన్యూ లీలలు

## - దుకాణాదారుల గగ్గోలు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కొండపై అనధికార తట్టలు,పట్టలు వ్యాపారాలు తొలగించాలని ప్రాదేయపడితే ఏకంగా టిటిడి రెవెన్యూలో ఓ ఉద్యోగి తనదైన శైలిలో లైసెన్స్ కలిగిన దుకాణాదారులను బెదిరించడం ఇప్పుడు తిరుమలలో సంచలనంగా మారింది. ఆ ఉద్యోగిని అక్రమాలు,ఆగడాలపై పలువురు దుకాణాదారులు స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఫిర్యాదు చేశారు. స్వయంగా ఆ ఇద్దరు ప్రముఖులు ఆ ఉద్యోగిని పిలిపించుకుని గత ఐదేళ్ళ నిర్వాకంపై మండిపడ్డారు. అయితే ఆ ఉద్యోగి ఏకంగా లైసెన్స్ కలిగిన దుకాణాదారులు పై ఆక్రమణల పేరుతో నోటీసులు ఇవ్వడం ఇప్పుడు మరింత రగడకు కారణంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిటిడి బోర్డు నియామకమైన ఇప్పుడు తిరుమలలో అనధికార హాకర్లు, తట్టలు ఉండరాదని హెచ్చరించారు. అదేస్పీడుతో ఆక్రమణలను తొలగిస్తూ అనధికారులను పంపేస్తున్నారు. తీవ్రస్థాయిలో అనధికార వ్యాపారులను బెదిరించాల్సిన రెవెన్యూలో కొందరు లైసెన్స్ కలిగిన దుకాణాదారులపై చర్యలు తీసుకోవడానికి నోటీసులు పేరుతో బెదిరించడంపై భగ్గుమంటున్నారు. 24వతేదీ మంగళవారం తిరుమలలో జరిగే బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించి ఆ ఉద్యోగిపై చర్యలు తీసుకునే సూచనలు లేకపోలేదు. ఈ వివాదం ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సి ఉందే.

# బిసిలు రాజ్యాధికారానికి కరుణానిధిని ఆదర్శంగా తీసుకోవాలి: పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీల హక్కుల కోసం ఉద్యమాలు చేసే ఉద్యమ నాయకులు తమిళనాడు పూర్వపు ముఖ్యమంత్రి కరుణానిధిని ఆదర్శంగా తీసుకోవాలని బీసీ ప్రముఖులు పిలుపునిచ్చారు . సీనియర్ పాత్రికేయులు రచయిత అన్నవరపు బ్రహ్మయ్య రచించిన "ద్రవిడ సూరీడు" (కరుణానిధి రాజకీయ జీవిత చరిత్ర)పుస్త కాన్ని డిసెంబర్ 21వ తేదీ భవానిపురం పున్నమి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, తెలంగాణ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చిరంజీవులు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో బీసీ నేతలు కరుణానిధిని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారం వైపు పయనించాలని కోరారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం రవీంద్రనాథ్ బాబు సభకు అధ్యక్షత వహించిన ఈ సభలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బిఎస్పి నాయకులు డాక్టర్ జె పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాజకీయ అధికారులు రెడ్లు , కమ్మ ,కాపు .వెలమ సామాజిక వర్గం వారు బీసీలను తమ అనుచరులుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు . ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు బీసీలకు పూర్తిస్థాయిలో అందాలంటే బీసీ కుల గణన జరగాల్సిందేనని అన్నారు . బీసీల రిజర్వేషన్ విషయంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి దేశం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు . బీసీ నాయకులు కోలనుకొండ శివాజీ , విద్యావేత్త, జాతీయ బిసి సంఘ అధ్యక్షులు ఎన్ వి రావు, బీసీ టైం పత్రిక సంపాదకులు సూర్యా రావులు మాట్లాడుతూ బీసీ నేతలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సగటు తలసరి ఆదాయం రికార్డ్ స్థాయిలో ఉన్నదని తెలిపారు , అందుకు బీసీ నేతల సామర్థ్యమే కారణమన్నారు . రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కరుణానిధి చేసిన అభివృద్ధి అనేక రాష్ట్రాలలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు సిహెచ్ వివి సత్యనారాయణ సమీక్షించారు. పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం పోరాడే వారు కరుణానిధి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇంకా ఈ సభలో మల్కాపురం కనకారావు , బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి తదితరులు ప్రసంగించారు,నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ) రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకుడు పాల్గొన్నారు.

## బతుకు జీవనం కోసం కువైట్‌కు వెళితే..

# సేట్ కొడుతున్నారు బాధితురాలి రోదన

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఇల్లుగడవక,కుటుంబాన్ని పోషించుకోలేక బతుకు జీవనం కోసం అరబ్‌దేశాలకు వెళ్ళితే అక్కడ షెట్‌ల వేధింపులు ఏజెంట్ సాధింపులు,కనీసం అన్నం పెట్టక పోగా ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని ఓ బాధితురాలు తన ఆవేదనను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి మొరబెట్టుకుంది. ఆమె పంపిన వీడియో చూపరులను కన్నీరు పెట్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. బతుకు జీవనం కోసం కడప,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లోంచి అరబ్ దేశాల్లోని కువైట్‌కు మహిళలు వెళుతున్నారు. ఇక్కడ నుంచి ఓ ఏజెంట్, కువైట్‌లో మరో ఏజెంట్‌లు ఉంటున్నారు. వారి పర్యవేక్షణలో భారత దేశం నుంచి మహిళలు ఇళ్ళలో పనులు చేయటానికి వెళుతున్నారు. అయితే అక్కడకు వెళ్ళిన తరువాత పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంది. శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ నుంచి ఓ మహిళ మునిలక్ష్మి కువైట్‌కు వెళ్ళారు. ఆమెను పీలేరుకు చెందిన శ్రీనివాసులు సొమ్ములు తీసుకొని కువైట్‌లోని కుమార్ అనే ఏజెంట్ వద్దకు పంపారు. ఆయన ఓ షెట్ వద్ద పనికి ఏర్పాటు చేసారు. ఆమె అక్కడకు వెళ్ళిన తరువాత భాష రాక షెట్‌లు చెప్పె భాష అర్థం కాక తిప్పలు పడుతున్నట్లు సమాచారం. పనులు చేస్తూ ఉన్నా షెట్‌లు కొడుతున్నారని కనీసం పని చేస్తే తినటానికి తిండికూడా పెట్టడం లేదని రోదిస్తూ వివరించింది. ఇక తాను ఇక్కడ పని చేయలేనని ఏజెంట్ కుమార్‌కు చెబితే అతను రూ.2.3లక్షలు తిరిగి ఇవ్వమని శాసిస్తున్నాడని మునిలక్ష్మి తన బాధలను రికార్డు చేసి పంపింది. ఈ వీడియో కూడా సహాచర ఉద్యోగి వద్ద ఫోన్ ద్వారా పంపారు.తాను పని చేయటానికి వెళితే కువైట్‌లోని ఏజెంట్ కుమార్ రెండు ఇళ్ళలో పని చేయమంటూ శాసిస్తున్నారని తన ఆవేదనను రికార్డు చేసింది. శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి తన బాధలను వేధింపులను గుర్తించి తనను తిరిగి ఇండియాకు రప్పించాలని తనను మోసం చేసిన ఏజెంట్లు గురించి చర్యలు తీసుకోవాలని మునిలక్ష్మి ఏడుస్తూ వీడియో పంపింది. ఈ వీడియోను ఆమె కుమార్తె శాసనసభ్యునికి వివరించింది. దాంతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తనకున్న అనుభవంతో స్పందించారు. మునిలక్ష్మి కుటుంబానికి భరోసా ఇస్తూ మీ అమ్మకు ఏమి కాదని సురక్షితంగా శ్రీకాళహస్తికి రప్పిస్తామంటూ ఓదార్చారు.మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి. ఇండియా నుంచి వెళ్ళిన మహిళల బాధలు ఇలాగే ఉన్నాయంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# రాష్ట్రంలో సాహసోపేత క్రీడా కార్యకలాపాలను నిర్వహిస్తాం

## - స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



శాప్ ఛైర్మన్ రవినాయుడిని సత్కరిస్తున్న కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు

**విజయవాడ, డిసెం బరు21,ప్రభాత వార్తప్రతినిధి:** క్రీడారంగానికి పెద్దపీట వేస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో సాహసోపేత క్రీడా కార్యకలాపాలను నిర్వహించాలని, సాహస క్రీడా నైపుణ్యాల శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆర్మీ అడ్వెంచర్ వింగ్ డైరెక్టర్ కల్నల్ పీఎస్ చౌహాన్‌ను, ఆయన బృందాన్ని శాప్ ఛైర్మన్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అడ్వెంచర్ స్పోర్ట్స్ యాక్టివిటీస్‌కు సంబంధించిన అంశాలపై కల్నల్ బృందంతో ఆయన సమీక్షించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని విన్నవించారు. దీనిపై కల్నల్ చౌహాన్ కూడా సానుకూలంగా స్పందించారని రవినాయుడు తెలియజేశారు. తైక్వాండోను విస్తృతం చేస్తాం.. ఢిల్లీలో కొరియన్ కల్చరల్ సెంటర్ మరియు ఇండియా తైక్వాండో సంయుక్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా తైక్వాండో లీడర్స్ సెమినార్‌లో శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం పాల్గొన్నారు. ప్రోగ్రామ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు సెమినార్‌లో ఆయన క్రీడలను ఉద్దేశిస్తూ ఏపీలో అమలు చేస్తున్న నూతన స్పోర్ట్స్ పాలసీల గురించి వివరించారు. అనంతరం ఏపీలోనూ తైక్వాండోను విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు రవినాయుడు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ కమిషన్ ఛైర్మన్ ప్రదీప్‌నాయుడు, తదితరులున్నారు.

# రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా మధుమూర్తి

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి నియమితులయ్యారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ నిట్ బోర్డ్ ఆఫ్‌గవర్నర్స్ సభ్యుడిగాప్రొ.మదుమూర్తి .

# పాదయాత్రగా దుర్గమ్మ ఆలయానికి భవానీలు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** జై దుర్గా, జయ జయ దుర్గా, భవానీ మాతాకీ జై అంటూ భవానీ మాల ధారులు ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు. మాల విరమణలకోసం అశేషంగా తరలివస్తున్న భవానీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు, డిపూ ్యటి ఇఓ ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం దుర్గమ్మవారి ఆలయంలో హోమగుండాల్లో అగ్నిప్రతిష్టాపనతో ప్రారంభమైన భవానీ మాలధారుల దీక్షవిరమణ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. భవానీ మాలధారులు దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులను గురుస్వాములకు సమర్పించారు.

# క్రీడలకు తెనాలిలో సువిశాల క్రీడా మైదానంపర్వాటు: మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** క్రీడలను ప్రోత్సహిస్తూ తెనాలిలో సువిశాల క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ వెల్లడించారు. రాబోయే సంక్రాంతిలోపు పలు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెనాలి అభివృద్ధికి ప్రణాళికలు సిద్దం చేస్తామన్నారు. తెనాలి, గుంటూరు, విజయవాడ ప్రధాన రహదారులు విస్తరణ, మెరుగైన విద్య సదుపాయాలు, రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటి సరఫరా, తెనాలి కళాకారుల సంస్కృతి తదితర అంశాలను ప్రాథమికంగా తీసుకుని తెనాలి పట్టణాన్ని అభివృద్ధి నిర్మాణంలో నడిపిస్తామన్నారు. తెనాలి పరిధిలో రోడ్ల విస్తరణతో పాటు నిఘా కెమేరాలు ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి రు.25 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో భాగంగా తెనాలి కొల్లిపర సిసిరోడ్లు అభివృద్ధి చేస్తామన్నారు. 1.76 ఎకరాల సువిశాల మున్సిపల్ భూమిని సేకరించి రు.3కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. అందులో వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రు.20లక్షలతో చినరావూరు పార్క్‌ను మరమత్తులు చేపట్టి డిసెంబర్ 30 నాటికి సుందరీకరణ చేస్తామన్నారు.

# విశాఖ రైల్లో బాలికల అక్రమ రవాణా?

**విశాఖపట్నం, డిసెంబర్ 21:** విశాఖపట్నం రైల్వే స్టేషన్లో ఏం జరుగుతుందో బాలికల అక్రమ తరలింపు కలకలం రేపింది. శనివారం రైల్వే స్టేషన్లో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వీరిని గుర్తించారు. విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా గత కొద్ది నెలలుగా అనేకమంది బాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. తాజాగా 11 మంది బాలికలను తరలిస్తున్న రవికుమార్ బి సాయి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో ఉన్న బాలికలను కూడా విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యవహారంపై పోలీస్ కమిషనర్ దృష్టి సాధించి నిజ నిజాలను నిర్ధారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు బాలికలు ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారిని అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. వీరంతా ఒడిస్సా రాష్ట్రంలో గల నవరంగపూర్ కు చెందిన బాలికలు గా గుర్తించారు.

ఒడిస్సా, ఛత్తీస్గడ్ ,జార్ఖండ్, నేపాల్ లోని మారుమూల ప్రాంతాల నుంచి బాలికలు ను తరలిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ కాదు.. తేల్చి చెప్పిన పోలీసులు బాలిక అక్రమ రవాణా అంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని పోలీసులు చెప్పారు.

హ్యూమన్ ట్యాపింగ్ కాదని తిరువూరు గార్మెంట్ బట్టల షాపులో పనిచేసేందుకు ఈ బాలికలను తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. బాలికలందరూ 18 ఏళ్లలోపు వయసు గల వారాలని వాళ్ల ఆధార్ కార్డు ట్రాఫికింగ్ చేశారని బాలిక తల్లిదండ్రులకు వారిని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

22-12Pg5.qxd:22-12Pg5.qxd 1/1/02 7:10 AM Page 1



# అగ్రరాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్టే!

## కీలక బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం



**వాషింగ్టన్, డిసెంబరు 21:** అగ్రరాజ్యం యుఎస్‌కు షట్‌డౌన్ గండం తప్పినట్లే. డొనాల్డ్ ట్రంప్ డిమాండ్లతో నిలిచిపోయిన కీలక నిధుల బిల్లును ప్రతినిధుల సభ ఆఖరి క్షణంలో ఆమోదించింది. శుక్రవారం అర్ధరాత్రితో ఉన్న గడువు ముగిసే కొన్ని గంటల ముందు శుక్రవారం సాయంత్రం (అమెరికా కాలమానం ప్రకారం) స్పీకర్ మైక్ జాన్సన్ ప్రవేశపెట్టిన కొత్త ప్రణాళికకు ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. అయితే, కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తిన డిమాండ్లను ఈ ప్రణాళిక నుంచి తొలగించింది. తర్వాత ఈ బిల్లును సెనేట్‌కు పంపగా అక్కడ కూడా ఆమోదం లభించింది. దీంతో అమెరికాకు షట్ డౌన్ ముప్పు తొలగిపోయినట్లే.

ప్రభుత్వ కార్యకలాపాలు, జీతాలకు సంబంధించి ప్రభుత్వానికి నిధులు సమకూర్చేలా బైడెన్ ప్రభుత్వం బిల్లును తీసుకొచ్చింది. దీన్ని తొలుత ట్రంప్ తిరస్కరించారు. సమాఖ్య ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూర్చడంతోపాటు, వివిధ ఆర్థిక బాధ్యతలు నిర్వర్తించేందుకు ఈ బిల్లులో రెండేళ్లపాటు రుణాలపై పరిమితిని ఎత్తివేయాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ట్రంప్ ప్రతిపాదనను చేరుస్తూ ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ గురువారం సరికొత్త బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అయితే, దీన్ని ప్రతినిధుల సభ 235-174తో తిరస్కరించింది. ఏకంగా 38 మంది రిపబ్లికన్ సభ్యులే డెమోక్రాట్లతో కలిసి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం గమనార్హం. మరోవైపు, ఈ పరిణామాలపై శ్వేతసౌధం కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. షట్‌డౌన్ వస్తే అధికార మార్పిడికి అంతరాయం కలుగుతుందని హెచ్చరించింది. దీంతో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గాల్సి వచ్చింది. అటు రిపబ్లికన్ల నుంచే వ్యతిరేకత రావడంతో ఆ బిల్లులో మళ్లీ మార్పులు చేశారు. ట్రంప్ చేసిన డిమాండ్లను తొలగించి సమాఖ్య కార్యకలాపాలకు నిధులు, విపత్తు సహకారం వంటి అంశాలతో 118పేజీల మరో కొత్త ప్యాకేజీ బిల్లును స్పీకర్ మైకేజాన్సన్ శుక్రవారం ప్రవేశపెట్టారు. దీనికి ప్రతినిధులసభ గ్రీన్‌సిగ్నల్ లభించింది. 366-34తో ప్రతినిధులసభ ఆమోదం తెలిపింది. మెజారిటీ రిపబ్లికన్లు ఈ కొత్త బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. అనంతరం దీన్ని సెనేట్‌కు పంపించారు. ప్రస్తుతం సెనేట్‌లో డెమోక్రాట్ల ఆధిక్యంలో ఉన్నారు. దీంతో అక్కడ కూడా 85-11తో ఆమోదం పొందింది. తర్వాత దీన్ని అధ్యక్షుడుజోబైడెన్ వద్దకు పంపించారు. ఆయన సంతకం చేస్తే ఇది చట్టంగా మారుతుంది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు ప్రభుత్వం మూతపడింది. దేశ చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది.



## కర్ణాటకలో కారుపై పడిన కంటెయినర్ ట్రక్కు

### ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

**బెంగళూరు, డిసెంబరు 21:** కంటెయినర్ ట్రక్కు కారుపై జారిపడి ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని నీలమంగళ పట్టణ సమీపంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. మరణించిన ఆరుగురిలో ఇద్దరు చిన్నారులున్నారు. వివరాలిలా ఉన్నాయి. నీలమంగళ పట్టణానికి చెందిన ఓ కుటుంబం గత అక్టోబరులో కొత్త కారును కొనుగోలు చేసింది. శనివారం ఉదయం కారులో జాలీగా తిరిగొద్దామని కుటుంబంలోని నలుగురు బయలుదేరారు. వారి కారు జాతీయ రహదారి నాలుగుపై వెళ్తుండగా బెంగళూరు నుంచి తుమకూరు వెళ్తున్న కంటెయినర్ ట్రక్కు వారికి సమాంతరంగా వచ్చింది. అదే సమయంలో కంటెయినర్ ట్రక్కు ముందు వెళ్తున్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన పాల ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే అదుపుతప్పి పక్కనే వెళుతున్న కారు, బైకుపైకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు, బైకుపై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని, ప్రస్తుతం మృతదేహాలు నీలమంగళ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయని బెంగళూరు రూరల ఎస్పీ సికె బాబా తెలిపారు. నడిరోడ్డుపై ఘోర ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మే ట్రాఫిక్ నిలిచిపో యిందని ఆయన చెప్పారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసే పనిలో ఉన్నారని అన్నారు.

## బంగ్లా పిల్లలుంటే చెప్పండి

### ఢిల్లీలోని స్కూళ్లకు సర్క్యులర్ పంపిన కార్పొరేషన్ అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** పాఠశాలల్లో బంగ్లాదేశ్‌కు చెందిన పిల్లలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అక్కడి పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేసింది. వారికి జనన ధృవీకరణ పత్రాలు జారీ కాని విషయం నిర్ధారించుకోవాలని సూచించింది. ఢిల్లీలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించాలని ఇదివరకే లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయం ఆదేశాలు జారి చేసిన విషయం తెలిసిందే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో అధికార ఆప్, బిజెపి మధ్య వలసదారుల సమస్య అనే అంశం కీలకం కానుంది. ఢిల్లీలోని వివిధ ప్రాంతాలలో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు చేసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అన్ని మున్సిపల్ జోన్‌లను కార్పొరేషన్ ఆదేశించింది. డిసెంబర్ 31 లోగా ఎంసిడి డిప్యూటీ కమిషనర్ ద్వారా యాక్షన్ టేకప్ రిపోర్ట్‌ను సమర్పించాలని కోఇరంది. ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇస్తున్నప్పుడు అక్రమ వలసదారులను గుర్తించడానికి విద్యాశాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్‌లను చేపట్టాలని కోరాము అని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సంజయ్‌సింగ్ స్పందిస్తూ అక్రమ వలసదారుల పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పూర్వాంచల్ నుంచి వలస వచ్చిన ప్రజలను అవమానపరుస్తోందని అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వారిని రోహింగ్యా, బంగ్లాదేశీ చొరబాటుదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. ఈ ఆర్డర్ ద్వారా ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి వలస వచ్చిన పేదలను అగౌరపరచాలని వారి నివాసాలు, దుకాణాలను కూల్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తైవాన్‌కు అమెరికా భారీగా రక్షణ సాయం

### బైడెన్ ప్రభుత్వ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, డిసెంబరు 21:** అమెరికా అధ్యక్షపదవి నుంచి వైదొలగనున్న బైడెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ద్వీపదేశం తైవాన్‌కు భారీ రక్షణ సాయం అందించాలని బైడెన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 571.3 మిలియన్ డాలర్ల రక్షణ సాయానికి అమెరికా ఆమోదం తెలిపింది. అంతేకాకుండా 265 మిలియన్ డాలర్ల విలువైన మిలటరీ ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ అంగీకరించింది. చైనా, తైవాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో బైడెన్ తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశమైంది. నిజానికి అమెరికా, తైవాన్ మధ్య అధికారిక దౌత్య సంబంధాలు లేవు. కానీ, చైనా నుంచి తైవాన్‌కు ముప్పు పొంచి ఉండటంతో నిబంధనలకు కట్టుబడి ఆ దేశానికి రక్షణ సాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. గత కొన్నాళ్లుగా తైవాన్, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెంచింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించి తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలను పెంచింది.



తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించడం బీజింగ్‌కు ఆగ్రహం కలిగించింది. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది.

ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్న తైవాన్ చైనా సార్వభౌమాధికార వాదనలను తిరస్కరించడం కూడా ఉద్రిక్త పరిస్థితులకు కారణమే. ఈ నేపథ్యంలో తైవాన్‌కు అమెరికా రక్షణ సాయం చేయడం ఆసక్తి రేకెత్తిస్తోంది. తైవాన్ రక్షణ వ్యవస్థను మెరుగు పరిచేందుకు, మిలిటరీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, యుద్ధ సామగ్రి కొనుగోలు కోసం 571.3 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం చేయా లని విదేశాంగశాఖ కార్యదర్శిని అధ్యక్షుడు బైడెన్ ఆదేశించారు అని వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. భద్రత హామీ ఇచ్చినందుకు అమెరికాకు తైవాన్ కృతజ్ఞతలు తెలిపింది.

# కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో చాలా రోజుల తరువాత మరోసారి కదలిక వచ్చింది. ఈ కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా వున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ)కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతులు మంజూరు చేశారు, ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. లిక్కర్ స్కాంలో మనీలాం డరింగ్ అంశంపై కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కోరుతూ ఈ నెల ఐదవ తేదీన లేఖ రాశారు. మనీలాండరింగ్‌కు సంబంధించి కేసు ల్లో ప్రజాప్రతినిధులను విచారించాలటే ముం దస్తు అనుమతులు తప్పనిసరి. ఈ నేపథ్యం లోనే ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కు లేఖ రాశాకు, కాగా తనను ఈడీ విచారించడాన్ని నిలిపి వేయాలని కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టి వేయడం తెలిసిందే. కాగా లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఈడీ అధికారులు అరెస్టు చేయడం విదితమే. కాగా జూన్ 27వ తేదీ నుంచి సిఐబి కస్టడీలో భాగంగా కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీలో భాగంగా తిహార్ జైల్లో నిర్బంధంలో వుండగా సెప్టెంబర్ నెలలో ఆయనకు బెయిల్ వచ్చింది.

ఢిల్లీ లిక్కర్‌స్కాంలో కీలక పరిణామం




## దళిత విద్యార్థులకు అంబేద్కర్ సమ్మాన్ ఉపకారవేతనం

### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో కేజ్రీవాల్‌మరో కొత్త వరం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** దేశ రాజధాని ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలకు రోజులు దగ్గరపడుతున్న కొద్దీ ఆమ్ ఆద్మీపార్టీ దూకుడు పెంచింది. రోజురోజుకూ ప్రత్యేక వరాలను కురిపిస్తోంది ఇప్పటివరకూ పదిలక్షలు ఆటోడ్రైవర్లకు బీమా, కుటుంబంలో కుమార్తెకు విద్య, 60 ఏళ్లు దాటిన అందరికీ వయోజన స్వాస్థ్య సమ్మాన్ పథకం ప్రకటించింది. తాజాగా ఇపుడు దళిత విద్యార్థులకు అంబేడ్కర్ సమ్మాన్ ఉపకార వేతనం పథకాన్ని ప్రకటించింది. దళిత విద్యార్థులను చదువులో మరింత ప్రోత్సహించేందుకుగాను ఈపథకాన్ని ప్రవేశపెడుతున్నట్లుకేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఆమ్ ఆద్మీపార్టీప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేగిన తరుణంలోకేజ్రీవాల్ దళిత విద్యార్థులకు ప్రత్యేక పథకం ప్రకటించడం ఓటు బ్యాంకును మరింత పటిష్టంచేస్తుందని నిపుణుల అంచనా. విదేశీ యూనివర్సిటీలకు ఎంపికయిన దళిత విద్యార్థులకు కూడాఆప్ ప్రభుత్వంచేయూతనిస్తుందని ప్రకటించారు. విదేశీ యూనివర్సిటీల్లో ఢిల్లీలోని దళిత విద్యార్థి ఏఊ ఒక్కరూ చదువుకోలేకపోయామన్న ఆందోళన వారికి ఉండకూడదని నిధుల కొరత వారికి ఉండకూడదన్న లక్ష్యంతోఈ పథకం ప్రవేశపెట్టామన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ తాను లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ చదువుతుండగా ఆర్థిక ఇబ్బందులవల్లనే వదులుకుని రావాల్సి వచ్చిందని తెలిపారు. అంబేద్కర్ తర్వాత భారత్‌కు వచ్చి నిధులు అందుబాటులోకి తెచ్చుకుని తన ఎల్‌ఎస్‌ఈ ఉన్నత విద్యను పూర్తిచేసారని కేజ్రీవాల్ తెలిపారు.

# మోడీ పాలనలో 9 వేల మంది మిలిటెంట్ల లొంగుబాటు

### కేంద్ర మంత్రి అమిత్ షా

**అగర్తలా, డిసెంబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ల పాలనలో దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈశాన్య భారత్‌లో దాదాపు 9 వేల మంది సాయుధ మిలిటెంట్లు లొంగిపోయారని అన్నారు. అగర్తలలో జరిగిన నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ 72వ ప్లీనరీ సమావేశంలో అమిత్ షా పాల్గొని, ప్రసంగించారు. 20 శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్య భారత్‌లో ప్రధాని శాంతి నెలకొల్పారని రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో రైలు అనుసంధానత కోసం రూ.81 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు ఖర్చు చేసిందని



వెల్లడించారు. అంతేకాకుండా ఈ రాష్ట్రాల్లో సేంద్రియ సాగుపై కేంద్ర ప్రభుత్వంపై దృష్టి సారించిందిదని తెలిపారు. దీనికోసం ఇప్పటికే నేషనల్ ఆర్గానిక్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతి కోసం ఎన్‌ఒఎల్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఈశాన్య రాష్ట్రాల సిఎంలు అభ్యర్థించారన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి పోలీసులు వేర్పాటువాదులతో పోరాడారని ప్రస్తుతం వారి దాడులు తగ్గాయి, ఇకపై ప్రజలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు యంత్రాంగం తీరులో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హోం మంత్రి పేర్కొన్నారు.

# నేనేమీ అత్యాచారం చేయలేదు..నన్ను ఇరికించారు



## కోర్టులో జడ్జిముందు ప్రధాన నిందితుడి వాంగ్మూలం

**కోల్‌కత్తా, డిసెంబరు 21:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యవిద్యార్థిని హత్యాచారానికి సంబంధించినకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ తాను ఆమెపై అత్యాచారం చేయలేదని పోలీసులకు పదేపదే చెపుతూ వచ్చాడు. 33 ఏళ్ల ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ కేసులో నిందితుడు. న్యాయస్థానంలో హాజరయిన ఈ నిందితుడు జడ్జిముందు తానేమీ ఆమెను అత్యాచారం చేయలేదని చెప్పుకొచ్చాడని ఆతడి తరపు న్యాయవాది సౌరవ్ బంధోపాధ్యాయ్ వెల్లడించారు. నేనేమీ చేయలేదు జడ్జిగారు, తనను ఈకేసులో ఇరికించారని సంజయ్‌రాయ్ కోర్టుకు తెలిపాడని ఆయన లాయర్ తెలిపారు. సివిక్ వలంటీరుగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సంజయ్‌రాయ్ హత్యాచారం జరిగిన మరుసటిరోజే పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. నేరం రుజువయితే ఆతనికి మరణశిక్ష కూడా పడే అవకాశం ఉంది. గతనవంబరు 11వ తేదీనుంచి కోర్టు విచారణ ప్రారంభించింది. సుమారు 50 మంది సాక్షుల నుంచి వాంగ్మూలాలు సేకరించింది. కాగా సంజయ్‌రాయ్‌ను కూడా విచారణచేసింది. న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ సంజయ్‌రాయ్‌పై వందకుపైగా ప్రశ్నలు వేసారు. ఆరుగంటలపాటు జరిగిన ఇన్‌కెమేరా విచారణ సాయంత్రం పొద్దుపోయేంతవరకూ జరిగిందని బందోపాధ్యాయ్ చెప్పారు. గతంలో జైలుకు తరలిస్తున్న సందర్భంలో జైలు వాన్ నుంచే తానేమీ నేరం చేయలేదని, తాను అమాయకుడినని, తనను ఈకేసులో ఇరికించారని పెద్దగా అరుస్తూ వెళ్లాడు. అప్పటినుంచి కస్టడీలో ఉన్న సంజయ్ రాయ్ కోర్టుకు పూర్తిబందోబస్తుమధ్య తీసుకువస్తున్నారు. విచారణ తదుపరి తేదీని జనవరి రెండవ తేదీ అని ప్రకటించి జడ్జి వాయిదా వేసారు.



శనివారం ఒప్పందాలపై సంతకాలు చేస్తున్న ఇస్రో, ఈసాల ఛైర్మన్లు

# వ్యోమగాముల శిక్షణ, పరిశోధనల కోసం ఈసాతో ఇస్రో ఒప్పందం


**శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలు, మానవ సహిత యాత్రలలో పంపించే వ్యోమగాములకు శిక్షణ తదితర అంశాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యూరోపియన్ స్పేస్ ఏజన్సీ (ఈసా)లు పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష పరిశోధన కార్యదర్శి డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇఎస్ఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జోసఫ్ ఆష్ బాచర్‌లు సంతకాలు చేశారు. ఈ మేరకు శనివారం ఇస్రో ఒక ప్రకటన విడుదల చేసింది. భవిష్యత్‌లో భారతదేశం అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కూడా ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. మానవ మరియు బయో మెడికల్ పరిశోధన ప్రయోగాల అమలులో ఈసా సౌకర్యాల వినియోగంతో సహా వ్యోమగామి శిక్షణ, ప్రయోగాల అభివృద్ధి వంటివి ఇందులో ఉన్నాయి. ఈ పరస్పర ఒప్పందాల మేంకు రెండు ఏజన్సీలు సహకరించుకుంటాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

ఇటీవల ఈసాకు చెందిన ఉపగ్రహాలను ఇస్రో రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన తర్వాత ఈ రెండు సంస్థల మధ్య బంధం బలపడింది.

# నెలాఖరులో స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం

### అంతరిక్ష స్పేస్ నిర్మాణానికి ఇది ఎంతో ఉపయోగం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త:** భవిష్యత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న ఇస్రోకు ఉపయోగకారిగా ఉండే డాకింగ్ ఉపగ్రహాలను ఈ నెలాఖరులో శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి మొదటి ప్రయోగ వేదిక ద్వారా పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్‌తో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహాలు ఇప్పటికే షార్‌ను చేరుకొని తుది పరీక్షలు జరుపుకుంటున్నాయి. ఇస్రోకు సంబంధించి ఉపగ్రహాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్లలో పిఎస్ఎల్‌వి-సి60, 99వ రాకెట్. పిఎస్ఎల్‌వి లోని అనుసంధాన భవనంలో వివిధ దశలను నిర్మాణం జరుపుకొని రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేశారు. శనివారం షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ రాకెట్‌ను ప్రయోగ




భారత్ ప్రయోగిస్తున్న స్పేడెక్స్ ఉపగ్రహాలు

వేదిక వద్దకు వెళ్లే పనులకు శ్రీకారంచుట్టారు. ఈ రాకెట్ ప్రస్తుతం మెల్లగా కదిలి లాంచ్ ప్యాడ్‌కు చేరుకుంటోంది. ఈ నెలాఖరున ప్రయోగం ఉంటుందని, త్వరలోనే ఖచ్చితమైన సమయం వివరాలు తెలియజేస్తామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాలు డాకింగ్ టెక్నాలజీని పరీక్షించడానికి ఉపయోగపడతాయని వారు తెలిపారు.

### పాకిస్థాన్‌లో సైనిక స్థావరాలపై దాడి కేసు..

# 25 మంది పౌరులకు సైన్యం జైలుశిక్ష



**ఇస్లామాబాద్, డిసెంబరు 21:** పాకిస్థాన్ మిలిటరీ కోర్టు 25 మంది పౌరులకు జైలు శిక్ష విధించింది. గతేడాది మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్టు చేయడంతో నిరసనలు చేపట్టిన వీరు సైనిక స్థావరాలపై దాడి చేయడమే అందుకు కారణం. దీంతో తాజాగా పౌరులకు శిక్ష విధించింది. అల్‌ఖాదిర్ ట్రస్టు కేసులో గతేడాది మేలో తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్టును నిరసిస్తూ ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టారు. ఇవి అల్లర్లకు దారి తీశాయి. రావల్పిండిలోని ఆర్మీ ప్రధాన కార్యాలయంతోపాటు ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం సహా అనేక స్థావరాలపై ఆందోళనకారులు దాడులు చేశారు.

సైనిక స్థావరాలపై దాడి కారణంగా దేశవ్యాప్తంగా వందలాది మంది అనుమానితులను అరెస్టు చేశారు. విచారణ నిమిత్తం 103 మందిని సైనిక అధికారులకు అప్పగించారు. తాజాగా ఈ ఘటనపై మిలిటరీ కోర్టు విచారణ చేపట్టింది. 25 మంది పౌరులను దోషులుగా తేల్చింది. వీరికి రెండు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షను విధించింది. మిగిలిన వారికి కూడా శిక్ష విధిస్తామని, గడువు ప్రక్రియ ముగిసిన తర్వాత ఈ అంశాన్నిపరిశీలిస్తామని న్యాయస్థానం తెలిపింది. కాగా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌ఖాన్ ప్రస్తుతం అడియాలా జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిఐ పార్టీ మద్దతుదారులు గత నెలలో కూడా ఆందోళనలు చేపట్టారు. దాంతో రాజధాని ఇస్లామాబాద్ రణరంగంగా మారింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు.

# ఆప్ కీలకనేతలు బిజెపిలో చేరిక




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** అసెంబ్లీ ఎన్నికల ముందుఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలకనేతలు బల్బీర్‌సింగ్ సుఖ్‌బీర్‌దలాల్ రాజీనామాచేసి బిజెపిలోచేరారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్రసచ్‌దేవ పార్టీ జనరల్ సెక్రటరీ ఆశీస్ సూద్ కేంద్రమంత్రి హర్షమల్హోత్ర సమక్షంలో ఇద్దరు బిజెపిలో సభ్యత్వం తీసుకున్నారు. బల్బీర్‌సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. బిజెపి ప్రభుత్వం తన సూచనను పరిగణనలోనికి తీసుకోవడం లేదని ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్లను నియమించడంలేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పని సరిగ్గా చేయడంలేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు. వచ్చే ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ పార్టీల్లో వలసలు జోరందుకున్నాయి. ఆమ్ ఆద్మీపార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బిజెపి కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీనుంచి, ముఖ్యమంత్రి అతిశి కల్కాజీ నుంచి మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి గోపాల్‌రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలోకి దిగుతున్నారు.

## అంబేద్కర్‌పై వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

### లేనిపక్షంలో 24నుంచి దేశవ్యాప్త బిఎస్పీ నిరసనలు: మాయావతి

**లక్నో,డిసెంబరు 21:** రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేసారు. అలా చెప్పనిపక్షంలో బిఎస్పీ దేశవ్యాప్త నిరసనలు చేపడుతుందని, ఈనెల 24వ తేదీనుంచే నిరసనలు చేపడతామని మాయావతి హెచ్చరించారు. బాబాసాహెబ్ డాక్టర్ బీమ్‌రావ్ అంబేడ్కర్‌దళితుల ఆత్మగౌరవం,సామాజిక సంక్షేమం కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు పొందుపరిచారని వారి హక్కులు అణిచివేత ఎంతకాలం కొనసాగకూడదనే ఆకాంక్షించారని ఆమె పేర్కొన్నారు. దళితులతోపాటు ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి అంబేడ్కర్ అని ఆమె కొని యాడారు. అలాంటి రాజ్యాంగ నిర్మాతను అమిత్‌షా అవమానించడం ఆ వర్గాల ఆత్మ గౌరవం దెబ్బతీయడమేనని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు కేవలం దళితు లేకాకుండా అన్నివర్గాలప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పార్లమెంటులో ఆయన చేసిన వ్యాఖ్యలు అందరినీ బాధించాయని ఆమె అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసం హరించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్త నిరసనలు చేపడతామని అన్నారు.



### వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కెకెరాజు ఆధ్వర్యాన

# పిల్లలకు అల్పాహారం, బుక్స్ పంపిణీ..

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌ" శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు "పుట్టినరోజు" శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు పాపా హెూమ్ లో పిల్లలకు అల్పాహారం మరియు బుక్స్ పంపిణీ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారు అనంతరం పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి గౌ" శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, కో–ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, సీనియర్ నాయకులు కె.వి బాబా, కె.సత్యనారాయణ,రమణమూర్తి, తిరుపతి రెడ్డి,వర్మ,కుర్మారావు,అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త



పేద ప్రజల హృదయాలలో నిలిచిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. శనివారం నగరంలోని కృష్ణ కాలేజీ వద్ద ఉన్న వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, మేయర్ హరి వెంకట కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల ప్రియతమ నాయకుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,రాష్ట్ర ప్రజలకు ఆయన సేవలు ఎంతో అవసరమని అన్నారు. మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, అధికారంలో లేనంత మాత్రాన నాయకులు కార్యకర్తలు నిరాశ పడాల్సిన అవసరం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మళ్ళీ పార్టీ పుంజుకుంటుందని వచ్చే ఎన్నికల్లో అధికారం వైసీపీదేనని చెప్పారు.ఈ పుట్టినరోజు వేడుకలలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు ఎమ్మెల్సీ వరుదు, కళ్యాణి మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్లు జియాని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం సమయకర్త కేకే రాజు, వైయస్సార్సీపి నాయకులు శ్రీవత్సవ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జగనన్న పుట్టినరోజు పురస్కరించుకొని బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ తోపాటు అనేకమంది పాల్గొని బ్లడ్ డొనేట్ చేశారు

### నావికాదళ విన్యాసాల నిర్వహణలో

# సమన్వయంతో వ్యవహరించాలి

### నేవీ, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయి సమీక్ష

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త




జనవరి 4వ తేదీన స్థానిక ఆర్కే బీచ్ లో జరగనున్న నావికాదళ విన్యాసాల నిర్వహణలో అందరూ సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఇండియన్ నేవీ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లతో కలిసి శనివారం ఉదయం ఆయన క్షేత్రస్థాయి పర్యటన చేశారు. విశ్వప్రియ హాలు, ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల తిరిగిన ఆయన అక్కడ ఏర్పాట్లపై సమీక్షించారు. విన్యాసాల గురించి నేవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక నిర్మాణం, ఫైర్ వర్క్స్, లేజర్ షో, డ్రోన్ షో నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై ఆరా తీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర ముఖ్యమంత్రు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎక్కడికక్కడ ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం పక్కాగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. వీఐపీ వాహనాల పార్కింగ్, సాధారణ ప్రజల వాహనాల పార్కింగ్ నిమిత్తం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వీఐపీ సీటింగ్, పాసుల జారీ ఇతర ప్రక్రియలను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఆయనతో పాటు జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లు పి. సంపత్ కుమార్, కె.ఎస్. విశ్వనాథన్, నేవీ అధికారులు హ్యాపీ మోహన్, వై.కె. కిషోర్, మనోజ్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూర్ భాషా దూదేకుల సంక్షేమానికి కృషి

### ఏపీ నూర్ భాషా దూదేకుల సంఘం మహాజన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ అభ్యున్నతి కోసం శ్రమించాలి: మంత్రి ఫరూక్

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త



నూర్ భాషా దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తామని, వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో వారికి అధిక ప్రాధాన్యత కల్పించి తగిన తోడ్పాటు అందిస్తామని, యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాల్లో స్థిరపడేలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నూర్ భాషా దూదేకుల వీవీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెందుర్తి ద్రోణంరాజు నగర్ లో శనివారం జరిగిన ఏపీ మహాజన సభలో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబులతో కలిసి స్పీకర్ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. [illegible] దూదేకుల సంక్షేమ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూర్ భాషా దూదేకులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని, దీనిలో భాగంగా పలు కార్యక్రమాలు చేపడుతుందని గుర్తు చేశారు. యువత బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. [illegible] మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ నూర్ భాషా [illegible] పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ [illegible] ఈ కార్యక్రమంలో [illegible] తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి స్మగ్లింగ్ ద్వారా సంపాదించిన

# ఆస్తులను కొనుగోలు చేయకండి

పేరుతో రిజిస్టరైన 15.36 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసారని, స్టాంప్ డ్యూటీ ఇతర ఖర్చులతో సహా ఈ ఆస్తులలో పెట్టుబడి మొత్తం 62.80 లక్షలు అక్రమ గంజాయి రవాణా ద్వారా వచ్చిన ఆదాయంతో ఈ ఆస్తులు సంపాదించినట్లు పోలీసులు జరిపిన ఆర్థిక విచారణలో తేలిందని అన్నారు. ఎన్డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 68 ప్రకారం అటువంటి ఆస్తుల నుండి వచ్చే ఆదాయం అక్రమంగా, చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుందని అన్నారు. ఈ భూముల సాగు ద్వారా వచ్చే ఏదైనా నికర ఆదాయం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుందని అన్నారు. అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను పారవేయడం లేదా బదిలీ చేయకుండా నిరోధించేందుకు, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. కోటేశ్వరరావు ద్వారా ఫ్రీజింగ్ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని అన్నారు. ఎన్డీపీఎస్ చట్టం 1985లోని సెక్షన్ 68 ఎఫ్ ప్రకారం, ఆస్తులు చట్టపరమైన పరిశీలనలో ఉన్నాయని నిర్ధారిస్తూ ఉత్తర్వులు అమలు చేయబడ్డాయని అన్నారు. అటువంటి దోషులుగా ఉన్న వ్యక్తుల నుండి ఆస్తులను కొనుగోలు చేయడం అక్రమ డబ్బు చలామణికి సులభతరం చేయడమే కాకుండా, కొనుగోలుదారులు చట్టపరమైన ఆర్థిక నష్టాలలో చిక్కుకుంటారని అన్నారు. నేర కార్యకలాపాలతో తెలియకుండానే పాల్గొనకుండా ఉండటానికి ఏదైనా కొనుగోలు చేసే ముందు ఆస్తుల చట్టపరమైన స్థితిని ధృవీకరించుకోవాలని ప్రజలను కోరారు.



బల్లగరువు గ్రామంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం:

# డోలి రహితం.. లక్ష్యంగా.. పనిచేస్తాం



థింసా నృత్య కళాకారులతో పవన్:

వందమంది కంటే ఎక్కువ జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. 70 సంవత్సరాల గత ప్రభుత్వాల పాలనలో ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుసమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో మాట్లాడి రోడ్డు వేయుటకు 250 మంది జనాభా పరిమితి నిబంధన ను సవరించి వందమంది జనాభా కు మార్చడం అయినదని తెలిపారు. ఈరోజు శంకుస్థాపన చేసిన 19 రోడ్డు పనులు పూర్తి అయితే 4500 మంది జనాభా ప్రయోజనం పొందుతారని తెలిపారు. 2869 కోట్ల రూపాయలతో దశలవారీగా ప్రతి గ్రామానికి నిర్మిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, తాగునీటి ఇబ్బందులు పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులలో మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తామని అందుకుగాను ఈ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా పండించే కాఫీ, సిరి ధాన్యాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని, టూరిజం అభివృద్ధి చేస్తామని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని తెలిపారు. రాష్ట్ర%శీ% బాగుకోసం పనిచేయడం జరుగుతుందని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గంజాయిని పూర్తిగా అరికట్టాలని, దానివల్ల యువతలో నేత ప్రవృత్తి పెరుగుతుందని, స్వచ్ఛ సంకల్పంతో యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజల కోరిక మేరకు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అడవి ప్రాంతంలో ఇండ్లు పట్టాలు మంజూరు చేయుటకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అదాలత్ ఏర్పాటు చేసి పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న దాని కంటే అదనపు నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. వందమంది కంటే తక్కువ జనాభా గల గ్రామాల్లో కూడా రోడ్లు వేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జీవో నెంబర్ 3 గూర్చి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అభివృద్ధికి తోడ్పడు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వేదిక వద్ద వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, జి సి సి డైరెక్టర్ గంగులయ్య, జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ ఐటీడీఏ పీవో వి .అభిషేక్ జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె .అభిషేక్ గౌడ సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ పాల్గొన్నారు

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వార్డు కప్పారాడ బాబు జగ్జీవన్ రావ్ ఆటో స్టాండ్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పేదలకు పండ్లు, కేకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని వారి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు,ఆటో స్టాండ్ కమిటీ సభ్యులు సతీష్, త్రినాథ్ ,సాయి, ప్రకాష్, విజయ్, 47వార్డు సీనియర్ నాయకులు సుకుమార్, సురేష్, రాఘవులు, కనకరాజు, జోయ్, చందురెడ్డి, అనిల్, రమేష్, శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం డిసెంబర్, 21, ప్రభాతవార్త

నర్సీపట్నం లో శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ మరియు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ధ్యాన దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి చింతకాయల పద్మావతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ప్రపంచ ధ్యాన దినోత్సవం కేవలం డిసెంబర్ 21నే కాకుండా ప్రతి రోజూ మన జీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆయన ఉదయం కొంత సమయం ధ్యానానికి కేటాయించడం ద్వారా మనసు ప్రశాంతంగా ఉండటంతోపాటు మంచి ఆలోచనలు కూడా వస్తాయని చెప్పారు.ప్రతి రోజు కనీసం 15 నిమిషాలు ధ్యానం చేస్తే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ధ్యాన కేంద్రాలలో నేర్చుకున్న ప్రక్రియలను ఇంట్లో అమలు చేయడం ద్వారా కూడా శ్రేయస్సు పొందవచ్చని తెలిపారు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే ధ్యానం, యోగ అలవాటు చేయడం అవసరమని, సెల్ ఫోన్లకు దూరంగా ఉంచి మంచి విద్య అందించడం వారికిచ్చే గొప్ప ఆస్తి అని అన్నారు.అలాగే, ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, ఆంధ్రప్రదేశ్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠశాలల్లో యోగ మరియు ధ్యాన తరగతులు పెట్టేలా కృషి చేస్తానని తెలిపారు.అంతేకాక, వచ్చే సంవత్సరం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మరింత భారీగా నిర్వహించనున్నట్లు స్పీకర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి.టిసి రమణమ్మ, రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ జెడ్సీ లక్ష్మయ్య, అంకిత సత్యనారాయణ, వాకర్స్ క్లబ్ కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ, మెడికల్ షాప్స్ యూనియన్ అధ్యక్షుడు కుమార్ మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్రను వెంటాడుతున్న

# వాయు'గండం'

కేంద్రీకృతం అయినట్లు విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారులు తెలియజేశారు. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సగటు 5.8 కి.మీ వరకు విస్తరించి%శీ%దని, తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడి.. విశాఖకు 450 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలియజేశారు. ఈ అల్పపీడనం ఉత్తర–ఈశాన్య దిశగా కదులుతూ, రాగల 24 గంటలలో తీవ్ర వాయుగుండంగా కొనసాగుతుంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు, మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో కాకినాడ, అల్లూరి, అనకాపల్లి, విశాఖ, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయి. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు గరిష్టంగా 60 కిలోమీటర్లు వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. కళింగపట్నం నుంచి మచిలీపట్నం వరకు ఉన్న అన్ని పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

## హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టు

## 11 మంది బాలికలకు విముక్తి

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త

రైల్వే స్టేషన్లో ఏం జరుగుతుందో బాలికల అక్రమ తరలింపు కలకలం రేపింది. శనివారం రైల్వే స్టేషన్లో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వీరిని గుర్తించారు. విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా గత కొద్ది నెలలుగా అనేకమంది బాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. తాజాగా 11 మంది బాలికలను తరలిస్తున్న రవికుమార్ బి సాయి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో ఉన్న బాలికలను కూడా విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యవహారంపై పోలీస్ కమిషనర్ దృష్టి సాధించి నిజ నిజాలను నిర్ధారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు బాలికలు ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారిని అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. వీరంతా ఒడిస్సా రాష్ట్రంలో గల నవరంగపూర్ కు చెందిన బాలికలు గా గుర్తించారు. ఒడిస్సా, ఛత్తీస్గడ్ ,జార?ండ్, నేపాల్ లోని మారుమూల ప్రాంతాల నుంచి బాలికలు ను తరలిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ కాదు.. తేల్చి చెప్పిన పోలీసులు బాలిక అక్రమ రవాణా అంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని పోలీసులు చెప్పారు. హ్యూమన్ ట్యాపింగ్ కాదని తిరువూరు గార్మెంట్ బట్టల షాపులో పనిచేసేందుకు ఈ బాలికలను తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. బాలికలందరూ 18 ఏళ్లలోపు వయసు గల వారాలని వాళ్ల ఆధార్ కార్డు ట్యాంపరింగ్ చేశారని బాలిక తల్లిదండ్రులకు వారిని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

### ఎక్కడ చెత్త అక్కడే..

# ఇదేనా పారిశుధ్యం?

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త



ఎంవిపి కాలనీ సెక్టర్ 11 శంకర్ కార్ షెడ్ వద్ద పది రోజులుగా పేరుకుపోయిన చెత్త

ఆర్థిక రాజధానిగా చెప్పుకుంటున్న విశాఖ నగరాన్ని పారిశుధ్య సమస్య వెంటాడుతోంది. నగరంలోని పలు ప్రాంతాలలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. ఎంవిపి కాలనీ సెక్టర్ 11 శంకర్ కార్ వద్ద గత పది రోజులుగా చెత్త పేరుకుపోయిన జీవీఎంసీ అధికారులు దృష్టి సారించకపోవడంతో గమనార్హం. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది తమకు తోచిన విధంగా వ్యవహరిస్తున్నారు. ఎంపీపీ కాలనీ, సీతమ్మధార తదితర ముఖ్య ప్రాంతాలలో కూడా పారిశుధ్యం అధ్వానంగా ఉంది. తమ ప్రాంతంలో చెత్త పేరుకు పోయిందని స్థానికులు మున్సిపల్ అధికారులకు చెబుతున్న వారు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇటువంటి ప్రాంతాలలోనే పారిశుధ్యం అంతంతమాత్రంగా ఉంటే.. ఇక స్లమ్ ఏరియాలో ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నతాధికారులు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తీరని వెత.... డోలిమోత

### ప్రభుత్వాలు మారినా మారని ఆడబిడ్డల తలరాత

### గాలిలో దీపం.. గర్భిణుల ప్రాణం

### పరిశీలన.. పర్యవేక్షణ.. సమీక్ష.. లోపం



విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త

ఈ కథ కొత్తది కాదు.. నిర్లక్ష్యపు గర్భంలో పూడుకుపోయిన పాత కథ.. అడవిలో పుట్టి, అడవిలో పెరిగి, అందాల్సిన సాయం అందక కడుపులో బిడ్డతో పాటు తల్లి కూడా ప్రాణాలు కోల్పోయే దుస్థితి ఇది. అనాదిగా వస్తున్న ఈ దుర్భర స్థితికి అడ్డుకట్ట వేయాల్సిన యంత్రాంగం గాఢ నిద్రలో ఉంది. పండంటి బిడ్డకు ప్రాణం పోయాలని ఎన్నో కలలుకనే ఒక తల్లి సరియైన సమయానికి వైద్యం అందక బిడ్డను కనే లోగానే కన్ను మూస్తోంది. అయినా పాలకులకు జాలీ.. దయా లేదు. సాంకేతికంగా ప్రగతి సాధించామని జబ్బలు చరుచుకుంటున్న ప్రభుత్వాలు, ఏజెన్సీలోని గర్భిణుల ప్రాణాల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు..?అర్థం కావడం లేదు. విశాఖ ఏజెన్సీలో ఏటా అనేకమంది గర్భిణులు, బాలింతలు, వివిధ రోగాల బారిన పడిన వారు వైద్య%శీ% అందక ప్రాణాలు కోల్పోతున్నారు. అడవి బిడ్డల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్న వాటిని సరి అయిన రీతిలో ఖర్చు చేయకపోవడం వలన అర్ధాయేషుతోనే చాలామంది మరణిస్తున్నారు. నవ మాసాలు నిండిన శిశువు కళ్ళు తెరవకుండానే కడుపులోని ప్రాణాలు కోల్పోతుంది. విశాఖ ఏజెన్సీలోని అనేక మారుమూల ప్రాంతాల నుంచి వైద్య సహాయం కోసం నర్సీపట్నం, అనకాపల్లి, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు రావలసి వస్తోంది. ఇదే సమయంలో ఇక్కడ సరైన రోడ్ల సౌకర్యం లేకపోవడంతో డోలీలలో వారిని మైదాన ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే అనేక సందర్భాలలో గర్భిణులు, రోగులు మార్గమధ్యంలోనే ప్రాణాలు విడుస్తున్నారు. గర్భిణుల కోసం ప్రభుత్వం పోషకాహారాన్ని అందిస్తోంది. అంగన్వాడీలు, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణలో వీరికి ప్రభుత్వం ప్రత్యేక వసతి గృహ సౌకర్యం కూడా కల్పించింది. గర్భిణీలకు కాన్పు ఎప్పుడు వచ్చేది అన్న విషయాన్ని వైద్యులు ముందుగానే నిర్ధారించగలరు. కానీ కొంతమంది డాక్టర్లు ఈ విషయాన్ని బయటకు వెల్లడించడం లేదు. మరి కొంతమంది డాక్టర్లు రిస్క్ తీసుకునేందుకు ఇష్టపడక, ఆఖరి నిమిషంలో గర్భిణులను విశాఖలోని కేజీహెచ్ కు రిఫర్ చేస్తున్నారు. ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాల్లోని ఆసుపత్రులకు రావాలంటే 120 నుంచి 150 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాలి. కొండ మీద నుంచి కిందకు దిగటానికి చాలా రోడ్లు గడ్డు పరిస్థితుల్లో ఉన్నాయి. ఇక్కడ కనీసం ఆటోలు, అంబులెన్సులు కానీ ప్రయాణించే పరిస్థితి లేదు. జీకే వీధి మండలంలోని ముంచింగి పుట్టు, చింతపల్లి, కొండ వంచల, పెద్దూరు, శరభన్నపాలెం, డొంకరాయి, సీలేరు, దుంబ్రిగూడ, ములగపాడు తదితర ప్రాంతాల నుంచి డోలీలలో రోగులను తరలించాల్సి వస్తోంది. గూడెం కొత్తవీధి మండలంలోని మంగంపాడు వలసగడ్డ తదితర గ్రామాలలో ఏళ్ల తరబడి రోడ్ల మరమ్మతులు జరగలేదు. ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలకు రోడ్లు నిర్మిస్తున్నామని అధికారులు చెప్తున్నారు కానీ, కార్యరూపం దాల్చడం లేదు. ఏజెన్సీలలో ఉన్నతాధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి ఎందుకు సారించడం లేదు? డోలి ప్రయాణాలను నివారిస్తామని ప్రజా ప్రతినిధులు చెబుతున్న, అది వాస్తవ రూపం దాల్చడం లేదు. ఈ విషయమై మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తే ఏజెన్సీలోని మారుమూల రోడ్లు బాగుపడతాయని, డోలి ప్రయాణాన్ని నివారించగలుగుతామని అన్నారు. దీని వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన అన్నారు. అధికారుల్లో పర్యవేక్షణ, సమీక్ష లేకపోవడం దురదృష్టకరమని బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణానికి మంజూరు అవుతున్న నిధులు ఎందుకు సక్రమంగా ఖర్చు కావడం లేదని ఆయన ప్రశ్నించారు.

**పవన్ పర్యటనతోనైనా మార్పు వస్తుందా?**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో శనివారం పర్యటించారు. పాలనలో తనదైన ముద్ర ఉండాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. అనేక అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలపై అవగాహన పెంచుకుంటున్నారు. ఏజెన్సీలో డోలీల మోత అంశం ఆయన దృష్టికి వచ్చింది. ఈ విషయంలో ఆయన చొరవ తీసుకొని మారుమూల ప్రాంతాలలోని యుద్ధ ప్రాతిపదికన నిర్మించగలిగితే అడవి బిడ్డలకు ఊపిరి పోసినవారవుతారు. చూడాలి మరి!

## శంకర్ ఫౌండేషన్ కు ప్రతిష్టాత్మక పురస్కారం ప్రధానం

మధురవాడ, డిసెంబర్, 21, ప్రభాతవార్త



చత్తీస్గడ్ ఉపముఖ్యమంత్రి కి విజయశర్మ చేతుల మీదుగా ఆలిండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ లో శంకర్ ఫౌండషన్ నెలవారీ న్యూష్ లెటర్ విజనరి ఇన్ సైట్స్ కు రెండవ బహుమతిని ప్రదానం చేశారు. శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి ఆర్ ల్కెజన్ కె బంగార్రాజు రాయపూర్లో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా జీఎం కె రాధాకృష్ణన్ డీజీఎం వి రమేష్కుమార్ ఈసదస్సులో పాల్గొని బంగార్రాజును అభినందించారు. ఈసదస్సులో పీఆర్ ఎస్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర& అజిత్ పాఠక్ పీఆర్ ఎస్ ఐ సెక్రటరీ జనరల్ డాక్టర& పి ఎల్ కే మూర్తి రాయ్పూర్ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ షాహిద్ అలీ సమక్షంలో ఈ అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చినెడిటోరియల్ బృందాన్ని ఎడిటర్ కె బంగార్రాజును ధర్మకర్తల మండలి చైర్మన& ఎం రాందాస్ శంకర్ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ కృష్ణకుమార్ అభినందించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో దేశంలోని వివిద సంస్థలకు చెందిన సుమారు 150ప్రజా సంబందాల ప్రతినిదులు పాల్గొన్నారు.



ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనకి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, సుందరపు విజయ కుమార్, పార్టీ నాయకులు శనివారం ఒక హెూటల్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



## సౌభాగ్య వెంకటేశునికి ప్రత్యేక పూజలు

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త : స్థానిక అప్పు ఘర్ వద్ద వేంచేసి ఉన్న సౌభాగ్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. . శనివారం స్వామివారికి లిల్లీ పూలతో విశేషాలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.





పవన్ (?) వద్దకు బురదలో నడుచుకుంటూ వస్తున్న పవన్

# డోలి రహితం లక్ష్యంగా.. పనిచేస్తాం

- గిరిజనులకు కష్టాలు, నష్టాలలో తోడుంటాను
- 105 కోట్లు రూపాయలతో 19 రోడ్డు పనులకు శంఖుస్థాపన
- 2869 కోట్లు రూపాయలతో రోడ్లు నిర్మిస్తాం
- రోడ్లు నిర్మాణానికి జనవరి లో మరో 250 కోట్లు విడుదల
- జిల్లా ను గంజాయి రహితం చేయడమే లక్ష్యం

పాడేరు/అనంతగిరి, డిసెంబర్, 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో డోలి మోతలు అనేవి లేకుండా ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీనాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలియజేశారు. శనివారం అనంతగిరి మండలం పెనుకోట గ్రామపంచాయతీ బల్లగరువు గ్రామంలో పర్యటించి రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి ఏం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం గిరిజన గ్రామాలని పీఎం జన్ మాన్ కార్యక్రమం ద్వారా

- తరువాయి 6లో..



ధుడుము కొడుతున్న పవన్



పవన్ కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

# తీరని వెత.. డోలి మోత..

- ప్రభుత్వాలు మారినా మారని ఆడబిడ్డల తలరాత
- గాలిలో దీపం.. గర్భిణుల ప్రాణం
- పరిశీలన.. పర్యవేక్షణ.. సమీక్ష.. లోపం



వివరాలు 6లో..



## నూర్ భాషా దూదేకుల సంక్షేమానికి కృషి

ఏపీ నూర్ భాషా దూదేకుల సంఘం మహాజన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ అభ్యున్నతి కోసం శ్రమించాలి: మంత్రి ఫరూక్

- మిగతా 6 లో..



## ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

6 లో..



## ఎక్కడ చెత్త అక్కడే..! ఇదేనా పారిశుధ్యం?

6 లో

# ఉత్తరాంధ్రను వెంటాడుతున్న వాయుగండం

- మరో 24 గంటలు భారీ వర్షాలు
- పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సన్నద్ధం



విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, వాయుగుండం గా మారి ఉత్తరాంధ్రను వెంటాడుతోంది. గడచిన నాలుగు రోజులుగా ఉత్తరాంధ్రలోని అనేక ప్రాంతాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలతో తడిసి ముద్దైన ఇళ్లు కుప్పకూలుతున్నాయి. పలు ప్రాంతాలలో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అలాగే విశాఖ సముద్ర తీరం వెంబడి నిర్మించిన రక్షణ కూడా దాదాపు శిథిలమైంది. మత్స్యకార గ్రామాలలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. భీమిలి పరిసర ప్రాంతాల్లో సముద్రం తీరబడి ఉన్న చెట్లు నేలకూలి సముద్ర గర్భంలో కలిసిపోయాయి. ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది.

ఉత్తరాంధ్ర జిల్లాలలో అధికారులు అపర్వతమై సహాయ చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నారు. భారీ వర్షాలు కారణంగా ఉత్తరాంధ్రలో స్కూళ్లకు శనివారం సెలవు ప్రకటించారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం

- తరువాయి 6లో..



## జగన్ పుట్టినరోజు సందర్భంగా కెకెరాజు ఆధ్వర్యాన పిల్లలకు అల్పాహారం, బుక్స్ పంపిణీ..

- మిగతా 6 లో..

## గంజాయి స్మగ్లింగ్ ద్వారా సంపాదించిన ఆస్తులను కొనుగోలు చేయకండి

ప్రజలకు డీఐజీ సలహా




అనకాపల్లి, డిసెంబర్, 21, ప్రభాతవార్త

తెలిసిన గంజాయి స్మగ్లర్ల నుంచి ఆస్తులు కొనుగోలు చేయరాదని డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) గోపీనాథ్ జెట్టి సూచించారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. అరెస్టయిన పడాల నాగేశ్వరరావు రత్నంపేట గ్రామం, రోలుగుంట మండలం కేసును ఆయన ఉదహరించారు. అనకాపల్లి జిల్లా బుచ్చియ్యపేట పోలీస్ స్టేషన్ ద్వారా ఎన్డీపీఎస్ చట్టం ద్వారా గత నెల 12 న గౌరవ న్యాయస్థానం అతనికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , లక్ష రూపాయల జరిమానా విధించిందని తెలిపారు. దశాబ్ద కాలంగా గంజాయి స్మగ్లింగ్‌లో నిమగ్నమై ఉన్న పడాల నాగేశ్వరరావు తన భార్య

వివరాలు 6లో..

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఉత్తరాంధ్రలో వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం అదేశించారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టు

11 మంది బాలికలకు విముక్తి

వివరాలు 2లో..



## విశాఖలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

- మిగతా 6 లో..



## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

- మిగతా 6 లో..

## ఏపీ స్టేట్ ఎయిడ్స్ నియంత్రణ మండలి బార్ కోడింగ్ అమల్లో శిక్షణ



**మధురవాడ, డిసెంబర్, 21, ప్రభాతవార్తం**

ఏపీ స్టేట్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ల్యాబ్ సర్వీస్ డివిజన్ విశాఖ లోని హోటల్ దస్పల్లాలోని ఆర్ట్ కేంద్రాలు, వైరల్ లోడ్ లేబొరేటరీలలో నమూనా లేబులింగ్ ట్రాకింగ్ కోసం బార్‌కోడిరగ్ అమలు కోసం శిక్షణను నిర్వహించింది. ఈకార్యక్రమంలో తూర్పుగోదావరి విశాఖ, విజయనగరం , శ్రీకాకుళం, వైరల్ లోడ్ టెక్నికల్ ఆఫీసర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఆర్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ షేర్ ఇండియా బృందం సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. ముఖ్యఅతిదిలుగా డా. కె వి ఎస్ భాగ్యలక్ష్మీ జాయింట్ డైరెక్టర్ ప్రొక్యూర్‌మెంట్ ఫైనాన్స్ ఏపిఎస్ఏసిఎస్ డా. పి రాజేంద్రప్రసాద్ కోఆర్డినేటర్ డా. సిహెచ్ పూర్ణేంద్రబాబు జిల్లా లెప్రసి ఎయిడ్స్ క్షయ నివారణ అధికారి విశాఖ డా. జె ఉషారాణి, జిల్లా లెప్రసి ఎయడ్స్ క్షయ నివారణ అధికారి ఎన్టీఆర్ జిల్లా ఎయిడ్స నివారన నియంత్రణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## సెబీ వద్ద జిఎస్టీ ఎలక్ట్రానిక్స్ డిఆర్‌హెచ్‌పీ దాఖలు

**విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

ల్యాబ్‌టాప్‌లు డెస్క్‌టాప్‌ల పునరుద్ధరణ ఐసీటీ పరికరాల జీఎస్టీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛంజ్ బోర్డు ఆఫ్ ఇండియా తో దాని డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ఆస్పెక్టస్ దాఖలు చేసింది. ఐపిఓలో లో రూ. 2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ సేర్ల తాజా ఇష్యు రూ. 825కోట్ల వరక ఉంటుంది. ఒక్కొక్కటి రూ.2ముఖ విలువ కలిగిన 9,700,000 ఈక్విటీ షేర్ల వరకు అమ్మకానికి సంబంధించిన ఆఫర్ ను కలిగి ఉంటుంది. ఆఫర్‌ఫర్ సేల్‌లో శరద్ ఖండేల్వాల్ ద్వారా 35,000 ఈక్విటీ షేర్లు విధి శరద్ ఖండేల్వాల్ ద్వారా 9,630,000 వరకు ఈక్విటీ షేర్లు ఉన్నాయి జీయస్టీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఎలక్ట్రానిక్స్ బజార్ బ్రాండ్ క్రింద పనిచేస్తుంది.

## 20న వెంటివ్ హాస్పిటాలిటీ పబ్లిక్ ఆఫర్

**విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

వెంటివ్ హాస్పిటాలిటీ లిమిటెడ్ గతంలో ఐసీసీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ గా పిలువబడేది ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సంబంధించి తన బిడ్ ఆఫర్ ను డిసెంబర్ 20, శుక్రవారం నాడు తెరుస్తుంది. 2024 యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ అనేది బిడ్ ఆఫర్ ప్రారంభతేదీకి ఒక పని దినం ఇది గురువారం డిసెంబర్ 19 బిడ్ ఆఫర్ ను ముగుస్తుంది. ఈక్విటీ షేర్ల మెఉత్తం ఆఫర్ పరిమణాణం రూ. 16వేల మిలియన్ రూ. వరకు సముదాయానికి సంబంధించిన తాజా సమస్యను కలిగి ఉంది 16వేల మిలియన్లు ఇష్యు ప్రైస్ బ్యాండ్ రూ. 610 నుంచి రూ. ఈక్విటీ షేర్ల కోసం ఆ తర్వాత 23ఈక్విటి షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు

## కొల్లు వెంకట రమణకు ఘన నివాళులు

**మధురవాడ, డిసెంబర్, 21, ప్రభాతవార్తం**



గనులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర కొల్లు వెంకటరమణ దశ దిన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్బంగా మచిలీపటనం, తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కొల్లు రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు , మాదిగ వెల్ఫేచ్కెర్మన్ ఉండవల్లి అరుణ, మాజీ మంరతి దేవినేని ఉమా స్టేట్ బీసీ జోన్ 1 ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ పూతి కొటేశ్వరరావు ఆధ్వర్యంలో విశాఖ నుంచి స్టేట్ బీసీ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్‌బాబు గొల్లంగి, విశాఖ పార్లమెంట్ ప్రెసిడెంట్ తమ్మిన విజయ్‌కుమార్ , గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు స్టేట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు స్వర్గీయ కొల్లు వెంకటరమణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం

**విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

విశాఖపట్నం స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మూడవ సమావేశం శనివారం జరిగింది, దీనికి స్టేషన్ డైరెక్టర్, డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (కోచింగ్) వెంకటపతి రాజు అధ్యక్షత వహించారు. ఆపరేషన్స్, కమర్షియల్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్, హెల్త్, ఎలక్ట్రికల్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గతి శక్తితో సహా వివిధ విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని స్టేషన్లో సౌకర్యాలు, స్టేషన్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన వివిధ సమస్యలపై దృష్టి సారించారు. ఈ సమావేశానికి ఎన్జీవోలు, రాజకీయ సంస్థలు, వాణిజ్య సంఘాలు విద్యాసంస్థల ప్రతినిధులు తదితర రంగాలకు చెందిన నామినేటెడ్ సభ్యులు హాజరయ్యారు. డా. కందుల నాగరాజు, పి వి ఎస్ కే సురేష్, డేనియల్ జోసెఫ్, కె విజయ్ మోహన్, పల్లా అప్పల కొండ, శ్రీ తోటపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన గంజాయి స్వాధీనం

**విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**



అక్రమంగా గంజాయి నిల్వ ఉంచినట్టు విశ్వసనీయ సమాచారం అందుకున్న మల్కాపురం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయినా జి శ్యామల రావు తమపై అధికారులకు తెలియజేసి ఏ సి పి, మల్కాపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్, దగ్గర నుండి సెర్చ్ వారెంట్ తీసుకొని, నేరం జరిగిన ప్రదేశానికి పోలీసు వాహనంపై ఇద్దరు కానిస్టేబుళ్లు మరియు వీడియో గ్రాఫర్ ఇద్దరూ మధ్య వర్తులు తో పాటు నేరం జరిగిన ఇంటి యజమానిని తీసుకొని, నేరం జరిగిన ఇంటికి వెల్లగా ఇంటికి తాళం వేసి ఉండటంతో ఇంటి యజమానిని తాలాం చెవి అడగగా ఇంటి యజమాని 9 సంవత్సరాల క్రితం తాను ఆ ఇంటిని కొనుగోలు చేసి అద్దెకి ఇస్తున్నానని, అలాగే ఆరు నెలల క్రితం ఒక వ్యక్తి వచ్చి తాను వేరొక స్నేహితుడు బీహార్ ప్రాంతానికి చెందిన వాడు, మేము హ్యాండ్ గ్లవ్స్ వ్యాపారం చేస్తున్నామని చెప్పి ఇల్లు అద్దెకు తీసుకున్నారు, తను వద్ద ఇంటి తాళం చెవి లేదు అని చెప్పగా ఎస్సై తన సిబ్బందితో ఆ ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి శోధించగా గోధుమ కలర్ సంచులు కనపడ్డాయని, వాటి నుండి గంజాయి వాసన రావడంతో సంచులు తెరిచి చూడగా రెండు కేజీలు చొప్పున 45 బ్యాగులు మొత్తం 90 కేజీల గంజాయి పట్టుబడినది, ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు విచారణ జరిపి పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## అవంతిలో ముగిసిన జ్ఞాన్ 2కె24 వైజ్ఞానిక వేడుకలు





**విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో " జ్ఞాన్ 2కె24 టెక్ ఫెస్ట్ " ఈనెల 20, 21 తేదీలలో రెండు రోజులు పాటు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలపైన నైపుణ్యం, భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేసినారు, అలాగే మారుతున్న పరిస్థితులనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు ఈ సాంకేతిక ఉత్సవములో అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ సాంకేతిక ఉత్సవంలో వివిధ కళాశాలలు నుండి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటువంటి మరెన్నో సాంకేతిక ఉత్సవాలు నిర్వహించి విద్యార్థులలో ప్రయోగాలపైన నైపుణ్యం, సృజనాత్మకత, పరిశోధనలపై అవగాహనను పెంపొందించిలన్నారు. మన%శీ% నివసించే ప్రాంతానికి మనము ఏమి చేసాము, మీ నైపుణ్యం అనేది మీ జీవిత లక్ష్యం సాధన కోసం ఉపయోగపడేదిగా ఉండాలని చెప్పారు. స్వామి వివేకానంద గారు యువతే దేశానికి ఆదర్శం అని చెప్పారు. భాష అనేది మనకు అడ్డం కాదు, పాజిటివ్ ఆటిట్యూడ్ కలిగి ఉండాలని, దేశ, విదేశాల్లో మంచి పేరు, ప్రఖ్యాతలు సాధించి మీ జీవితంలో సుస్థిర స్థానం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. రామ్ జి, ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం. ఫార్మర్ వైస్ ఛాన్సలర్, డా. బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ, మాట్లాడుతూ సమాజంలో వున్న వనరులు ఉపయోగించుకొని, ప్రతి ఒక్కరు మారుతున్న పరిస్థితులను బట్టి నూతన సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు.

## జగన్ జన్మదినం సందర్భంగా కిడ్నీవ్యాధి బాధితురాలికి ఆర్థిక సాయం చేసిన వైసీపీ నాయకులు

**పద్మనాభం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ జన్మదినం సందర్భంగా మండలంలో తునివలస గ్రామంలో ఉన్న కిడ్నీవ్యాది బాదితరాలుకి శనివారం గ్రామ వైసీపీ నాయకులు ఆర్థిక సాయంను అందజేసారు. అయితే ఇదే గ్రామానికి చెందిన కిడ్నీవ్యాది గ్రస్తురాలుపొట్నూరు పరదేశమ్మకి సర్పంచ్ ఎస్.పైడిరాజు, ఎంపీటీసీ కె.సూర్యనారాయణ, నాయకులు అల్లు అప్పలరాజు,అప్పారావు, పవనకుమార్,ముసునూరు చిట్టిబాబు తదితరులు సుమారు ఇరవై వేల రూపాయలను అందజేశారు.తమకు ఉపాధి అవకాశాలు లేనిపుడు కుటుంబం బారంగా ఉన్న సమయంలో ఈ ఆర్థిక సాయం ఒక వరమని పరదేశమ్మ భర్త పైడిరాజు అన్నారు.

## నీట మునిగిన పంట పొలాల్లో వ్యవసాయ అధికారుల పర్యటన



**ఆనందపురం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

తూఫాన్ కారణంగా నీట మునిగిన వరి పంట పొలాల్లో శనివారం భీమిలి వ్యవసాయ డివిజన్ అధికారులు పర్యటించారు. ఆ మేరకు పంటలను పరిశీలించి నష్టాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆనందపురం మండలంలో వరి సాధారణ విస్తీర్ణం 1490 ఎకరాలు కాగా ఈ ఏడాది 1640 ఎకరాలలో నాట్లు వేశారు. ఈ సందర్భంగా భీమిలి డివిజన్ ఏడి బి. విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఇంతవరకు 1471.15 ఎకరాలలో వరి కోతలు జరగగా ఇంకా 169.25 ఎకరాలలో కోత కోయవలసి ఉందన్నారు. కోసి కుప్పలు పెట్టకుండా ఉన్న 40 ఎకరాల పంట నేలపైనే ఉందన్నారు. వర్షాలకు 15 ఎకరాల వరకూ నేల వారిందన్నారు. ధాన్యం మొలకలు రాకుండా 5 శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని పనలపై పిచికారీ చేయాలని, పొలాల్లో నిలిచిన నీరు బయటకు పోయేలా కాలువలు ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంధ్య రత్నప్రభ పాల్గొన్నారు.



విశాఖపట్నంలోని స్థానిక లంకవానిపాలెంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త



## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక రాడిసన్ బ్లూ హోటల్లో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్ శనివారం ఈ ప్రాంతంలోని మరికొన్ని ప్రదేశాలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు సింహాచలం వద్ద ఘన స్వాగతం పలికారు.

## సహకార సంఘాలలో ప్రత్యేక అధికారుల పాలన పొడిగింపు

### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అధికారులు నియామకం



**ఆనందపురం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనను మరో ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని సహకార పరపతి సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో 98 ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయామంలో సహకార సంఘాల పాలక వర్గాల కాలపరిమితి ముగిసినా ఎన్నికలు నిర్వహించలేదు. ఆ పార్టీ నాయకులతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి సహకార సంఘాల నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. కాగా కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే జూన్ లో త్రిసభ్య కమిటీ పాలనను రద్దుచేసి ప్రత్యేక అధికారులను నియమించింది. కాగా ప్రత్యేక అధికారుల పాలన గడువు శుక్రవారంతో ముగిసింది. దీంతో మరో ఆరు నెలలు ప్రత్యేక అధికారుల పాలననే కొనసాగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**ప్రత్యేక అధికారులు వీరే**

భీమిలి నియోజక వర్గంలోని ఆనందపురం మండలంలో వేములవలస సహకార సంఘానికి పి.రేఖాజ్యోతిర్మయి, అనందపురానికి ఆర్.శ్రీనివాస్, సొంట్యాం కు వి.సతీష్ రాజు, భీమిలి మండలంలోని తగరపువలస కు వి.వి. శారదారావు, మజ్జివలసకు పి.సత్య మాధవ్ ను ప్రత్యేక అధికారిగా నియమించారు. అలాగే పద్మనాభం మండలంలోని పాండ్రింకి కి జి.ఉమా మహేశ్వర రావు, పద్మనాభానికి వి.కౌసల్య, గందవరానికి జి.వి.ఆదినారాయణ, బాందేవుపురానికి బి.శ్రీనివాస్, రెడ్డిపల్లికి కెవిఎస్ వి జి ప్రసాద్ లను ప్రత్యేక అధికారులగా నియమించారు.

**నామినేటెడ్ పదవులు లేనట్టే !**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో నామినేటెడ్ పద్ధతిలో నాయకులకు అవకాశం కల్పిస్తారని అందరూ భావించారు. పాలకులు కసరత్తు కూడా జరిపారు. కాగా ప్రస్తుతం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వలను పరిశీలిస్తే నాయకులను నామినేట్ చేసే ఆలోచన లేనట్టు తెలుస్తోంది. ఆరు నెలలు గడువు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించకపోతే మరలా ప్రత్యేక అధికారులే కొనసాగుతారని లేదంటే ముందుగానే ఎన్నికలు నిర్వహిస్తే ప్రత్యేక అధికారుల పాలన ముగుస్తుందని ఆ ఉత్తర్వులో ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో నాయకులలో కొంత అయోమయం నెలకొంది.

## దివీస్ సౌజన్యంతో పశువుల ఆసుపత్రి భవనాల నిర్మాణం

**ఆనందపురం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**



శిధిలావస్థలో ఉన్న ఆనందపురం పశు వైద్య ఆరోగ్య కేంద్రానికి సొంత భవనాలు నిర్మించడానికి దివీస్ సంస్థ ముందుకు వచ్చింది. దీంతో పశు వైద్యశాలకు వసతి సమస్య పరిష్కారం కానుంది. మండల కేంద్రంలో 30 ఏళ్ల క్రితం పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడే శాశ్వత భవనాన్ని నిర్మించారు. అయితే అప్పటినుంచి ఆ భవనాలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో స్లాబ్ పాడై వర్షం నీరు భవనంలోకి కారిపోతుంది. దీనివలన గోడలు కూడా నాని బీటలు వారాయి. మందులు ఇతర సామాగ్రి తడిసిపోయి పాడవుతున్నాయి. కాగా ఇక్కడ పశు వైద్యశాల వసతి విషయం తెలుసుకున్న దివీస్ సంస్థ భవనాలను పరిశీలన చేసి కొత్త భవనాలను నిర్మించడానికి ముందుకు వచ్చింది. ముందుగా భవనాలను నిర్మించి, తర్వాత పలు విడతలగా పూర్తిగా అభివృద్ధి చేయడానికి నిర్ణయించింది ఈ మేరకు పాత భవనాన్ని తొలగించడానికి గల సాధ్యసాధ్యాలను పరిశీలిస్తున్నారు దివీస్ సంస్థ తీసుకున్న నిర్ణయంతో పశు వైద్యశాలకు వసతి చేకూరనుందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా మాజీ సిఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**గాజువాక, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 75 వ వార్డు పెదగంట్యాడ జంక్షన్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేసి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని దేవుడు ని ప్రార్థిస్తూ ఏపీ కి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ ఏపీ లో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి ప్రజల హృదయం లో నిలిచారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ సి ఎం గా జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. అనంతరం 100 మంది పేద మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గం ఎన్నికల పరిశీలికలు తిప్పల దేవన్ రెడ్డి, వైకాపా నాయకులు గొందెసి శ్రీనివాస్ రెడ్డి( బుజ్జి ), మాజీ డీసీఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి , మాజీ కౌన్సిలర్ కొయ్య భారతి, గొందెసి మహేష్ రెడ్డి, గంట్యాడ గురుమూర్తి, గంగులూరి రోజా రాణి నక్క వెంకటరమణ, గొందెశి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, ములకలపల్లి వెంకటేష్, అండిబోయిన అప్పారావు, పెట్టా రెడ్డి, తిప్పల స్వాతి, తదితరులు పాల్గొన్నారు

## హాయ్ చెప్పి వెళ్లిన డిప్యూటీ సీఎం

### పంచ గ్రామాల భూ బాధితుల్లో నిరాశ





**సింహాచలం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అల్లూరి జిల్లా కార్యక్రమంలో హాజరు కావలసిన డిప్యూటీ సీఎం బి. ఆర్. టీ. ఎస్ రహదారిలో వస్తారని సమాచారంతో 98 వ వార్డు జనసేన నాయకులు, పంచ గ్రామాల భూ బాధితులు ప్లే కార్డులు పట్టుకొని ఎదురుచూశారు. పవన్ కళ్యాణ్ సమయంలో ఒక్కసారిగా వీరంతా పరుగులు తీయగా వర్షం పడుతుండడంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డోరు తీసి నిలబడి అందరికీ అభివాదం చేస్తూ వెళ్లిపోయారు. పంచ గ్రామాల భూ సమస్య పై వినతి పత్రం ఇవ్వాలని ఆశపడ్డ భూ బాధితులు కాస్త నిరాశ లోనయ్యారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మజ్జి సూరిబాబు , దాసరి మురళీకృష్ణ, శ్రీనివాసరావు, పంచ గ్రామాల భూ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు .

## ఫిట్నెస్ టెస్టింగ్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

### మంత్రికి ఘనస్వాగతం పలికిన జిల్లా రవాణాశాఖ అధికారులు

**మాధవదార, డిసెంబర్, 21, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన లో భాగంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మాత్యులు రాంప్రసాద్ రెడ్డి విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, గంభీరంలో గల డ్రైవింగ్ లైసెన్స్ & ఫిట్నెస్ టెస్టింగ్ సెంటర్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి జిల్లా రవాణా శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయం నుంచి అందిస్తున్న వివిధ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటీసి ఆదినారాయణ, ఆర్టీవో రాంకుమార్, ఎంవీఐ లు బాలాజీ, వేణుగోపాల్, బచిరాజు,విశాఖ జిల్లా రవాణా అధికారులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో విజయవంతంగా వైసీపీ మెగా రక్తదాన శిబిరం





**పద్మనాభం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

పద్మనాభం జంక్షను సమీపంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ సి.ఎం.వై.ఎస్.జగన్మోహనరెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. వర్షం సైతం లెక్కచేయకుండా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ శిబిరానికి తరలివచ్చారు. ముందుగా వై ఎస్ .రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఎంపీపీ రాంబాబు,మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావులు కేక్ ను కటచేసి జగనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదే కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి యువకుల నుండి అనూహ్య స్పందన లభించింది. దీంతో అరవై మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తం దానం చేసినట్లు ఎంపీపీ రాంబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్ మురళీరాజు, ఎంపిటీసీ సూరప్పడు, వైసీపీ నాయకులు బి.సత్యనారాయణ, పద్మనాభం, బంగారప్పడు, శివరామకృష్ణ, ఈశ్వరరావు,సన్యాసినాయుడు, చైతన్య, అనిల్, మోహన్, అప్పలరాజు పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

**ఆరిలోవ, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు.ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాసరామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళులు అర్పిస్తోందని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 35 చిన్నకథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డిసెంబర్ 22న (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు.. జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు 35 చిన్న కథ కాదు సినిమా కథ లెక్కల చుట్టూ తిరుగుతుందని గణిత శాస్త్రంలో అంకెలు సృష్టించే మాయాజాలం,ఆకట్టుకునే కథాంశంతో మేళవించిన అసాధారణ కథతో రూపొందిన ఈసినిమాకి నందకిషోర్ ఈమని దర్శకత్వం వహించారు. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా అలరించిన 35 చిన్న కథ కాదు సినిమాని జీ తెలుగు వేదికగా ప్రసారమవుతుందన్నారు.

## శ్రీలెదర్స్ రిటైల్ అవుట్లెట్ ప్రారంభం

**ఆరిలోవ, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

శ్రీలెదర్స్ విశాఖలో తన మొట్టమొదటి రిటైల్ అవుట్లెటు ప్రారంభించారు. 1952లో స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత సురేష్ చంద్ర దే స్థాపించిన శ్రీలెదర్స్ సరసమైన ధరలలో సౌకర్యవంతమైన ఫుట్వేర్కు పర్యాయపదంగా ఉందని నాణ్యత, కస్టమర్ సంతృప్తికి బ్రాండ్ యొక్క నిబద్ధత, విశ్వసనీయ కస్టమర్ బేస్ సౌలభ్యం, స్టైలిష్ ఫుట్వేర్, అలాగే లెదర్ ఉపకరణాలలో గణనీయమైన మార్కెట్ వాటాను సంపాదించిందని విస్తృతమైన ఉత్పత్తి ఆఫర్లు కొత్త అవుట్లెట్లో ప్రపంచ స్థాయి ఫుట్వేర్, లెదర్ ఉపకరణాలు, బ్యాగ్లు, ట్రావెల్ బ్యాగ్లు, స్పోర్ట్స్ షఉలు, యాక్టివ్వర్లు సాటిలేని ధరలకు విస్తృతమైన శ్రేణిని కలిగి ఉంటుందని షోరూం నిర్వాహకులు తెలిపారు. బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్బాల్ కోసం ప్రత్యేక స్పోర్ట్స్ లైన్ను పరిచయం చేస్తున్నామని . విశాఖపట్నం అవుట్ లెట్ శ్రీలెదర్స్ విస్తరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని . ఈ ప్రాంతంలో తన ఉనికిని బలోపేతం చేస్తూ, దక్షిణ భారతదేశం అంతటా కొత్త అవుట్లెట్లను ప్రారంభించాలని బ్రాండ్ యోచిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సుశాంత దే,పూజారిని దే , సుధానుషు సబంత పార్టనర్స్ శ్రీలీథెర్స్ , డీలర్ శ్రీలీథెర్స్ వైజాగ్ అండ్ ఆత్మరం సబంత పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆరిలోవ, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

రానున్న పండుగ సీజన్ నేపథ్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర సందర్భంగా ఇచ్చిపుచ్చుకునే బహుమతులలో పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్కిన్ ఎక్స్‌పర్ట్, కాస్మోటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్, నటి సహా అలీ ఖాన్, న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, సూచించారు. కాలిఫోర్నియా ఆల్మండ్స్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లోని ఓ హోటల్ లో జరిగిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో వారు మాట్లాడుతూ పండుగ బహుమతుల్లో పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. అత్యంత ప్రజాదరణ పొందిన కాలిఫోర్నియా బాదం పప్పులు మాంసకృత్తులు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, మెగ్నీషియం, జింక్ మరియు ఫాస్పరస్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో కూడిన పోషకాహార పవర్‌హౌస్ గా నిలుస్తాయన్నారు. ప్రముఖ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురించబడిన 200 కంటే ఎక్కువ అధ్యయనాలలో , ప్రతిరోజూ కొన్ని కాలిఫోర్నియా బాదంపప్పులను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెరను నిర్వహించడంలో సహాయపడుతుందన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా, కాలిఫోర్నియా బాదంపప్పులను మీ పండుగ వంటకాల్లో చేర్చడం ద్వారా మీ వేడుకలను మరింత ఆరోగ్యవంతంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఇళ్ల నిర్మాణాల పనులు వేగవంతం చేయాలి


### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వర్షన్ జరగాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని, వారంలో రెండు పర్యాయాలు లే అవుట్లను విజిట్ చేయాలని సూచించారు. లే అవుట్ వారీగా సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ.. గుత్తేదార్లను అప్రమత్తం చేస్తూ పనుల్లో జోరు పెంచాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకొని ముందుకెళ్లాలని, మరింత పురోగతి సాధించాలని సూచించారు. జనవరి నుంచి మార్చి లోగా 10వేల ఇళ్లను పూర్తి చేయాలని నిర్దేశించారు. అర్హత కలిగిన వారికి దరఖాస్తు చేసుకొనే విధంగా వివిధ వేదికల ద్వారా అవగాహన కల్పించాలని, సహకారం అందించాలని చెప్పారు.ఈ సమావేశంలో డిస్టిక్ హౌసింగ్ పీడీ ఆళ్ళ శ్రీనివాసరావు, డి.ఈ. కె. సూర్యారావు, యు.సి.డి. పీడీ సత్యవేణి, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ , ఎస్.డి.సి. సునీత, మండల్ ప్రత్యేక అధికారులు, ఏఈలు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న రెడ్డిపల్లి గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం


**పద్మనాభం, డిసెంబర్, 21, ప్రభాతవార్త**







మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం కూలడానికి సిద్దంగా ఉంది. దీంతో సిబ్బంది భయభ్రాంతులు చెందుతున్నారు. గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శనివారం ఈ భవనం శ్లాబుపెచ్చులూడి పడడంతో సిబ్బంది బయటకు పరుగులు తీసారు.లోపలకి వెళ్లడానికి భయపడి బయట వర్షంలో ఉండిపోయారు.అయితే ఈ భవనంను 1999 వ సంవత్సరంలో నిర్మించారు.దీంతో ఈ భవనం పూర్తిగా శిధిలమైంది.ఇప్పటికే రెండు గదుల శ్లాబు పెచ్చులూడడంతో నిరుపయోగంగా వదిలేశారు.మిగిలిన రెండుగదుల శ్లాబు పెచ్చులు కూడా రాలుతున్నాయి. దీంతో కూలడానికి ఈ భవనం సిద్దంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ భవనంలో విధులను నిర్వహిస్తున్న సిబ్బంది బిక్కుబిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఎన్నిసార్లు జిల్లా ఆరోగ్య ఉన్నత అధికారులకు చెప్పినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇది ఎపుడు కూలి ఎవరి ప్రాణాలను తీస్తుందని సిబ్బంది భయభ్రాంతులు చెందుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా ఉన్నతి అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే తొలగించాలని సిబ్బంది కోరుతున్నారు.





## జిల్లా వైఎస్ఆర్సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా సూరకాసుల గోవిందు



నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన సురకాసులు గోవింద ను జిల్లా అధ్యక్షులు మాజీ ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు ఆధ్వ ర్యంలో నియమించినట్లు ఉత్తర్వులు అం దాయి. వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా అనుబంధ విభాగల జిల్లా అధ్యక్షులు నియామకంలో గోవిందును నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో గోవిందను కార్యకర్తలు సత్కరించారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ నన్ను నమ్మి వైస్సార్సీపీ పార్టీ ఈ పదవి కట్టబెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీలో అందరును కలుపుకొని పార్టీని బలోపేతం కోసం కష్టపడతానని తెలిపారు. ఈ మేరకు వైస్సార్సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గోవిందను సన్మానించిన వారిలో వైఎస్ఆర్సిపి నాయకులు జడ్పిటిసి గోసలకాసులమ్మ, అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు, తంగెళ్ళ కృష్ణ, గంటా తిరుపతిరావు, పొడగట్ల పాపారావు, పిక్కి తాతలు, పొడగట్ల వెంకటేశ్వరరావు, రోకళ్ళ శ్రీను తదితరులు ఉన్నారు.

## అభిమానాన్ని చాటుకున్న నాయకుడు ఎల్లేటి

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపి జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నక్కపల్లి పట్టణంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ పాల్గొని అభిమానాన్ని చాటుకున్నారు.

## నాయకుడు అంటే జగన్..!



నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

నాయకుడంటే మాజీ ముఖ్యమంత్రి జాతీయ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి లాగా ఉండాలని అటువంటి నాయకుడు నాయ కత్వంలో కార్యకర్తగా పనిచేయడంలో ఉన్న సంతోషం ఎందులో ఉండదని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అట్టహాసంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం బర్డే కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలని చెప్పుకునే గొప్ప అవకాశం మనకు దక్కినందుకు ఆ దక్కిన అవకాశం వెనుక వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనే శక్తివం తమైన రాజకీయ నాయకుడు ఉండబట్టి సంతోషం కలుగుతుందని అన్నారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డి కోసం తన పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజలే అంటున్నారని నాయకుడు అంటే జగన్మోహన్ రెడ్డి లాగా ఉండాలని మాటిచ్చాడంటే తప్పని వ్యక్తిని అటువంటి వ్యక్తి ఉండాలని చెప్పుకుం టుంటే సంతోషంగా ఉందన్నారు. కొద్ది రోజుల్లో మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోశల కాసులమ్మ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు పొడగట్ల పాపారావు, నేతల జయ రత్నకుమారి, సూరకాసులు గోవిందు, గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎల్లేటి సత్య నారాయణ, కొలనాటి బుజ్జి, కాకర వెంకట్రావు, తోట సత్తిబాబు, ఉప సర్పంచ్ వీసం రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, దేవరపు వెంకట సత్తయ్య, గొడుగులు బంగారాజు, కర్రి బాబ్జి, కోల్నాటి నానాజీ, ముద్దా శ్రీను, తంగేళ్ల కృష్ణ, ఐనంపూడి సురేష్ రాజు, అల్లాడ కొండబాబు, నవర నూకరాజు శర్మ, ఎంపిటిసి రమణ, పోతంశెట్టి బాబ్జి, సుధా భాస్కర్, కొండబాబు తదితరులు ఉన్నారు.

## మీ స్ఫూర్తి పది మందికి ఆదర్శం కావాలి..

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మీ స్ఫూర్తి సమాజంలో పదిమందికి ఆదర్శం కావాలని ఆ విధంగా ప్రతి ఒక్క అధికారి ప్రజాప్రతినిధి పనిచేసినప్పుడు మంచి ఫలితాలు చూడగలుగుతామని అందుకు నిదర్శనమే జాతీయస్థాయిలో పంచాయతీలకు ఉత్తమ అవార్డులు రావడం అని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి ఆధ్వర్యంలో ఇటీవల జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డులు అందుకున్న ఆ గ్రామ సర్పంచులు రెడ్డి వరహాలుతో పాటు మిగతా సర్పంచ్ తోపాటు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, కార్యదర్శి నరసింహరాజు లతోపాటు మిగతా పంచాయతీలు అధికారులను కమిషనర్ కృష్ణ తేజ అభినందించారు. ఈ సందర్భంగా డిపిఓ శిరీష రాణి కమిషనర్ కృష్ణ తేజకు వచ్చిన అవార్డులు సీల్డ్ చూపించారు. చూసిన ఆయన డిపిఓ శిరీష రాణి ని అభినందిస్తూ అనకాపల్లి జిల్లా కే కాకుండా రాష్ట్రానికే మంచి పేరు తీసుకొచ్చారని, ఈ విధంగా మీరు కష్టపడడం పట్ల సంతోషం ఉందని, భవిష్యత్తులో ఇటువంటి అవార్డులు ఎన్నో రావాలని కృష్ణ తేజ అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయనున్నామని, ఆ ప్రత్యేక కార్యక్రమంలో నేరుగా పవన్ కళ్యాణ్ మాట్లాడతానని కమిషనర్ కృష్ణ తేజ అవార్డులు పొందిన పంచాయతీలకు చెప్పినట్లు తెలిసింది.! పంచాయతీరాజ్ కమిషనర్ కలిసిన వారిలో డిఎల్పిఓ మూర్తి పలువురు పంచాయతీ అధికారులు ఉన్నారు.

## జననేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు..



ఎలమంచిలి డిసెంబర్ 21 ప్రభాతవార్త


వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద పాల్గొని జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోదెపు గోవింద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పట్టణంలోని ప్రేమ సమాజంలోనే పిల్లలకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలతో కేక్ కటింగ్ నిర్వహించారు. అనాధాశ్రమంలో పిల్లల మధ్య వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి ప్రసాద్, గొన్నబత్తుల శివ, మరి రాజు, అప్పలనాయుడు, కౌన్సిలర్లు గొర్ల వెంకట్, పిట్ట సత్తిబాబు, కొటారు కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్య క్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో నరసింహ మూర్తి వ్యవసాయ క్షేత్రం వద్ద శనివారం పార్టీ శ్రేణులు నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆ నాయకుడు ఎక్కడ ఉన్నా ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారని అన్నారు. ఒక మంచి నాయకుడిని దూరం చేసు కుంటే ఎంత బాధ పడతారో ఆ బాధ ఈనాడు ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి అధికారంలో లేకపోవడం వలన అను భవిస్తున్నారని అది నేరుగా వ్యక్తం చేస్తున్నారని ఎంత వేగంగా ఆ నాయకుడిని చూస్తామని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం 30 పడకల ఆసుపత్రిలో



రోగులకు పళ్ళు రొట్టు పాలు పంపిణీ చేయడంతో పాటు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులతో పాటు సర్పంచులు ఎంపీటీసీ లు లోడగల చంద్రరావు, ఎల మంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, గొర్ల నరసింహమూర్తి, గొర్ల నాగప్పలరాజు, ఎరుపల్లి మునసయ్య, నగేష్, మెరుగు కొర్లయ్య, ప్రకాష్, ఎమ్మార్ పేట శ్రీనులతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## అధికారుల దృష్టికి పలు రెవెన్యూ సమస్యలు..




నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని వేంపాడు, అమలాపురం గ్రామాల్లో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలు సమస్యలు అధికారుల దృష్టికి సంబంధించిన రైతులు తీసుకొచ్చారు. భూములు ఆన్లైన్లో సక్రమంగా లేదని, పట్టాదారు పాస్ బుక్ అందలేదని, భూములు సర్వే చేయాలని ,ఇలా పలు సమస్యలు తీసుకురాగా ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు సక్రమంగా పేమెంట్ అందలేదని ఇలా పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రెవెన్యూ సదస్సులో రీ సర్వే డిటి బాలరాజు తోపాటు సర్వే సత్తిబాబు తదితరులు పూర్తిస్థాయిలో వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్వే సత్తిబాబు మాట్లా డుతూ భూముల్లో ఏమైనా పొడవు వెడల్పులు సరిహద్దులు సక్రమంగా లేకపోతే వాటిని సకాలంలోనే సర్వే చేయించి పూర్తి చేయాలని రైతులకు సూచించారు. ఆర్ఐ కన్నబాబు తో పాటు సర్పంచులు పెదపూడి శంకర్రావు, ఏడిద నగరత్నం, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.

## వారపు సంత అభివృద్ధి విషయంలో సహకరించండి..

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్‌గా ఉన్న నక్క పల్లి వారపు సంతను పూర్తిస్థాయిలో అభి వృద్ధి చేసేందుకు సహకరించాలని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.ప్రసాద్‌ను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆయన కలిసిన సందర్భం లో కోరారు. శనివారం మండల పరిషత్‌కు వచ్చిన ఆయనను నానాజీ కలిసి సంత అభివృద్ధి విషయమే మాట్లాడారు సహకరి స్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి, ఈఓఆర్ డి.మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

## మండల స్థాయి సమస్యలపై ప్రత్యేక అధికారి సమీక్ష ..!

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి వివిధ శాఖలకు సంబంధించిన అధికా రులతో మండల పరిషత్ ప్రత్యేక అధికారి, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.ప్రసాద్ శనివారం మండల పరిషత్ కార్యా లయంలో సమీక్ష నిర్వహించారు. మండలం లో స్పందన ద్వారా వచ్చిన వివిధ ఫిర్యాదులతో పాటు మిగతా గ్రీవెన్స్ ద్వారా అందిన ఫిర్యాదులపై ఎంతవరకు వాస్తవం ఎంతవరకు అవాస్తమనేది మండల స్థాయి అధికారుల సమక్షంలో సంబంధిత ఫిర్యా దుదారులతో ముందుగా సమావేశం అయ్యారు. అనంతరం త్రాగునీరు విద్య వైద్యం గృహ నిర్మాణాలు పారిశుద్ధ్యం తది తర ప్రధానమైన సమస్యలపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. మండలంలో ఏ సమస్య పరిష్కారం కాలదనే మాట ఉండకూడదని, పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు ప్రత్యేక అధికారి సూచించారు. ముందుగా జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ ఆర్.నరసింహ మూర్తి ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం, యుపిఆర్‌డి మజ్జి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, నక్కపల్లి ఈవో మూర్తి, తదితరులు ఉన్నారు.

## మండలంలో అంబరాన్నంటిన గణిత సంబరాలు

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుండే గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి వేమగిరి నూకరాజు అన్నారు. డిసెంబర్ 22న రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీ య గణిత దినోత్సవ వేడుకలను మండలంలో పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలో దేవవరం పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి హాజరయి చిన్నారులు తయారుచేసిన పలు గణిత నమూనా ప్రదర్శనలను ఆయన ప్రారం భించారు. ముందుగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో నివా ళులర్పించారు.గణిత శాస్త్రంలో రామానుజన్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భం గా ఏర్పాటుచేసిన ప్రదర్శనలు పలువురుని ఆశ్చర్యచకితులను చేశాయి. మట్టిలో మాణిక్యాలను ఉపాధ్యా యులు తయారుచేస్తున్నారని, అక్కడకు విచ్చేసిన పలువురు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందిం చారు. పాఠశాల ఉపాధ్యాయులు రామానుజన్ సేవలను కొనియాడారు. డి.ఎల్.పురం, వేంపాడు, గొడిచర్లలో అబ్బురపరచిన గణిత ప్రదర్శనలు విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఇదిలాఉండగా మండలం లో వేంపాడు, డి.ఎల్.పురం, గొడిచర్ల, నక్కపల్లి బాలికోన్నత పాఠశాల కస్తూర్బా గాంధీ ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రిన్సిపాల్ సువర్ణ, ప్రిన్సిపల్ సలీం, ప్రధానోపాధ్యాయులు ఎన్.అప్పలరాజు, మూర్తిరాజు, హెచ్.డేవిడ్, సుందర రావుల ఆధ్వర్యంలో ఘనంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ప్రశ్నావినోదం నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ కృషిని ఉపాధ్యాయులు లచ్చుబాబు, రమేష్, ప్రభాకరశర్మ, ఆచాళ్ళ శర్మ, శ్యాం సుందర్, శ్రీధర్ తదితరులు తెలియజేశారు.

## రోడ్డు భద్రత... దాడులపై అవగాహన ర్యాలీ

గొలుగొండ,డిసెంబర్ 21, ప్రభాతవార్త



వాహనదారులతోపాటు ప్రయాణీ కులు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐటి రామారావు అన్నారు. రోడ్డు భద్రత లింగ ఆధారిత దాడులపై మండల కేంద్రంలో శనివారం అవగా హన ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రయాణంలో జరిగే రోడ్డు ప్రమాదాలకు ప్రాణరక్షణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే లింగ ఆధారిత దాడులను అరికట్టాలని వాటిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న దాడులు నియంత్రించేందుకు సామాజిక స్పృహ అవసరమన్నారు. ఎంఈఓ మూర్తి, ఏటీఎం కరుణానిధి, ఈఓపిఆర్‌డి శ్రీనివాసరావు, వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ సత్య నారాయణ, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా సంఘాలసభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా వైసిపి అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

పాయకరావుపేట డిసెంబర్ 21, ప్రభాతవార్త



పట్టణంలోని వైసిపి కార్యాలయం వద్ద పట్టణ శాఖ అధ్యక్షులు ధనిశెట్టి బాబి (మహేష్) ఆధ్వర్యంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దోమాడ సుందర్ రావు, ఎంపీపీ యిసరపు పార్వతి తాతారావు, జడ్పిటిసి లంక సూరిబాబు, పంచాయతీ ఉప సర్పంచ్ జగతా భవాని శ్రీనివాసరావుల సమక్షంలో ఇక్కడ గల వైసిపి కార్యాలయం వద్ద ముందుగా జన్మదిన కేక్ కట్ చేసి సహచర పార్టీ అభిమాన గణానికి పంచారు. ఆ తర్వాత పార్టీ నాయకులు దోమాడ సుందర్రావు సహా ఉప సర్పంచ్ జగత భవానీ శ్రీనివాసరావు తదితర నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.




## ఒత్తిడి తగ్గి విజయ సాధనకు 'యోగ' యే మార్గం

మాకవరపాలెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త




జీవితంలో ఎదురయ్యే సమస్యలతో వచ్చే ఒత్తిడిని తగ్గించి విజయం సాధించాలి అంటే యోగా ఒక్కటే మార్గమని రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ట్రైనర్ జి.మంగయ్య అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక అవంతి ఇంజ నీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడు కలు నిర్వహించారు. అవంతి ప్రిన్సిపల్ సి.మోహన్ రావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంగయ్య పాల్గొన్నారు. మనసు శరీరం మన నియంత్రణలో ఉండాలి అంటే యోగా ఆసనాలతోనే సాధ్యమని మంగయ్య అన్నారు. దైనందిన జీవితం లో వివిధ కారణాలతో ఒత్తిడికి గురి అవ్వడం సర్వదారణమన్నారు. ఒత్తిడిని తగ్గించి విజయాల వైపు నడవాలి అంటే యోగా సాధన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు మాట్లాడుతూ మనసు బుద్ధి నియంత్రణలో ఉంచాలి అంటే యోగా వంటి సాధనాల చేయడం వలన ఒత్తిడి తగ్గి విజయం సాధించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే యోగా అభ్యసనాలు అలవర్చుకోవడం వలన శరీరం మనసు బుద్ధి తన ఆధీనంలో ఉంచుకోవచ్చు అన్నారు. దీనివలన అనుకున్న విజయాలు సాధించేందుకు మార్గం సులభం అవుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే యోగ ట్రైనర్ మంగయ్య యోగ ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో భాగంగా యోగా ట్రైనర్ మంగయ్యను ప్రిన్సిపాల్ మోహన్ రావు సాలువతో సత్కరించారు. అవంతి కళాశాల వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ అధికారి గణేష్ ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి గోపి అవంతి కళాశాల పరిపాలనాధికారి డేనియల్ రాజు సుమారు 400 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ యాదగిరికి సన్మానం

అనకాపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా రాష్ట్రపతి నుంచి అవార్డు పొందిన తగరంపూడి గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావుని అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ అభినందించి శాలువాతో సత్కరించి మెమోంటో అందచేశారు. ఎంపీపీ గొర్లి సూరి బాబు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తగరం పూడి గ్రామానికే కాకుండా అనకాపల్లి మండలా నికి గర్వకారణమని అన్నారు. మాజీ ఎంపీ బీవీ సత్యవతి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై గోవిందుని తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం ఆరవ రోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారికి గరుడ వాహనము పై గ్రామ తిరువీధి సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయంలో తెల్లవారుజామున 5 గంటలకు ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో కొండపై మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకము కొండ దిగువన గల ఆలయ క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాలస్వామి, ఉపాలయాలలో నిత్య కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను గరుడ వాహనముపైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అదిష్టింపచేసి భక్తుల గోవింద నామస్మరణల మధ్య గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. తర్వాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై లోని పుళ్ళుం శిలుమ్బినగాన్ పుళ్ళరైయన్ కోయిలల్ ఆరవ పాశురముతో ప్రత్యేక నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగము నిర్వహించారు. మార్గశిర మాసము శనివారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయము కళకళలాడింది.

## శ్రీరాంపురంలో ఘనంగా వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

పాయకరావుపేట డిసెంబర్ 21, ప్రభాతవార్త



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండలంలోని శ్రీ రాంపురం గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, శ్రేణులు, అభిమానుల ఆనందోత్సాల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసన సభ్యులు కంబాల జోగులు ఆ పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి వైఎస్ జగనన్న జన్మదిన కేకును కట్ చేసి అక్కడికి విచ్చేసిన అభిమానగణానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు సారధ్యంలో ఆ పార్టీ నాయకులు శ్రేణులు అభిమాన కార్యకర్తల తో కలిసి పళ్ళు పాలు, రొట్టెలు సహా వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్య నారాయణ,ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, నాయకులు కంబాల సందీప్, ఎంపీటీసీ పులగల రాఘవ, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుమల రాజు నరసింహరాజు, పార్టీ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు సహా వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల సభ్యులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రాష్ట్ర పంచాయితీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న మండలంలోని న్యాయం పూడి సర్పంచి రెడ్డి వరహాలు, డిపిఓ శిరీష రాణి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, కార్యదర్శనరసింహరాజులను అభినందించిన దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)

# అరకలోయలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



అరకులోయ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో శనివారం అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే అరకులోయలో వైసిపి పార్టీ కార్యాలయం ను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు, విశాఖ జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు రేగం చాణక్య తదితరులు ప్రారంభించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ముందుగా స్థానిక స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. అక్కడి నుండి అరకు ఏరియా ఆసుపత్రికి చేరుకొని అక్కడ రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జగనన్న అడుగుజాడల్లో నడుచుకొని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గిరిజన సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు, జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు మాజీ శాసనసభ్యులు కే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోరే నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కమిడి అశోక్, రంజపల్లి ఉషారాణి, కిల్లో రామన్న, పాంగి చిన్నారావు, పెట్టెలి సుష్మిత, శుక్ర, రాజా రమేష్, గెద్దం నర్సింగరావు, దురియా ఆనంద్, రామ్మూర్తి, రాధిక, విజయ్, నర్సింగ్, గాసి, కిరణ్, నాయుడు, శివ, నగేష్, నియోజకవర్గంకు సంబంధించిన పలువురు జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులు

చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త



చింతపల్లి మండల కేంద్రంలో శనివారం స్థానిక ఎంపీపీ కోరారు అనూష దేవి, జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేకు కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేకును కట్ చేసి ఒకరికొకరు ఆప్యాయంగా తినిపించుకున్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఎంపీపీ జడ్పిటిసి సభ్యులు మాట్లాడుతూ విద్యకు వైద్యానికి పెద్దపీట వేస్తూ, మాట తప్పడు మడమ తిప్పడు అనేది చెప్పిన ధైర్య సాలి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కరోనాసమయంలో ఆ మహమ్మారిని ఎదుర్కోవడంలో దేశంలో రెండవ స్థానంలో ఏపీని నిలిపిన సమర్థత గల వ్యక్తి అని ఆయన కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రజలను సంక్షేమ బాటలో నడిపించి రైతులను నిజమైన అన్నదాతలుగా నిలబెట్టి చేతల్లో చూపించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే జననేత జగనన్న మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ దురియా పుష్పలత, వైసిపి మండల అధ్యక్షుడు మోరి రవి, వైస్ ఎంపీపీ శారద, వెంగళరావు, ఎంపీటీసీ సభ్యులు ధారలక్ష్మి, జయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు నాజరుల్లా, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారావు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

డుంబ్రిగుడ రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రెవెన్యూ సదస్సులో ఆర్ఎస్ డిప్యూటీ తహశీల్దార్ నాని బాబు అన్నారు. ఈ మేరకు శనివారం సొవ్వా పంచాయితీలో సాగిరేవుల, కమల బంధ్,గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి అందించిన సందేశాన్ని ప్రజలకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తాసిల్దార్ ముజిబ్ చదివి వినిపించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను స్థానిక సర్పంచ్తో పాటు సంబంధిత అధికారులు స్వీకరించారు. ఆదేవిధంగా ఆర్ఎస్ డిప్యూటీ తహశీల్దార్ నాని బాబు మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకు 33 రోజులపాటు ఆయా పంచాయతీల గ్రామాలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సుల్లో వచ్చిన ఆర్జీలను 45 రోజుల్లో పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. ఈ సదస్సులో అర్జీలు స్వీకరించడం సంతోషకరమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ యొక్క అవకాశాన్ని భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి, మండల సర్వేయర్ సద్దు, వీఆర్వో శెట్టి రవి,పంచాయతీ సర్వేయర్ సంజీత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 2020 కోవిడ్ కేర్ సెంటర్ భోజనాలు బిల్లులు చెల్లించండి మహాప్రభో..

పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



2020 –కోవిడ్ కేర్ సెంటర్ కుమ్మరిపుట్ పాడేరు వైటీసి కరోనా కోవిడ్ సోకిన వారికి చికిత్స పొందిన వారికి భోజనాలు బిల్లులు చెల్లించడని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్కి వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేసినట్టు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక శనివారం పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బి.జె.పి వారధి కార్యక్రమం విజయవాడ, సీతానమ్మపురం, బి.జె.పి రాష్ట్ర కార్యాలయం లో శుక్రవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ని కలిసి పాడేరు ఐటీడీఏ యూత్ ట్రైనిం గ్ సెంటర్, కుమ్మరిపుట్టు వద్ద కోవిడ్ కేర్ సెంటర్లో (ప్రస్తుత జిల్లా కలెక్టర్) చికిత్స పొందిన రోగులకు అందించిన పౌష్టికాహారం, భోజనాల బిల్లు బకాయిలు మంజూరు కోరకు మంత్రికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మేము తేది.15.06.2020 నుండి మొదటి దశలో అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఐటీడీఏ యూత్ ట్రైనింగ్ కుమ్మరిపుట్టు, పాడేరు నందు కోవిడ్ కేర్ సెంటర్లో తమ సంస్థ చైతన్య చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చికిత్స పొందిన రోగులకు అందించిన పౌష్టికాహారం, భోజనాలు అందించియున్నా మని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి అనుమతితో సదరు కోవిడ్ రోగులకు మెనూ ప్రకారంగా భోజనాలను పెడతామన్నారు. సదరు భోజనాల కు సంబంధించిన బిల్లు సొమ్ము మొత్తం రూ.4,44,400 (అక్షరములా నాలుగు లక్షల నలభై నాలుగు వేల నాలుగువందల రూపాయలు మాత్రమే) ఇప్పటి వరకు మంజూరు కాలేదు. ఈ బిల్లు విషయమై పాడేరు ఐ.టి.డి.ఎ స్పందన కార్య క్రమంలో తేది.04.03. 2022సం.లో ఫిర్యాదు చేయగా సదరు బిల్లు విశాఖపట్నం జిల్లా కలెక్టర్కి పంపం చామని ఆ బిల్లు సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా మీరు ఖాతాకు జమ అవుతుందని స్పందన ఎండార్స్మెంట్ ద్వారా తెలిపారు. కానీ ఇప్పటి వరకూ ఎటువంటి సొమ్ము మా ఖాతాల్లో జమకాలేదు. కావున తమరు దయవుంచి పెండింగ్లో ఉన్న బిల్లును మంజూరు అయకోవాలని మంత్రిని కోరామని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక తెలిపారు.

# ఘనంగా మాజీ సీఎం వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలు

పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగన్ జన్మదినం సందర్భంగా పాడేరు మండలం కుజ్జలి పంచాయితీ ఐన్నల గ్రామంలో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామస్తులతో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జగన్కు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులు మీదుగా 156 కుటుంబాలకు రగ్గులు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు నాడు పురస్కరించుకొని ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా మన ఎమ్మెల్యే మా ఊరు అనే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలతో సంతోషాన్ని కలిగించి ఈరోజు వరకు జగన్ అన్న పాడేరు నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నప్పటి నుంచి ఈరోజు వరకు వైసీపీ జెండా పాడేరు నియోజకవర్గంలో ఎగెరెస్తున్నం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు కాలంలో వారు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు మోసం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వారి సమస్యలు పరిష్కార దిశగా మన ఎమ్మెల్యే మా ఊరు అనే కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, స్థానిక సర్పంచ్ గబ్బడ చిట్టిబాబు, స్థానిక ఎంపీటీసీ కుంతూరు నరసింహ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొరా, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుసా పార్వతమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూరిబాబు, మండలంలో వివిధ పంచాయితీల్లో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్



రంపచోడవరం డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.4.90,695 లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ వారి కార్యాలయంలో అందుబాటులో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. వీరిలో కె.నాగేంద్ర బాబు రూ.93,934 ఎటపాక, చంద్ర పుల్లమ్మ రూ.1,25.000 టి.పి.వీడు, తోటపల్లి వై.జయమ్మ రూ.1,52,806లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి మోహన్, కిలారి వెంకటేశ్వరరావు టిడిపి జిల్లా నాయకులు, పార్టీ చలపతిరావు సీనియర్ నాయకులు, గణజాల తాతారావు రాజవొమ్మంగి మండలం మాజీ సొసైటీ చైర్మన్, వై.నిరంజనీ దేవి మాజీ సర్పంచ్, వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్లు పాల్గొన్నారు.

# రెండు అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి..

రంపచోడవరం, డిసెంబరు 21, ప్రభాతవార్త



రంపచోడవరం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు పరిధిలో నూతనంగా పి.ఎం.జన్ మన్ పథకంలో చెరువుపాలెం, పెదపాడు గ్రామాలకు మంజూరైన అంగన్వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులకు ఈనెల 31 తేదీ లోపు దరఖాస్తులను ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు రంపచోడవరం కార్యాలయానికి అందించాలని సి.డి.పి.ఓ డి.సంధ్యరాణి తెలియజేస్తున్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణులై, జులై ఒకటో తేదీ నాటికి 21సం. వయస్సు దాటి 35 సం.లోపు ఉండాలన్నారు. స్థానిక స్థిర నివాసము కలిగిన వివాహిత స్త్రీ అయి ఉండి, దరఖాస్తు నందు నిర్వహించబడిన ప్రదేశంలో మండల రెవెన్యూ అధికారిచే నివాస ధ్రువీకరణ పొందాలన్నారు. విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, కుల ధ్రువపత్రం, రేషన్ కార్డు, అన్ని జిరాక్స్ కాపీలు గెజిటెడ్ ఆఫీసర్ వారిచే అటస్టేడ్ చేయించి ఒక సెట్టు, ఒక ఫోటో, ఐదు రూపాయల పోస్టల్ కవరును కార్యాలయమునకు సమర్పించాలన్నారు. మరింత సమాచారం కొరకు రంపచోడవరం ఐ.సి.డి.ఎస్ కార్యాలయమునకు వచ్చి సంప్రదించవచ్చునని అన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం పుట్టినరోజు సందర్భంగా రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ అద్వర్యంలో పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామ కృష్ణ, జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేశారన్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు, రొట్టు అందజేశారు ఈ కార్యక్రమంలో నాగులపల్లి కుశరాజు, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఎంపీటీసీ కనిగిరి గంగదుర్గ, సర్పంచ్ మిరియాల సత్యవతి, పంచాయితీ పార్టీ ఇన్చార్జ్ కనిగిరి దుర్గాప్రసాద్, చీడిపల్లి శాంతికుమారి, ముప్పన సురేష్, కె.పరంజ్యోతిరాజు, మంతెన ముసలయ్య, కనిగిరి వీరబాబు, ఏ.సత్తి బాబు, వి.లక్ష్మి, ఇ. రాణిమహేశ్వరి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. జడ్డంగి పి.హెచ్.సిలో రోగుల కు మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



గూడెంకొత్తవీధి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఎ.లక్ష్మీదేవి ప్రకటనలో తెలిపారు. మండలంలో అరటిచెట్లవీధి, డి.కొత్తూరు, బొర్రమామిడి, పిల్లిగొంది, ఈతలబందా, కొత్తపల్లి, తీములగుంట, నూతులు/ మాలిగూడ, టంగులగొంది సెంటర్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన ఎస్టి మహిళ అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి, స్థిరనివాసం కలిగి 21 నుండి 35సం.ల లోపు వయసు కలిగిన వారి దగ్గర దరఖాస్తులు స్వీకరించబడతాయని దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేటి నుండి జనవరి ఏడవ తారీఖు వరకు గడువు ఉందని ఆమె తెలిపారు. దరఖాస్తులను మండల కేంద్రంలో గల ఐసిడిఎస్ కార్యాలయంలో అందించాలన్నారు.

# 5న హైందవ శంఖారావం విజయవంతం చేయండి..

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి భారీగా ఎస్సీ ఎస్టీలు జనవరి 5న గన్నవరం విమానా శ్రయం వద్ద జరిగే హైందవ శంఖారావం లో పాల్గొనాలని ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు కొంగర బాబ్జీ దొర కోరుతున్నారు. శని వారం జడ్డంగిలో జరిగిన సమావేశం లో బాబ్జి దొర మాట్లాడుతూ దేవాలయాల్లో, దేవాదాయ ధర్మాదాయ శాఖల్లో పని చేసే అన్యమత ఉద్యోగులను తొలగించాలన్నారు. దేవాలయాల పరిసరాల్లో దుకాణాలు అన్నీ హిందువులకు మాత్రమే కేటాయించాలని, దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మప్రచారం, సేవలకు మాత్రమే ఉపయోగించాలని వెల్లడించారు. దేవాలయ ట్రస్ట్ బోర్డులో రాజకీయ పార్టీలతో ప్రమేయం ఉండరాదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో కూడా హిందువులు మాత్రమే ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గరికి ముక్కు సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి గొటుకుల జాషువా, బాల ప్రత్యేంగిర వజ్ర వారాహి పీఠాదిపతి యోగిని పద్మజ, పటాకుల కుటుంబరావు, పల్లి వెంకటరమణ, బుజ్జి పాల్గొన్నారు.

# ఐక్య క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష దేవి



రంపచోడవరం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గ దైవజనులు నిర్వహించిన గ్రాండ్ ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష విజయ భాస్కర్ దంపతులు పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి రంపచోడవరంలో లూథరన్ చర్చి ప్రాంగణంలో నియోజకవర్గం దైవజనులు నిర్వహించిన గ్రాండ్ ఐక్య క్రిస్మస్ వేడుకలకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ ఐక్య క్రిస్మస్కి బైబిల్ ప్రొఫెసర్, వాక్యోపదేశకులుగా రెవ డా. కొడాలి విజయ్ వహించారు. గ్రాండ్ ఐక్య క్రిస్మస్ వేడుకల్లో రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని దైవజనులందరూ రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులని క్రిస్మస్ వేడుక సన్నిధిలో వారు చేస్తున్న సేవలకు గానూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే శిరీష విజయ భాస్కర్ దంపతులు క్రిస్మస్ కేక్ని కట్ చేసి అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్కు డీఎఫ్ఓ ఘన స్వాగతం

పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అనంతగిరి మండలం బల్ల గరువులో పర్యటనకు వచ్చిన సందర్భంగా పాడేరు డీఎఫ్ఓ సందీప్ రెడ్డి పవన్ కళ్యాణ్కు పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఉన్న అం శాలను అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్కు వివరించారు. అటవీశాఖ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులను కలిసిన వి.ఆర్.పురం నేతలు



వి.ఆర్.పురం, డిశంబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులను వి.ఆర్.పురం మండల తెలుగు దేశం పార్టీ నాయకులు పెందుర్తి సుదర్శన్ (సుధ), వీర్ల.శ్రీనివాస్ రావు, సిపిఎం నాయకులు పొడిఎం శ్రీరాం మూర్తులు కలిశారు. శనివారం చింతూరు ఐటిడిఎలో జరిగిన గిరిజన కార్పొరేషన్ ట్రైకార్ సమీక్షా, సమావేశానికి చైర్మెన్ బొరగం హాజరయ్యారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని వి.ఆర్.పురం నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. వారు పుష్పగుచ్చం అందించి, దుశ్యాలువాతో సత్కరించారు.




# డోలి రహితం లక్ష్యంగా పనిచేస్తాం..

అనంతగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో డోలి మోతలు అనేవి లేకుండా ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్య మంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీనాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. శనివారం అనంతగిరి మండలం పెనుకోట గ్రామపంచాయతీ బల్లగరువు గ్రామంలో పర్యటించి రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం గిరిజన గ్రామాలని పీఎం జన్ మాన్ కార్యక్రమం ద్వారా వందమంది కంటే ఎక్కువ జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. 70 సంవత్సరాల గత ప్రభుత్వాల పాలనలో ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో మాట్లాడి రోడ్డు వేయుటకు 250 మంది జనాభా పరిమితి నిబంధనను సవరించి వందమంది జనాభాకు మార్చడం అయినదని తెలిపారు. ఈరోజు శంకుస్థాపన చేసిన 19 రోడ్డు పనులు పూర్తి అయితే 4500 మంది జనాభా ప్రయోజనం పొందుతారని తెలిపారు. రూ.2869 కోట్లతో దశలవారీగా ప్రతి గ్రామానికి నిర్మి స్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, తాగునీటి ఇబ్బందులు పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులలో మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తామని అందుకుగాను ఈ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా పండించే కాఫీ, సిరి ధాన్యాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని, టూరిజం అభివృద్ధి చేస్తామని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని తెలిపారు. రాష్ట్రం బాగు కోసం పనిచేయడం జరుగుతుందని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. గంజాయిని పూర్తిగా అరికట్టాలని, దానివల్ల యువతలో నేత ప్రవృత్తి పెరుగుతుందని, స్వచ్ఛ సంకల్పంతో యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజల కోరిక మేరకు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అడవి ప్రాంతంలో ఇండ్లు పట్టాలు మంజూరు చేయుటకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అదాలత్ ఏర్పాటు చేసి పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న దాని కంటే అదనపు నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. వందమంది కంటే తక్కువ జనాభా గల గ్రామాల్లో కూడా రోడ్లు వేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జీవో నెంబర్ 3 గూర్చి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అభివృద్ధికి తోడ్పడు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వేదిక వద్ద వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ను సందర్శించారు. మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా ఎస్పీ అమిత్ భర్దార్ ఐటీడీఏ పీఓ వి.అభిషేక్ జాయింట్ కలెక్టర్ డా.ఎం.జే అభిషేక్ గౌడ్ సబ్ కలెక్టర్ సౌర్యమాన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందుకూరుపేటలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు

దేవీపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవీపట్నం ఎంపీపీ కొంజం మురళి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ జరుపు కోవడం జరిగిందని ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుడి దయ ప్రజల ఆశీస్సులతో ఆయన మల్ల సీఎం అవ్వాలని కోరుకుంటున్నాను అని పేద ప్రజల బతుకులు బాగుపడా లంటే మళ్లీ ఆయన సీఎం అవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఈఎస్సార్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందుల బ్రహ్మాజీరావు వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ కట్ట సత్యనారాయణ కోమలి ప్రసాదు దేవర కన్నయ్య కట్టుమూరి శ్రీనివాస్ బండారు శివరామకృష్ణ పాక చిన్ని పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన జగనన్న జన్మదిన వేడుకలు



కొయ్యూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాదులో అరకు పార్లమెంటు మాజీ సభ్యురాలు గొడ్డేటి మాధవి, అలాగే భర్త నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా 500 మంది వివిధ జిల్లాల నుండి వచ్చిన తమ అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుసిరెడ్డి శివప్రసాద్ మాట్లాడుతూ... నిండు నూరేళ్లు జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు అలాగే ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిలబడి వారి కష్టాలను తీర్చేందుకు ముందుండాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో వివిధ జిల్లాల నుండి వచ్చిన శివప్రసాద్ అనుచరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..

పాడేరు,డిసెంబర్21,ప్రభాతవార్త



పాడేరుమండలం ముంచంగిపుట్టు గ్రామ పంచాయతీ రెవెన్యూ సదస్సు పాడేరు తహశీల్దార్ వి.త్రినాధ్ నాయుడు సారద్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు హాజరై ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ నాగరాజు పిలుపు నిచ్చారు. ఈ సదస్సులో సర్పంచ్ కిల్లో ఈశ్వరమ్మ, ఎంపీటిసి దూసురు సన్యాసరావు, వైస్ సర్పంచ్ జంగిడి సరోజ, గ్రామ పెద్దలు మాతె బొజ్జన్న, కిల్లో సత్యనారాయణ, ఆనంద్, ప్రసాద్, మాజీ సర్పంచ్ సీదిరి తౌడయ్య, గ్రామ రెవెన్యూ అధికార్లు నల్లన్న,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

# అనాధ ఆశ్రమంలో మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాడేరులో అనాధ ఆశ్రమం లో వైఎస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆశ్రమం పిల్లల సమక్షంలో కేక్ కట్ చేయించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అలాగే పిల్లలకు నిత్యావసర సరుకులు పాడేరు ఏజెన్సీలో చలి వాతావరణ ఉన్నందున కిందన పర్చుకునే నిమిత్తం చాపలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, టి.ఈశ్వర రావు గూడెపు సూర్య ప్రకాష్, టి.కుమార్, జిపి భరత్ కుమార్, కిల్లు శేఖర్ కుమార్బాబు, గబ లంగి శంకరావు, తిరుపతి సాంబమూర్తి పిట్ట నవీన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సులభ బోధనపై ఉపాధ్యాయులకు, అంగన్వాడీ కార్యకర్తలకు మూడురోజుల అవగాహన

పాడేరు,డిసెంబర్21, ప్రభాతవార్త



సస్టైనింగ్ అండ్రాస్ లెర్నింగ్ (ట్రాన్స్ఫర్మేషన్ కార్యక్రమంలో భాగంగా బోధనలో ఉపాధ్యాయులకు, అంగన్వాడీ కార్యకర్తలకు సన్నద్ధం చేసేందుకు పాడేరు విటిఆర్ స్కూల్ ఈ నెల 19వ తేదీ నుంచి మూడు రోజులపాటు ఉపాధ్యాయులకు ఐసిడిఎస్ సిడిపిఓలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ముగింపు వేడుకలు శనివారం సాయంత్రం జరిగాయి. ఈ కార్యక్రమానికి పాడేరు ఎంఈఓ -1 విశ్వప్రసాద్, ఎఎంఓ భాస్కరరావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ విశ్వప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆసక్తి ఉండే అంశాలను ఎంపిక చేసుకుని బోధన జరగాలన్నారు. మూడు రోజుల పాటు ఉపాధ్యాయులకువివిధ పనిముట్లు ఉపయోగించి సులభ బోధన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి, మాదక ద్రవ్యాల స్వస్తి పలికి..

పాడేరు,డిసెంబర్21,ప్రభాతవార్త



అంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవణ్ కళ్యాణ్ ప్రభుత్వ పథకాలు అమలులో భాగంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండలం, పిన కోట పంచాయతీ బర్లగూడ గ్రామంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాలిన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సంకల్పం పోస్టర్ను డీప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, కలెక్టర్, ఎస్పీ, జెసి,పీఓ సబ్ కలక్టర్, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ మాట్లాడుతూ గంజాయి అనే మహమ్మారి నేడు ఊరు వాడ విస్తరించి దాని, విస్తృత రూపాన్ని సమాజం మీద చూపిస్తుంది. యువత గంజాయి సేవించడానికి బానిసలై వారి, అమూల్యమైన జీవితాన్ని, ఆరోగ్యాన్ని కోల్పోతున్నారనీ అయన ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి సేవించిన వారిలో నేర ప్రవృత్తి పెరిగి సమాజం మీద చాలా చెడు ప్రభావం చూపిస్తుంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని కొందరు, అవసరానికి డబ్బులు వస్తాయన్న ఉద్దేశంతో ఇంకొందరు, గంజాయి వ్యాపారంలో భాగస్వాములై కటకటాలు పాలవుతున్నారు. గంజాయి వలన సమాజంపై పెరుగుతున్న దుష్ప్ర యోజనాలను తగ్గించడానికి, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం అయిన స్వచ్ఛ సంకల్పము ను అల్లూరి జిల్లా పోలీసులు ప్రారంభించారు. డ్రోన్ కెమెరాతో గంజాయి పంటను గుర్తించి దానిని ధ్వంసం చేయడం, గంజాయి సాగుకు బదులుగా వేరే పంటలు విత్తనాలను పంపిణీ, గిరిజన యువతకు స్వయం ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ కోర్సులో ట్రైనింగ్ ఇప్పించడం తర్వాత తగు ఉపాధి కల్పించడం, పాడేరు జిల్లా ఆసుపత్రిలో డీ ఆడిషన్ సెంటర్ని ఏర్పాటు చేసి గంజాయికి బానిసలైన వారికి సరైన వైద్యం అందించడం,అల్లూరి జిల్లా పోలీసులు తరుచుగా గ్రామాలలో పర్యటించి గంజాయి వలన కలిగే దుష్ప్రయోజనాలను ప్రజలందరికీ వివరించి, వాటికి దూరంగా వారందరిని ఉండేట్లు సరైన అవగాహనను కలిగించడం ప్రజలందరూ పోలీసు వారు కలిగిస్తున్న ప్రచారంపై అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలు సద్వినియోగ పరుచుకుని మాదకద్రవ్యాలకి దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, పీఓ అభిషేక్, ఎం.ఎల్.ఏ బండారు సత్యనారాయణమూర్తి, పంచ కర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్, డీఎస్ పి ప్రమోద్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పీసా కమిటీలు వీరే

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త



తంటికొండ పంచాయితీ గింజర్తి, తంటికొండ గ్రామాల్లో శనివారం సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అధ్యక్షతన ఎన్నికల అధికారి ఎల్.దేవమణి ఆధ్వర్యంలో పీసా కమిటీల ఎంపికల గ్రామసభలు జరిగాయి. గింజర్తి పీసాకమిటీ ఉపాధ్యక్షులుగా మిరియాల శ్రీనుబాబు, కార్యదర్శిగా యాట్ల సూర్యారెడ్డి, తంటికొండ ఉపాధ్యక్షులుగా ఈపూరి వెంకటరమణ, కార్యదర్శిగా దేశగిరి శివలను ఎన్నుకొన్నారు. మారేడుబాక, ఉర్లకులపాడు గ్రామాల్లో సర్పంచ్ తొంటా అదిరాజు అధ్యక్షతన పీసాకమిటీల ఎంపిక గ్రామసభలు జరిగాయి. మారేడుబాక గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా గోవింద నరసింహమూర్తి, కార్యదర్శిగా మంపా నరసింహవరప్రసాద్, ఉర్లకులపాడు గ్రామకమిటీ ఉపాధ్యక్షులుగా కోసూరి వీరబాబు, కార్యదర్శిగా కోసూరి అప్పలరాజులను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా అదిరాజు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, మాజీ సర్పంచ్ కోసూరి గంగ, మాజీ యంపీటీసీ గోవింద లక్ష్మి, చింతల కాసులమ్మ, వార్డు మెంబర్లు రాజబాబు, గూడెం మంగ, మంపా కాంతం, మేలిన అదిలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు. కిర్రాబు పంచాయితీ బోయపాడు, బొడ్డగొంది గ్రామాల్లో సర్పంచ్ బొర్రా ముత్యాలమ్మ అధ్యక్షతన ఎన్నికల అధికారి సీతారాం నాయక్ ఆధ్వర్యంలో పీసా కమిటీల ఎంపికలు జరిగాయి. బోయపాడు గ్రామ ఉపాధ్యక్షులుగా ముర్ల లోవరాజు, కార్యదర్శిగా మాకాడ జగపతిబాబు, బొడ్డగొంది గ్రామంలో ఉపాధ్యక్షులుగా ఆగూరి వెంకటరావు, కార్యదర్శిగా లోసుల రాజబాబులు ఎంపికయ్యారని సీతారాం నాయక్ అన్నారు.

## అరకులోయలో ఎమ్మెల్యే నూతన క్యాంప్ కార్యాలయం ప్రారంభం

అరకులోయ, డిసెంబర్ 21, ప్రభాతవార్త



అరకులోయలో శనివారం అరకు ఎమ్మెల్యే నూతన క్యాంప్ కార్యాలయం ఘనంగా ప్రారంభించారు. వైఎస్ఆర్సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా అరకులోయలో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు, విశాఖ జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు మాజీ శాసనసభ్యురాలు కే.భాగ్యలక్ష్మి, యువ నాయకుడు రేగం చాణిక్య వైసీపీ నాయకులు కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గిరిజనులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గిరి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పి నాయకులు కమిడి అశోక్, రంజపల్లి ఉషారాణి, కిలో రామన్న, నరసింహమూర్తి, పాంగి చిన్నారావు, దురియా ఆనంద్, రామ్మూర్తి, విజయ్, గెడ్డం నర్సింగరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## గడువులో భూసమస్యలు పరిష్కారమే లక్ష్యం..

కొయ్యూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను, భూ సమస్యలు నిర్ణీత గడువులోగా పరిష్కారం చేస్తామని తహసీల్దార్ ఎన్.ఎల్వి ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ వి.కుమార స్వామి అన్నారు. మండలంలోని రాజేంద్రపాలెం, నల్లగొండ పంచాయితీల సర్పంచ్లు కాకూరి లక్ష్మీ, జంపా రాజకుమారి అధ్యక్షతన శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రెండు పంచాయితీలకు చెందిన 9 గ్రామాల ప్రజల నుంచి 186 దరఖాస్తులు రాగా, వీటిలో మ్యుటేషన్-80, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకోసం-23, వెబ్ ల్యాండ్ -15, ఎఫ్ లైన్ -59, డి-ఫారం పట్టాల కోసం-5, ఎల్టీఆర్ కేసు పరిష్కారం కోసం ఒక ధరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ ప్రసాద్ వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన రైతులకు పట్టాలు ఇచ్చే విషయమై సర్వే చేసి అందిస్తామన్నారు. అలాగే ఇతర సమస్యలపై వచ్చిన వాటిని పరిశీలించి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చూసి వాటికి పరిష్కార మార్గం కల్పిస్తామన్నారు. మిగిలిన వాటిపై సమగ్ర సర్వే చేసి నిర్ణీత గడువులోగా పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ కుమారస్వామి, అర్బ రాజన్నదొర, సర్వేయర్ మూర్తి, ఎంపీటీసీ రత్నకుమారి, టీడీపీ నాయకులు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు ఘన స్వాగతం

అనంతగిరి,డిసెంబర్21, ప్రభాతవార్త



అనంతగిరి మండలం పినకోట పంచాయితీ బల్లగరువులో పర్యటించిన రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఎ పీఓ అభిషేక్, ఎస్పీ అమిత్ బర్దర్, డిఎస్పీ ప్రమోద్, జెసి అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్తో పాటు గిరిజనులు సంప్రదాయ పద్ధతిలో పవన్కు స్వాగతం పలికారు. అలాగే థింసా నృత్యం కళాకారులతో పవన్ కళ్యాణ్ థింసా నృత్యం చేస్తూ సందడి చేసారు. అలాగే తుడుం డప్పు కళాకారులతో మాట్లాడుతూ కొంత సేపు తుడుమ్ కొడుతూ అందర్నీ ఆకర్షించారు.

## జీకేవీధిలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

### పేదల మదిని దోచిన ముఖ్యమంత్రి జగన్ :ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రజల మన్ననలు పొంది ప్రజా శ్రామికుడిగా పేదల మదిని దోచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఎంపీపీ బోయిన కుమారి, మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వైకాపా శ్రేణులతో సంబరాలు జరిపారు. ముఖ్యమంత్రిగా గత ఐదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదన్నారు. ఆయన సారధ్యంలో పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ప్రజల కోసం పరితపించే శ్రామికుడిగా రాబోయే ఎన్నికలలో కాబోయే ముఖ్యమంత్రిగా ప్రజా పాలన అందించేందుకు దమ్మున్న నాయకుడిగా మళ్లీ తిరిగి వస్తాడన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ, వైసీపీ సీనియర్ నాయకులు, భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం





అరకులోయ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సేవ పథకం, విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగ శిక్షకురాలు మరియు కళాశాల ఎన్ఎస్ఎస్పి ఓ వైవిజయలక్ష్మి ఆద్వర్యంలో ఆమె సూచనల మేరకు అధ్యాపకులు విద్యార్థులు కలసి పద్మాసనం, వజ్రాసనంలో ఉండి ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ధ్యానం చేయడం ద్వారా ఎకాగ్రత, జ్ఞాపకశక్తి, మంచి ఆలోచన విధానం, ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం, సహనం, ఓర్పు అలవాటవుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ పి నాగబాబు 2024 యోగా థీమ్ అయిన అంతర్గత శాంతి ప్రపంచ సామరస్యం నేపథ్యంలో ధ్యానం అనేది ప్రపంచశాంతికి ఒక మూల సాధనంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు ఎల్ ఎస్ గణేష్, పి.సుందరి రాణి, బి.లచ్చన్న, ఎస్ రాజు, ఎస్ సోంబాబు, కె.దొన్ను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తీములబందలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



గూడెంకొత్తవీధి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో తీములబంద గ్రామంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదవారికి భరోసాగా నిలిచారన్నారు.పేదల మదిలో చిరస్థాయిగా నిలిచి ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి స్థానం సంపాదించారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు మరవలేనివని నూరేళ్ల ఆయుషుతో కాబోయే ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు అండగా ఉంటారన్నారు.వైసీపీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్, బాబి, కృప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్న సీఎం కావాలన్నదే తమ ఆకాంక్ష..



కొయ్యూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

2029 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయడమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి పార్టీని మరింత పటిష్టంగా చేసేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం మండలంలో కొండ గోకిరి పంచాయతీ గుజ్జుమానుపాకలు గ్రామంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలి నాయుడు ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ-వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమపథకాలుతో ప్రజలు మన్ననలు పొందారని నాయకులుగా ఇప్పటికీ తమకెంతో గుర్తింపునిస్తుందని గర్వపడుతు న్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ధైర్యం సాహసం, మానవత్వం, మాట తప్పకపోవడం పుష్కలంగా ఉన్న డైనమిక్ లీడర్ వైఎస్ జగన్ అని మేనిఫెస్టో భగవద్గీత ఖురాన్, బైబిల్ అని చెప్పి 98 శాతం అమలు చేసిన మగధీరుడు అని అన్నారు పిల్లలకు మనమిచ్చే ఆస్తి విద్య అని బలంగా నమ్మి మనబడి, నాడు నేడు, ఇంగ్లీష్ మీడియం సీబీఎస్సీ ఐబి టోల్ క్యాబ్లో డిజిటల్ క్లాసులు ప్రవేశపెట్టి 73 వేల కోట్లతో విద్యాసంస్థల చేసిన గొప్ప దార్శనికుడు వైఎస్ జగన్ అని అన్నారు ముఖ్యంగా వైద్యానికి పెద్ద పీట వేస్తూ 8480 కోట్లతో జగన్ ప్రభుత్వం చేపట్టిన కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలో 17 అని పేదలకు ఆదుకోవడానికి 2. 74 లక్షల కోట్లు ఇచ్చిన మానవతావాది జగన్మోహన్ రెడ్డి అన్నారు చంద్రబాబు నాయుడు హయామంలో ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు 34 వేలని అదే జగన్ పాలనలో వచ్చిన ప్రభుత్వ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు శాశ్వత ఉద్యోగాలు ఆరు లక్షల 48 వేల ఉద్యోగాలు, కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉందంటే జగన్మోహన్ రెడ్డి సమర్థతకు నిదర్శనమని వరుసగా రెండేళ్లు కరోనా రావడం వలన 70 వేల కోట్ల నష్టం వచ్చిన కూడా రాష్ట్రాన్ని తక్కువ అప్పుతో అభివృద్ధిలో పరిగెత్తించారని అన్నారు. గత ప్రభుత్వంలో విద్య వైద్యం వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రజలను సంక్షేమ బాటలో మహిళలను సాధికారత దిశగా నడిపించి రైతన్నలకు నిజమైన అన్నదాతలుగా నిలబెట్టి గ్రామ స్వరాజ్యాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గెలుపోవటంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే జననేత జగన్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గాడి నాగమణి, సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ డౌనూరు ఎంపీటీసీ బిడిజాన అప్పారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ జైతి రాజులమ్మ, బంగారంపేట సర్పంచ్ భవాని నియోజకవర్గ బూత్ కన్వీనర్, పేట్ల పోతురాజు, మాజీ సచివాలయ కన్వీనర్ సుధాకర్, వైసిపి పార్టీ నాయకులు రామ్మూర్తి, రమణ, మహిళా నాయకురాలు సావిత్రి, కోడా రాజబాబు, కాళ్ళ వనం బాబు ఏలూరు రామరాజు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు..



చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ అయినా చింతపల్లిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు వచ్చే వారం నుంచి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చింతపల్లి సీఐ ఎం వినోద్ బాబు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానంగా హనుమాన్ కూడలి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు రూట్ పరిశీలించామన్నారు. చింతపల్లిలో ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పిఆర్ రోడ్డుకు ఆనుకొని వాటికి అనుసంధానంగా అంతర్గత మార్గాలు ఉన్నాయ న్నారు. వారపు సంత రోజైన బుధవారం ప్రధాన మార్గాన్ని పూర్తిగా తమ పోలీసులు ఆధీనం లోకి తీసుకుంటారన్నారు. కేవలం ఆర్టీసీ బస్సులు అంబులెన్సులు వంటి అత్యవసర వాహనాలు ద్విచక్ర వాహనాలు మినహా మిగిలిన వాహనాలు అన్నింటిని పూర్తిగా దారిమళ్లిస్తామని అన్నారు. ప్రధాన మార్గం ద్వారా కాకుండా వాటిని పలు కూడలి ద్వారా గ్రామంలోకి అనుమతి ఇస్తామన్నారు. ప్రధానంగా సొంత రోజైన బుధవారం దుకాణాలు వేయకుండా పంచాయతీ మండల పరిషత్ రెవెన్యూ అధికారులతో మాట్లాడి వారికి ప్రత్యేకంగా స్థలాలను కేటాయిస్తామన్నారు. ప్రైవేట్ వాహనాలకు రోడ్డుకు ఇరువైపులా పలు ప్రాంతాల్లో పార్కింగ్లు కేటాయిస్తామన్నారు. పాదచారులు అత్యవసర వాహనదారులు ఇబ్బంది లేకుండా పోలీసుల గస్తీ నియమిస్తామన్నారు. ఇదే క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని అత్యధిక శబ్దంతో సైలెన్సర్ ఏర్పాటుచేసి వాహనాలు నడిపిన ముగ్గురిని ఎక్కించుకొని వేగంగా నడిపిన, శిరస్త్రాణం లేకపోయినా వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ఉన్న కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాలు ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి, తదుపరి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజలు వాహనచోదకులు పోలీసు విధులకు ఆటంక కలిగించకుండా తమకు సహకరించాలని సిఐ వినోద్ బాబు కోరారు.

## క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ వాడకంపై ట్రాక్టర్ యజమానులకు అవగాహన సదస్సు





చింతూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, యంత్రాల్లో మార్పులు, వాటిలో వాడే ఆయిల్స్ యొక్క పని తనంతో పాటు పనిచేసే గంటల పెంపుదలనేది నేటి ఆధునిక సాంకేతిక సాధించిన ప్రగతి. కానీ నేటికీ మారుమూల పల్లెలో ఉండే ట్రాక్టర్ యజమానిలు, ట్రాక్టర్ నిర్వహణలో ఉపయోగించే ఆయిలు ఇంకా పాతకాలంనాటి పద్ధతులను అవలంబించడం వల్ల నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి, దానిని దృష్టిలో పెట్టుకొని క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ కు చెందిన ప్రతినిధుల బృందం చింతూరులో శనివారం ట్రాక్టర్ యజమానులకు ఇంజన్ ఆయిల్ వాడకంపై అవగాహన సదస్సును నిర్వహించింది. ఆధునిక సాంకేతిక విధానం ప్రకారం గతంలో 350 గంటలకు ఇంజన్ ఆయిల్ మార్చాల్సిన రోజుల నుండి నేడు 1000 గంటలకు ఇంజన్ ఆయిల్ మార్చే పరిస్థితికి ఇంజన్ ఆయిల్ కంపెనీలు ఆయిల్ ఉత్పాదనను అభివృద్ధి చేసినట్టు వారు పేర్కొన్నారు. అందులో భాగంగానే క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ వాడకం 1000 గంటల వరకు ఇంజన్ ఆయిల్ మార్చే పని లేకుండా రైతులకు లాభదాయంగా ఉంటుందని వారు ఈ సందర్భంగా రైతులకు వివిధ రకాల ఆయిల్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యాస్ట్రాల్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ హరిప్రియ, టీం లీడర్ సతీష్, సురేంద్ర పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయానికి పాల్పడిన నలుగురు వ్యక్తులు అరెస్ట్

చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

కొయ్యూరు చింతపల్లి సరిహద్దు గ్రామాల్లో నాటు సారా విక్రయానికి సిద్ధం చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.కూర్మారావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ రాష్ట్ర టాస్క్ఫోర్స్, అనకాపల్లి ఏపీ ఎన్ఫోర్స్మెంట్ తో కలిసి కొయ్యూరు చింతపల్లి సరిహద్దు గ్రామాలైన లంబసింగి, పరదేశి పాకలు, కొత్త బంగారంపేట గ్రామాలలో శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులు 114 లీటర్ల నాటు సారాతో పట్టుబడ్డారన్నారు. సారాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్కి పంపించామన్నారు. గిరిజన గ్రామాల్లో నాటు సారా తయారీ విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు

కొయ్యూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం 'ఆర్ట్ అఫ్ లివింగ్' సంస్థ ఉపాధ్యాయుడు జలుమూరి వెంకట గిరిబాబు ఆధ్వర్యంలో మొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ మొదటి ధ్యాన దినోత్సవం తమ కళాశాలలో జరగడం సంతోషదాయకం అన్నారు. జువాలజీ లెక్చరర్ బి.కృష్ణ మాట్లాడుతూ యువత యోగా ధ్యానం వలన ఆరోగ్యంగా వుండవచ్చునన్నారు. ఆర్ట్ ఆఫ్ లివిం గ్ ఉపాధ్యాయుడు వెంకటగిరిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం యువతే ఎక్కువగా ఒత్తిడికి లోనవుతుందని, యోగా ధ్యానంతో మాత్రమే మానసికఒత్తిడిని జయించవచ్చునన్నారు. కావున యువత యోగా ధ్యానాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. విద్యార్థినులతో ధ్యానం చేయించారు. తమ కళాశాలలో కార్యక్రమం చేపట్టడం పట్ల విద్యార్థినిలు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ట్ అప్ లివింగ్ సభ్యులు డాక్టర్ హర్షిత, సాయిసంతోష్ కళాశాల లెక్చలర్స్ డా.మహాలక్ష్మి, మంగమ్మ, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో సైతం మంచినీటి బోర్లు

చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

చింతపల్లి మండలం కొండ వంచుల గ్రామంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీపీ కోరాబు అనూష దేవి, స్థానిక ఎంపీటీసీ సిగ్గే సత్తిబాబుతో కలిసి మంచినీటి బోరులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిషత్ నిధుల నుండి మండలంలో కొండువంచుల గ్రామంలో మంచినీటి ఎద్దడిని తీర్చడానికి రూ.2.70 లక్షలతో మంచినీటి బోరును వేయించడం వేయడం జరిగిందన్నారు. ఇంకను పూర్తి చేయవలసిన బోర్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని వారు తెలిపారు. జిల్లా పరిషత్ నిధులను ఇచ్చి దాహార్తిని తీర్చడానికి ఎంతగానో సహకరించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లేపల్లి సుభద్రకు వారు కృతజ్ఞతలు తెలిపారు.


వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ Bheemili 180 Sq.Yd VUDA Approved Plot for Sale in Sriya Gardens Layout. Contact: 8121629394, 8333029394. (Ro.No. 35490)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

RACPC-1 (05251), పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

### సెక్షన్ 13 (4) ప్రకారం స్వాధీనత ప్రకటన

(రూల్-8(1) ప్రకారం) (చర/ స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను/హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు చట్టములోని నిబంధనలు 8తో చదువుకోవల్సిన సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన **ఆస్తులపై దిగవ తెలిపిన తేదీలలో లాంఛనాత్మక స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంభందించిన ఏవిధమైన లావాదేవీలైనా క్రింద పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**SARFAESI** చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

**ఋణగ్రహీతలు & హామీదారుల పేర్లు & చిరునామా**

1 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : **శ్రీ సంతోష్ కుమార్ పాండా,** డి.నెం.8-589/1, విద్యా నగర్ కాలనీ, పాత సిబిఐ డౌన్, చిన వాల్తేరు, విశాఖపట్నం - 530017. **వేరొక చిరునామా: శ్రీ సంతోష్ కుమార్ పాండా,** జిఎఫ్-1, డి.నెం.9-11-23/2, అశోక ఎన్క్లేవ్, శివాజీపాలెం, విశాఖపట్నం - 530017. **శ్రీమతి పాండా జ్యోతి,** భర్త : శ్రీ సంతోష్ కుమార్ పాండా, డి.నెం.8-589/1, విద్యా నగర్ కాలనీ, పాత సిబిఐ డౌన్, చిన వాల్తేరు, విశాఖపట్నం - 530017. **వేరొక చిరునామా: శ్రీమతి పాండా జ్యోతి,** భర్త : శ్రీ సంతోష్ కుమార్ పాండా, జిఎఫ్-1, డి.నెం.9-11-23/2, అశోక ఎన్క్లేవ్, శివాజీపాలెం, విశాఖపట్నం - 530017. **(SBI HOME LOAN A/C No. 40192679253, SBI SURAKSHA LOAN A/c No. 40193142435)**

బి) బకాయిపడిన సొమ్ము : **తేది. 11-10-2024** నాటికి **రూ.31,61,997/-** (అక్షరాల ముప్పై ఒక్క లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.12-10-2024** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలుగునవి.

సి) డిమాండ్ నోటీసు తేది : **11-10-2024,** స్వాధీనత తేది : **18-12-2024**

డి) స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, శివాజీపాలెం ఏరియా వద్ద వాల్తేరు వార్డు టి.ఎస్.నెం. 47/2ఎ9ఎ (జివిఎమ్సి ఎండోర్స్మెంట్ నెం.ఇ ఆఫీస్ నెం.258756/2020, తేది.28.11.2020 ప్రకారం) లోని 300 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 27 చ॥గ॥లు లేదా 22.57 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "అశోక ఎన్క్లేవ్" అను పేరు గల భవనం క్రింది అంతస్తు నందు 750 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు బాల్కనీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో, అసెస్మెంట్ నెం.1086131891, డోర్ నెం.9-11-23/2తో గల నివాస యూనిట్ నెం. జిఎఫ్-1 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** రోడ్డు, **దక్షిణం:** జి. లక్ష్మణరావు మరియు జి. రామారావు గార్లకు చెందిన ఆస్తి, **పడమర :** వై. వేణుగోపాల్ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** జి. అప్పలరాజు గారికి చెందిన ఆస్తి. **క్రింది అంతస్తులోని నివాస యూనిట్ నెం.జిఎఫ్-1కు హద్దులు: తూర్పు :** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. జిఎఫ్-2.

2 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : **శ్రీ లాడి శివ కృష్ణ,** ఇ.నెం.21-174, స్వతంత్ర నగర్, పోతిన మల్లయ్యపాలెం, మధురవాడ, ఆంధ్రప్రదేశ్ - 530041. **వేరొక చిరునామా: శ్రీ లాడి శివకృష్ణ,** ది అడ్రస్ అపార్ట్మెంట్స్, బ్లాక్ నెం.ఎ, ఫ్లాట్ నెం.309, మిథిలాపురి కాలనీ, సినీపొలిస్ థియేటర్ దగ్గర, మధురవాడ, విశాఖపట్నం - 530041. **శ్రీమతి లాడి లక్ష్మి,** భర్త : శ్రీ రామారావు, ఇ.నెం.21-174, స్వతంత్ర నగర్, పోతిన మల్లయ్యపాలెం, మధురవాడ, ఆంధ్రప్రదేశ్ - 530041. **వేరొక చిరునామా: శ్రీమతి లాడి లక్ష్మి,** భర్త : శ్రీ రామారావు, ది అడ్రస్ అపార్ట్మెంట్స్, బ్లాక్ నెం.ఎ, ఫ్లాట్ నెం.309, మిథిలాపురి కాలనీ, సినీపొలిస్ థియేటర్ దగ్గర, మధురవాడ, విశాఖపట్నం - 530041. **(SBI HOME LOAN A/C NO-39106605646, SBI SURAKSHA LOAN A/C NO.39106613715).**

బి) బకాయిపడిన సొమ్ము : **తేది. 20-09-2024** నాటికి **రూ.48,69,371/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.21-09-2024** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలుగునవి.

సి) డిమాండ్ నోటీసు తేది : **20-09-2024,** స్వాధీనత తేది : **18-12-2024**

డి) స్థిరాస్తి వివరములు : షెడ్యూలు- ఎ: ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, జివిఎమ్సి, చిన్నగదిలి మండలం, మధురవాడ వద్ద ప్లాట్ నెం.5 లోని

| గ్రామం పేరు | భూమికి మొదట కేటాయించిన ఎస్.నెం.లు | కొత్త ఎస్.నెం.లు | విస్తీర్ణం |
|---|---|---|---|
| మధురవాడ | 355/1P | 355/1C | Ac.2.60 cts |
| మధురవాడ | 355/6P | 355/6C | Ac.3.10 cts |
| మధురవాడ | 355/7C (P) | 355/7C | Ac.1.80 cts |
| మధురవాడ | 355/8P | 355/8A | Ac.2.63 cts |
| మధురవాడ | 355/9P | 355/9A | Ac.4.62 cts |
| మధురవాడ | 355/10P | 355/10B | Ac.4.60 cts |
| | | మొత్తం | Ac.19.35 cts |

మొత్తం విస్తీర్ణం ఎ.19.35 సెంట్లు లేదా 93654 చ॥గ॥లు లోని ఎ.7.30 సెంట్లు లేదా 35332 చ॥గ॥లు లేదా 29542.10 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** అమ్మకందారుని మిగిలిన భూమి మరియు అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి, **పడమర :** అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి & 100 అ॥ల రోడ్డు, **ఉత్తరం :** అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి & 80 అ॥ల రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.11 (ఇండియా బుల్స్ స్థలం).

షెడ్యూలు-బి : పైన తెలిపిన విస్తీర్ణంలోని 52.34 చ॥గ॥లు లేదా 43.762 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల "ఆర్.జి. ది అడ్రస్" అను పేరు గల అపార్ట్మెంట్ "ఎ-బ్లాక్" లోని రెండవ అంతస్తు నందు 1675 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 70 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో నిర్మించిన ఫ్లాట్ నెం.309 ఈ దస్తావేజు ద్వారా తెలియజేయబడినది. **హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.307, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్.

తేది : 18-12-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం

# జగన్ జన్మదినం.. వైసీపీ నేతల జగడం..!




విజయనగరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి

వైసీపీ అధినేత జగన్ పుట్టిన రోజు వేడుకలు శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తమ అధినేత పుట్టిన రోజు సందర్భంగా ఆ యా నియోజకవర్గాల్లో ఆ పార్టీ నేతలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అయితే, "ఊరందరిదీ ఒక దారి ఉలిపిరి కట్టది మరోదారి" అనే చందంగా విజయనగరం వైసీపీ నాయకులు మాత్రం జగన్ పుట్టిన రోజు సందర్భంగా చేసిన సేవా కార్యక్రమాన్ని వినూత న్నంగా నిర్వహించారు. సాధారణంగా తమ అధినేతల పుట్టిన రోజును పురస్కరించుకుని ఆ యా పార్టీల నాయకులు పేదలకు చీరలో, దుప్పట్లో, రగ్గులో లేదా సమయం, సందర్భానుసారం ఏదో ఒకటి పంపిణీ చేస్తుంటారు. అలాగే, విజయనగర వైసీపీ నాయకులు కూడా శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. కానీ చేసిన విధానమే చర్చనీయాంశమైంది. వాళ్ళ తీరు పార్టీని అభాసుపాలు చేసింది. అప కీర్తిని తెచ్చిపెట్టింది. ఇది జరిగింది ఎక్కడో, ఇంకెక్కడో మరెక్కడో కాదు. సాక్షాత్తూ ఉత్తరాంధ్రా కల్పవల్లి, విజయనగరం ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సాక్షిగానే..అమ్మవారి సమక్షంలో సేవా కార్యక్రమం నిర్వహించాలని సదరు వైసీపీ నాయకులు అనుకోవడంలో ఎలాంటి తప్పూ లేదు. చెయ్యచ్చు కూడా. కానీ ఇక్కడ కూడా వైసీపీ నాయకులు రాద్ధాంతం చెయ్యడం, అమ్మవారి కోవెల అధికారులతో జగడానికి దిగడమే విమర్శలకు తావిచ్చింది. ఆక్షేపణలకు దారి తీసింది. సేవా కార్యక్రమానికి ముందు సదరు వైసీపీ నాయకులు జగన్‌తో పాటు కోలగట్ల వీరభద్రస్వామి ఫొటోలతో ఉన్న ఫ్లెక్సీని అమ్మవారి కోవెల ముందుండే ఫెన్సింగ్‌కి కట్టారు. దీనికి ఆలయ అధికారులు అభ్యంతరం చెప్పారు. ఫ్లెక్సీని తీసి మరో చోట కట్టుకోండని, సేవా కార్యక్రమం నిరభ్యంతరంగా చేసుకోండని సదరు వైసీపీ నాయకులకు చెప్పారు. సరిగ్గా ఇక్కడే గొడవ మొదలైంది. వైసీపీ నాయకులతో పాటు ఒకరిద్దరు కార్పొరేటర్లు ఆలయ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఫ్లెక్సీ ఉంటే తప్పేంటని, పార్టీ సింబల్ లేదు కదా అని వితండ వాదం మొదలు పెట్టారు. కొద్దిసేపు వాడీ వేడిగానే వాగ్వివాదం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్లెక్సీని అనుమతించబోమని, తీసేయాల్సిందేనని, లేకపోతే పోలీసులను పిలవాల్సి వస్తుందని ఆలయ

(బొంకుల దిబ్బ-బాతాఖానీ)

అధికారులు వైసీపీ నాయకులకు తెగేసి చెప్పారు. దీంతో వైసీపీ సీనియర్ ఒకరు తీవ్రంగా స్పందించారు. ఇప్పుడు తాము ఫెక్సీ తీసేస్తామని చెబుతూనే ముమ్ముందు ఎవరైనా ఇలా ఫెక్సీ కడితే తొక్క తీస్తాం...తాట తీస్తామంటూ తీవ్ర పదజాలంతో ఆలయ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. ఆ తర్వాత కొద్ది నిముషాలకే వైసీపీ నాయకులు ఆలయం ముందు ఫెన్సింగ్‌కి కట్టిన ఫెక్సీని తీసేసి చేతులతో పట్టుకున్నారు. అసలు సేవా కార ్యక్రమం నిర్వహించాలనుకుంటే ఇంత రభస చెయ్యాలా అనేది, అది కూడా అమ్మవారి సాక్షిగానే చెయ్యాలా అనేది, పార్టీ సింబల్ లేనంత మాత్రాన జగన్, స్వామి రాజకీయ నాయకులు కాకుండా పోతారా అనేది, ఈమాత్రం కూడా సదరు వైసీపీ నాయకులకు తెలియదా అనేది, ఫెక్సీ ఫెన్సింగ్‌కి కట్టడంలో తప్పు లేదనుకున్నప్పుడు తీసేయడం ఎందుకనేది మిలియన్ డాలర్ల ప్రశ్నలు...అంతే కాదు...సదరు వైసీపీ నాయకులు చేసిన సేవా కార్యక్రమం సంగతెలా ఉన్నా అమ్మ వారి కోవెల ముందు నుంచి వచ్చే వాళ్ళు, పోయే వాళ్ళు జరిగిన తతంగాన్నంతా కళ్ళారా చూసి "చింత




చచ్చినా...పులుపు చావలేదని" కామెంట్ చెయ్యడం మరో ఎత్తు...వెరసి, సదరు వైసీపీ నాయకులు ఒకటి చెయ్యాలనుకుని...మరొకటి చేశారనే నిష్టూరాన్ని, రాజకీయం చెయ్యాలనుకుంటే జగన్ పుట్టిన రోజు నాడే చెయ్యాలా అని, అది కూడా అమ్మవారి సాక్షిగానే చెయ్యాలా అని జనం నుంచి అప కీర్తిని మూట గట్టుకోవడం ఇంకో ఎత్తు...నిన్న గాక మొన్న సత్తిబాబు కొడుకు సందీప్ పుట్టిన రోజు నాడు కూడా బొత్స అభిమానులు సరిగ్గా అమ్మవారి కోవెల ముందే పేదలకు చీరలు పంపిణీ చేశారు. కానీ ఇంత రాద్ధాంతం జరగలేదు. చెయ్యలేదు...వాళ్ళు చెయ్యాలనుకున్న సేవా కార్యక్రమమేదో చేసుకుని వెళ్ళిపోయారు. మరి వాళ్ళలా ఉంటే, వీళ్ళిలా ఎందుకో అని కూడా చూసిన వాళ్ళంతా గుస గుసలాడుకున్నారు. కొసమెరుపు ఏంటంటే, అసలే కష్ట కాలంలో ఉంటే ఇలాంటి చేష్టలేంటని, ఇంత అవసరమా అని సాక్షాత్తూ వైసీపీకి చెందిన కొందరు నాయకులే కామెంట్ చెయ్యడం...!.

## ప్రజలందరూ నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

రామభద్రపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



మండలంలో తారాపురం గ్రామంలో సిఐ తిరుమలరావు ఆధ్వర్యంలో ఎస్.ఐ ప్రసాదరావు సమక్షంలో గ్రామస్తులకు అవేర్నెస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రహదారి భద్రతపై అవగాహన సైబర్ నేరాలు జరగకుండా చిన్న పిల్లలపై ఆత్యాచారాలు జరగకుండా రోడ్డుపై కాన్వాయ్ వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో తహశీల్దార్ కార్యాలయం



చీపురుపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఎడతెరిపి లేని వర్షాలు కారణంగా శిథిలావస్థకు చేరుకున్న చీపురుపల్లి తహశీల్దార్ కార్యాలయం ఈ క్షణాన కూలి పోయే ప్రమాదం ఉందని భయాందోనలో తహశీల్దార్‌తో పాటు మిగిలిన ఉద్యోగులు కూడా ప్రాణాలను అరచేత పట్టుకుని బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాలను చేస్తున్నారు. వర్షాలు కారణంగా ఎక్కడైనా ఇలు కూలిన భవనాలు కూలిన ఎటువంటి ప్రకృతి వైపరీత్యా ప్రమాదాలు జరిగిన అంచనాలు జరిపి ఉన్నత అధికారులకు నివేదికలు పంపాల్సిన చీపురుపల్లి కార్యాలయమే శిథిలావస్థకు చేరుకుని ఏ క్షణంలో కూలుతుందో తెలియక కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి పట్టణ ప్రదాన కేంద్రంలో బ్రిటీష్ కాలం నాటి పాత కోర్టు భవనానికి ఆనుకుని నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ప్రత్యేకించి తహశీల్దర్ కూర్చున్న చాంబర్ మొత్తం శ్లాబ్ పెచ్చులూడిపోయే కూలిపోవడానికి సిద్దంగా ఉండటంతో చాంబర్‌లో కూర్చొని విధు నిర్వహించడానికి తహశీల్దార్ సైతం భయాందోళన చెందు తున్నారు. నూతన భవన నిర్మాణం కోసం సుమారు 90 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు గతంలో పాలకులు అధికారులు ప్రకటించినప్పటికీ పనులు ప్రారంభించడం లేదంటూ పలువురు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం పాలకులైన శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయంపైన దృష్టి సారించి నూతన భవన నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## వరల్డ్‌లో మాజీ సీఎం జగన్ బర్తడే : మాజీ డిసిఎం

సాలూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రపంచమంతా జరుపుకుంటున్నారని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఎంతో ఉద్వేగంగా అన్నారు. శనివారం సీఎం జగన్ బర్తడే సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం ఇంటి వద్ద వైసిపి శ్రేణులతో పుట్టినరోజు వేడుకలు ఎంతో ఉత్సాహంతో జరిపారు. రాజన్నదొర కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అందించి ప్రపంచానికి ఆదర్శంగా సీఎం జగన్ నిలిచారని స్పష్టం చేశారు. వైసిపి నాయకులు అప్పలనాయుడు, రెడ్డి సురేష్, గిరి రఘు, డోల బాబ్జి దండి శ్రీను, పి.రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల హృదయాల్లో నిలిచిపోయారు వైస్.జగన్ : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో నిలిచి పోయారని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎస్.కోటలో మాజీ ఎమ్మెల్యే కడుబండి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముందుగా దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న ఉమ్మడి రాష్ట్ర దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరా ్పటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఒక ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్ అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ వి.వి.చినరామునాయుడు, మాజీ రాష్ట్ర కొప్పెల వెలమ సంఘం చైర్మన్ నెక్కలినాయుడుబాబు, మాజీ రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

దత్తిరాజేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త



దత్తిరాజేరు మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను దత్తిరాజేరు జెసిఎస్ కన్వీనర్ ఫణీంద్ర ఇంటి వద్ద పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గేదెల సింహాద్రప్పల నాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి, సర్పంచ్‌లు ఎంపిటిసిలు వైసిపి కార్యకర్తలు అభిమానులు కేక్‌కట్ చేసి జగన్మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవారికి ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందించేవారని పార్టీలకతీతంగా కులమతాలు అని తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని మాట తప్పని మడమ తిప్పని నాయకునిగా ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇచ్చిన హామీలు కన్నా అంతకంటే ఎక్కువ పథకాలు అమలు చేసిన గాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని గర్వంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒకటీ నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వం మీద ప్రజలు విసుగు చెంది వైసిఇ ప్రభుత్వం కావాని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షుడు కృష్ణార్జున, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## విఆర్ఎస్ కమిటీ ఏర్పాటు

మక్కువ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలో గల వెంగళరాయసాగర్ ఆయకట్టు సంఘం కమిటీ చైర్మన్‌గా మత్స గోదావరి ఎన్నికైనటు ఎన్నికల అధికారి మొహమ్మద్ నయాజుద్దీన్ తెలిపారు. స్థానిక మండ ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి మాట్లాడుతూ మొత్తం 10 ఆయకట్టు సంఘాలకు సంబందించి 120 మంది సభ్యులు ఎన్నుకోబడ్డారని ఎన్నుకోబడిన సభ్యులందరూ కమిటీ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన అన్నారు. అలాగే వైస్ చైర్మన్‌గా పెంట సత్యంకు ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ ్యక్షుడు గు ల వేణుగోపాలనాయుడు, వెంగళరాయ సాగర్ ఇరిగేషన్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దగెడ్డ జలాశయం కమిటీ చైర్మన్‌గా పార్వతి

పాచిపెంట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



పెద్దగెడ్డ జలాశయం కమిటీ చైర్మన్‌గా గుండ్రోతు పార్వతిని నీటి సంఘాల అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం సమావేశం భవనంలో నీటి సంఘాల ఎన్నికల అధికారి ఓ ప్రభాకర్ శనివారం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికలకు పెద్దగెడ్డ జలాశయం కమిటీ చైర్మన్ అభ్యర్థిగా గుండ్రోతు పార్వతి పేరును టి.సి అధ్యక్షురాలు యాసర్ల అప్పారావు ప్రతిపాదించగా మిగిలిన నలుగురు టిసి అధ్యక్షుడు బి.అశోక్, కుమార్ తేజ, ఎం.బలరాం, ఎం.జగ్గారావు సి.హెచ్ తవిటినాయుడులు బలపరిచారు. అలాగే వైస్ చైర్మన్‌గా యాసర్ల అప్పారావు పేరును టి.సి అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఎన్నికల అధికారి ఓ ప్రభాకరరావు ఆ మేరకు ఆమోదించి పైన ఉదహరించిన పేర్లను ప్రకటించి వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారి దృవపత్రాలు అందజేశారు. ఈ కార ్యక్రమంలో సర్పంచ్ జి.యుగంధర్, ఎంపిటిసి పి.ఉమామహేశ్వరరావు, సీనియర్ దేశంనాయకులు పూసర్ల నర్సింగరావు, సి.హెచ్.కనకరావు, వై.శివ, ఎం.బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరానికి నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



కురుపాం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రతి రైతు భూమికి సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం జియ్యమ్మవలస మండం రావాడ వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా పరజపాడు సాగునీటి సంఘం అధ్యక్షుడు మూడడ్ల సత్యంనాయుడు, వైస్ చైర్మన్‌గా చినమేరంగి నీటి సంఘం అధ్యక్షుడు ముంజేటి ప్రసాద్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ప్ర క్రియలో తుంబలి నీటి సంఘం అధ్యక్షుడు వావిలపల్లి రమణనాయుడు, కుదమ నీటి సంఘం అద ్యక్షుడు ఏగిరెడ్డి లక్ష్మునాయుడు, జియ్యమ్మవలస నీటి సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, గిరిజన నీటి సంఘం అధ్యక్షుడు మండల రామినాయుడు, ప్రాజెక్టు కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ కార క్రమానికి మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతిప్రాజెక్టు నియోజకవర్గంలో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సాగునీటి సంఘాల అధ్యక్షుడు తమవంతు సహకారం అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నిఓజకవర్గ జనసేన సమన్వయకర్త కద్రకే మల్లేశ్వరరావు, అరుకు పార్లమెంటు అధ్యక్షుడు దొంకాడ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు వారణాసి శివ, గురాన శ్రీరామ్మూర్తి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల,డిసెంబరు 21 ప్రభాతవార్త



మండలంలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థంలో శనివారం వైసిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు ఆద్వర్యం లో జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్‌ను బడ్డుకొండ చేతుల మీదుగా కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే శ్రీరామస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు,వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,లు పతివాడ సత్యనారాయణ,పార్టీ నాయకులు దంతులూరి జోగి జగన్నాధరాజు,రాంబార్కి రామారావు,లెంక గోవిందరావు,వాళ్లె అప్పలనాయుడు, కర్రోతు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వైసిపి జిల్లా కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు రామతీర్థం చేరుకుని జగన్‌పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### పార్టీ నాయకులకు బడ్డుకొండ పరామర్శ

మండల కేంద్రం నెల్లిమర్లలోని 9వ వార్డు కౌన్సిలర్ బూర సుజాత, సత్తిబాబు దంపతులను మాజీ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు శనివారం పరామర్శ చేశారు. సత్తిబాబు తండ్రి బూర సూరి రెండు రోజుల క్రితం మరణించిన నేపద్యంలో వారి ఇంటికి వెళ్లి సత్తిబాబు,సుజాత లతో మాట్లాడారు. అలాగే మండలంలోని దన్నానపేట పార్టీ నాయకుడు, ఎంపీటీసీ తర్లాడ దుర్గారావును కూడా ఆయన పరామర్శ చేశారు. దుర్గారావు తండ్రి శుక్రవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బడ్డుకొండ ఆ గ్రామానికి వెళ్లి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమాల్లో పార్టీ నాయకులు గదల సన్యాసినాయుడు,చికా ్కల సాంబశివరావు, పతివాడ సత్యనారాయణ,సారిక వైకుంఠంనాయుడు, రేగాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు

పార్వతీపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి రానున్న రెండేళ్ళలో మరింత బలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంత్రి శనివారం నాడు మన్యం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన ఆర్టీసీ డిపో ఆవరణలో నూతన బస్సులకు రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ కొత్తగా రెండు వేల విద్యుత్ వాహనాను ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకొచ్చి సంస్థను మరింత బలోపేం చేయనున్నట్లు చెప్పారు. వెనుకబడిన ప్రాంతమైన పార్వతీపురం మన్యం జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కనీస మౌలిక వసతులు లేకుండా జిల్లాలో పునర్వీభజన జరిగిందని తద్వారా జిల్లాలో గాని, నియోజకవర్గాల్లో గాని సరైన రోడ్లు, మౌళిక సదుపాయాలు లేవన్నారు. ఆర్టీసీ సంస్థ మనుగడకు ప్రయాణీకులు కార్మికులు రెండు కళ్లలాంటి వారని, దీనిని బలోపేతం చేసేందుకు కార్మికులు తోడ్పడాలని అన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సాప్ ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాకే తలమాణికంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆర్టీవో, ఎంవిఐఓలకు కొత్త భవనాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి పార్వతీపురం డిపో మేనేజర్ ఇఎస్‌కె.దుర్గ, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై రైతులతో మాట్లాడిన జెసి

బొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



ధాన్యం కొనుగోళ్లలో ఏమైనా సమస్యలున్నాయా అని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ రైతులను అడిగి తెలుసుకున్నారు. శనివారం ఆయన బొండపల్లి మండలంలో ఒంపిల్లి, వేంద్రం, రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. అంత సజావుగా సాగుతోందని బిల్లులు కూడా రెండు రోజుల్లోనే పడుతున్నాయని రైతులు తెలిపారు. అనంతరం కొరటంలో ఉన్న అన్నపూర్ణ రైస్ మిల్లును తనిఖీ చేసి మిల్లర్‌తో 20 వేల గోనె సంచులను బొండపల్లి మండలంలో రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిల్లర్లు వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకు గ్యారంటీలను సమర్పించాలని గోనె సంచులను అంజేయాలని ఆదేశించారు. జె.సి వెంట పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీనకుమారి, తహశీల్దార్ డోల్ రాజేశ్వరరావు, ఏడిఏ మహరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు ధ్యానం అనివార్యం




గరివిడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మానసిక ప్రశాంతతకు ధ్యానం అనివార్యమని స్థానిక బ్రహ్మ కుమారి హేమలత అన్నారు. మెడిటేషన్ ద్వారానే వత్తిళ్ల నుంచి బయటపడే అవకాశం ఉందని ఆమె పేర్కొనా న్నరు. అంతర్జాతీయ మెడిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జ ప్రసాద్ ఆధ్వర్యంలో మెడిటేషన్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హేమలత పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు, వత్తిళ్ల నుంచి బయట పడేందుకు ధ్యానం చేయాలని సూచించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి మెడిటేషన్ దోహదకారిగా నిలుస్తుందన్నారు. మనిషిలో మానవతా విలువలు పెంపొందించేందుకు వ్యర్థ ఆలోచనలు నిర్మూలనకు ధ్యాన మార్గమే అవసరమన్నారు. విద్యార్థులు మెడిటేషన్‌తో మెరుగైన ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత రైతులకు పలు సూచనలు : ఏఓ

లక్కవరపుకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని చందులూరు, మార్లపల్లి, ఎల్.కోట గ్రామాల్లో శనివారం పర్యటించి తుఫాన్ ప్రభావితమైన రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఏఓ స్వాతికుమారి తెలిపారు. తడిచిన పనలను కుప్పగా వేసినప్పుడు కళ్లు ఉప్పును పనలపై చల్లాలన్నారు. రైతాంగం అందరికీ పంటల బీమా కింద మినుములు, పెసలకు ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా తెలిపారని దానికి కావాల్సిన పత్రాలు రైతులు బ్యాంకు అకౌంట్ జెరాక్స్, ఆదార్ కార్డు జెరాక్స్, భూమి పాసుబుక్ జెరాక్స్ పంట వేసినట్లు దృవీకరణ పత్రాలు గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా తీసుకుని బ్యాంకు గాని, మీ సేవ కేంద్రానికి గాని కామన్ సర్వీస్ సెంబర్లు గాని వెళ్ళి నమోదు చేసుకోవాలని దీనికి ఆఖరు తేదీ డిసెంబర్ 31 తేదీ తెలిపారు. ఆయా గ్రామాల ఆర్‌బికె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, అపరాలు పంటలను పరిశీలించిన అధికారులు

గజపతినగరం,డిసెంబరు 21 ప్రభాతవార్త



మండలంలోని కొత్త శ్రీరంగరాజపురం,తుమ్మికాపల్లి,లోగిశ గ్రామాల్లో వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు శనివారం పర్యటించారు. ఈ వర్షాల వల్ల ముంపునకు గురైన మొక్కజొన్న, అపరాలు పంటలను ఎరిశీలించారు. ఈ సందర ్భంగా రైతులతో మాట్లాడారు. ఏదైనా పొలంలో ఉన్న నీటిని తీసివేసి బూస్టర్ డోస్‌గా యూరియా పొటాష్, టిల్ట్, మల్టీకే, అలాగే మొక్కజొన్నలో కలుపు మందులు అయిన సంప్ర, లాడిస్ మందును పిచికారీ చేసి పంటను కాపాడుకోవాలని సూచించారు.గ్రామాల్లో పర్యటించిన వారిలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కె.లక్ష్మణ్,శాస్త్రవేత్త ఎం.ఎం.శ్రీనివాసరావు, ఎడిఎ కె.మహారాజన్, జిల్లా వనరులకేంద్రం వ్యవసాయాధికారి గోవిందమ్మ, మండల వ్యవసాయాధికారి ధనలక్ష్మి , విఎఎ లు ప్రమీల, జ్యోత్స్న తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మ్యాథ మెటిక్స్

మక్కువ, డిసెంబర్ 21 ప్రభాతవార్త




ములక్కాయ వలస ఆదర్శ పాఠశాలలో శనివారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మ దినం సందర్భంగా ఆయనపై ఉపాధ్యాయులు కరుణాకర్, శ్రీనివాసరావు, సంతోషి, ప్రిన్సిపాల్ స్వర్ణలత ప్రసంగించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.



## పేరిపిలో కూలిన మిద్దె ఇల్లు

చీపురుపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా చీపురుపల్లి మండలం పేరిపి గ్రామంలో గడివీధికి చెందిన రెడ్డి తవుడు, రెడ్డి రమేష్‌ల మిద్దె ఇల్లు వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో కూలిపోయింది. కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. పేరిపి పెద్ద చెరువు ఆయకట్టు సంఘ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, గ్రామ మాజీ ఎంపిటిసి మోపాడ తేజేశ్వరరావు ఈ మేరకు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో తహశీల్దార్ ఎన్.రాజారావు విఆర్‌ఒలు పంపించి నివేదికను తయారు చేస్తున్నామన్నారు. వర్షాల కారణంగా మండలంలో ఇటువంటి గృహ సముదాయాలు దెబ్బతిన్న స్థానిక విఆర్‌ఒలకు తెలియజేయాలని ఈ సందర్భంగా తహశీల్దార్ కోరారు.

## నిరుపేద మహిళలకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ




కొత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్, మండల కీలకనేత కలమట రమేష్‌బాబు, బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావుల ఆధ్వర్యంలో శనివారం కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు పాతపట్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. అనంతరం ఆమె జగనన్న పుట్టిన రోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. తదుపరి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కొత్తూరు హరిజనవీధికి చెందిన పలువురు నిరుపేద మహిళలకు, వితంతువులకు దుప్పట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్, మండల కీలకనేత కలమట రమేష్‌బాబు, బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు పెదకోట సాధుబాబు, యర్లంకి ధర్మారావు, నాస బాలకృష్ణ, సీపాన అశోక్‌కుమార్‌తో పాటు వైకాపా నేతలు వడమ శ్రీనివాసరావు, తమ్మినాయుడు, రాజులునాయుడు, వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛంద రక్తదానం

సీతంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



సీతంపేట ఏరియా ఆసుపత్రిలో శనివారం ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రి ఆర్ఎంఒ డాక్టర్ డి.వి.శ్రీనివాసరావు స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ముందుకు వచ్చి 20 యూనిట్లు రక్తాన్ని స్వచ్ఛందంగా రక్తదానం చేయడం పట్ల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు విద్యార్థులకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేష్, డాక్టర్ అమృత, డాక్టర్ షన్ముఖి డాక్టర్ జోయిల్ మరియు ల్యాబ్ సిబ్బంది మురళీ, బాలాజీ, తులసి, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ కిట్లు పంపిణీ

కొత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మల పిలుపు మేరకు మండలంలోని మెట్టూరు బిట్ 1 వంశధార నిర్వాసిత పంచాయతీలో జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైకాపా వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ నాయకులు రౌతు సోమేశ్వరరావు, వార్డు సభ్యులు మరియు స్థానిక యువత, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందరికీ పంచిపెట్టారు. అనంతరం వైకాపా నేత యూత్‌కి క్రికెట్ కిట్లు అందజేశారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, రౌతు సోమేశ్వరరావు, వార్డు సభ్యులు, యువతతో పాటు నేరడి ఎంపీటీసీ ప్రతినిధి బోర లక్ష్మణరావు, నరసింహారెడ్డి, నీలకంఠాపురం పూర్ణస్వామి, ఎం.పాపారావు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు బిట్ వన్ జగనన్న అభిమానులు, మహిళలు హాజరయ్యారు.

## హత్యాయత్నం కుట్రకు పన్నిన కేసును చాకచక్యంగా ఛేదించిన జిల్లా పోలీసులు

### బీహార్ రాష్ట్ర గ్యాంగ్‌తో సహా ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసిన కాశీబుగ్గ పోలీసులు -నేరానికి కుట్ర పన్నేందుకు రాజకీయ విబేధాలు, ఆదిపత్య పోరే కారణం -ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్న చిన్నబడాం గ్రామ నివాసి బద్ద నాగరాజు అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కూర్మాపు ధర్మారావు మరియు అతని అనుచరులు పన్నిన హత్యాయత్నం విఫలమై పట్టుబడిన నిందితులపై కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కేసు వివరాలను శనివారం కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి వివరించారు. పైకేసును చాకచక్యంగా ఛేదించుటలో అదనపు ఎస్పీ కె.వి.రమణ కాశీబుగ్గ డీఎస్పీ ఎం.అప్పారావు, టెక్కలి డిఎస్పీ డిఎస్ఆర్‌విఎన్‌మూర్తిల పర్యవేక్షణలో క్రియాశీలకంగా వ్యవహరించి ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీకళాశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



శ్రీకాకుళం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో గల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స క్లబ్ అధ్యక్షులు జిల్లా యోగా కోఆర్డినేటర్ నటుకుల మోహన్, యోగా గురు కల్పన మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ ధ్యానం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని దీని వలన మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అంతేగాక ధ్యానం ప్రతి ఒక్కరికి జీవితంలో ఒక భాగం అవ్వాలని తద్వారా వారు మానసికంగా మరియు భౌతికంగా ఆరోగ్యంగా ఉండగలరని తెలిపారు. అనంతరం యోగా గురు కల్పన మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ వహించాలని యోగా ద్వారా విద్యార్థులకు మానసిక ప్రశాంతత మరియు ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం యువత పాశ్చాత్య భాషా ధోరణిని అవలంబించి చెడు అలవాట్లుకు బానిసవుతున్నారని తెలిపారు. యోగ అభ్యసిండం ద్వారా మంచి అభివృద్ధి సాధించగలరని తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నటుకుల మోహన్ మాట్లాడుతూ కాకినాడ శ్రీఆదిత్య అన్ని విషయాల్లో ముందుండడం అభినందనీయమని విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానాలను పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యోగా మాస్టర్ రమణమూర్తి విద్యార్థులకు వివిధ యోగాసనాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పిఒ ఎం.నాగభూషణ్ మరియు డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి మరియు వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఎంఎస్‌పల్లి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

కంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలం మఠం సరియాపల్లి సర్పంచ్ కొనపల సురేష్ చెక్‌పవర్‌ను ఉన్నతాధికారులు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు అందినట్లు ఈఓపిఆర్‌డి ఈశ్వరి అన్నారు. ఎంఎస్‌పల్లి పంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల్లో సురేష్ 21-25 సంవత్సరమునకు సంబంధించి అవకతవకలకు పాల్పడినట్లు గ్రామంలో కొంత మంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి గతంలో విచారణ చేపట్టారు. విచారణలో ఎం.బుక్ నిర్వహణ లోపం, స్టాక్ రికార్డులు బిల్లులు సరిగా చూపెట్టకపోవడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని చెక్‌పవర్ తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు.

## మడ్డువలస జలాశయ పరిధిలో తొలిసారి ఎన్నికలు

సంతకవిటి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



వంగర మండలం మడ్డువలస జలాశయపరిధిలో తొలిసారి ఎన్నికలు రాజాం తహశీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించడం జరిగింది. ప్రాజెక్టు జాతికి అంకితం చేసిన తర్వాత ఇవే మొదటి ఎన్నికలు కావడంతో రైతులు ఏ విధంగా జరుగుతాయని ఆసక్తికరంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా సంతకవిటి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన పున్నాన రామినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్‌చైర్మన్‌గా జీ.సిగడాం మండలానికి చెందిన బాలబొమ్మ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. 15 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. చాలా సంవత్సరాల తర్వాత మామిడిపల్లి గ్రామానికి ప్రాజెక్ట్ చైర్మన్‌గా పున్నాన రామినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో గ్రామస్తులంతా సంతోషాన్ని వ్యక్తపరిచారు. మాజీ తూర్పు కార్పోరేషన్ చైర్మన్ అభినందనలు తెలియజేశారు.

## జగన్ పుట్టినరోజు సందర్భంగా భోజన వితరణ



కంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతయ్య ఫౌండేషన్‌లోని అనాధ వృద్ధులకు, వికలాంగులకు, అనాధ బాలలకు శనివారం ఉదయం ఉపాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందించడమైంది. వృద్ధులు, బాలల సమక్షంలో కేక్ కట్ చేసి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకుడు జి.రమేష్, సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, నర్తు నరేంద్రయాదవ్, ఇచ్ఛాపురం వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, వైకాపా ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్ల దేవరాజు, బిసి సామాజిక కార్యకర్త దట్టి అజయ్, బాకి లక్ష్మీనారాయణ, జుత్తు కామేశ్వరరావు, కొరికాన లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## వినియోగదారున్ని మోసగిస్తే జైలుశిక్ష తప్పదు

ఆముదాలవలస, డిసెంబర్ 21 ప్రభాతవార్త



వస్తువుల సేవలోనూ లేదా వీటి సామర్థ్యం లోను గాని నాణ్యత ధరల్లోనైనా, ఏ వ్యాపారైనా వినియోగదారున్ని మోసగిస్తే జైలుశిక్ష తప్పదని, సీనియర్ జర్నలిస్ట్, న్యాయవాది మరియు మండల వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు టి.ధనుంజయరావు తెలిపారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా శనివారం పట్టణంలో గల లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన వినియోగదారుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1986లో ఏర్పాటైన వినియోగదారుల రక్షణ చట్టం, 2019లో సవరణ చేసి వినియోగదారులకు మరింత రక్షణ కల్పిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. వ్యాపారులు వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడితే ఈ చట్టం జరిమానాలు, జైలు శిక్షలు విధిగా విధిస్తుందని ఆయన పేర్కొన్నారు. వినియోగదారుల వివాదాలను పరిష్కరించే పరిపాలన వ్యవస్థగా ప్రక్షాళనం చేసి ఈ కొత్త చట్టాన్ని రూపొందించారని ఫోరం అధ్యక్షుడు ధనుంజయరావు వివరించారు. ఎవరైనా వ్యాపారులు మోసపూరిత ప్రకటనలు చేస్తే ఆరు నెలల జైలు, 20 లక్షల వరకు జరిమానాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈకామర్స్ వినియోగదారులకు ఈ చట్టం మరింత భద్రతను ఇస్తుందని ఆయన వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై నిర్వహించిన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి రామకృష్ణ మరియు ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## 23 పంచాయతీల్లో ప్రశాంతంగా పీసా ఎన్నికలు

సీతంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



సీతంపేట మండలంలో 23 పంచాయతీల పరిధిలో పీసా ఎన్నికలు శనివారం ప్రశాంతంగా నిర్వహించారు. మూడు గ్రామాల్లో ఎన్నికలు జరగగా మిగిలిన 20 గ్రామాల్లో ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడు, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగిందని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దిగువ చాపరాయి గూడ, దొండమానుగూడ, బుడగరాయి గ్రామసభల్లో ఎన్నికలు జరిగాయి. మిగతా గ్రామాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పెద్దగూడలో ఎన్నికలను ఐటీడీఏ డిప్యూటీ డీఈఓ పాలక నారాయుడు ఎన్నికైన వారికి పత్రాలను అందజేశారు. మిగిలిన పంచాయతీల్లో ఈ నెల 23, 27, 28, 30 తేదీల్లో ఎన్నికలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో లాభాల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అండగా ఉంటా...

### తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ విజయరమణి

వీరఘట్టం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

తాను అన్ని వేళలా రైతులకు అండగా ఉండి, వారి బాగోగుల కోసం అహర్నిశలు శ్రమిస్తానని నూతనంగా ఎన్నికైన తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొదిలాపు విజయరమణి అన్నారు. ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. తమ కుటుంబం రైతు కుటుంబం నుంచే వచ్చిందని, రైతుల కష్టనష్టాలు తనకు తెలిసినవేనని వారికి అండగా ఉండి వారి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా రైతుల పొలాలకు సకాలంలో సాగునీరు అందే విధంగా ముందస్తు ప్రణాళికలతో ముందుకు వెళ్తానని, అలాగే కాలువల ఆధునీకరణకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. శివారు భూముల వరకు సాగునీరు అందించే లక్ష్యంగా ఇప్పటి నుంచే ఇరిగేషన్ సిబ్బంది సహకారంతో కార్యాచరణతో ముందుకెళ్తానన్నారు. రైతులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలను కూటమి నాయకులు సహాయ సహకారాలతో పాటు తన భర్త పొదిలాపు కృష్ణమూర్తినాయుడు ఆశీర్వాదంతో ముందకు సాగుతానన్నారు. తనకు ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ చైర్మన్ పదవిని ఎంతో నమ్మకంతో తమ కుటుంబానికి కట్టబెట్టిన ప్రియతమ నాయకులు, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు ఎంతో రుణపడి ఉంటానని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయనని ఆమె అన్నారు. ఈ సందర్భంగా తనకు వెన్ను తట్టి సహకరించిన ప్రతి ఒక్క కూటమి నాయకులకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా 'సనపల'

ఆముదాలవలస, డిసెంబర్ 21 ప్రభాతవార్త



నారాయణపురం ఆనకట్ట కుడి, ఎడమల పంట కాలువల పరిధిలో నారాయణపురం ఆనకట్ట డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా సనపల ఢిల్లీశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగునీటి శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పొన్నాడ సుధాకర్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ఇరిగేషన్ కార్యాలయంలో శనివారం డిస్ట్రిబ్యూటరీ సంఘాల అధ్యక్షులతో ఎన్నికలు నిర్వహించగా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా ఢిల్లీశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపురం ప్రాజెక్ట్ కుడి, ఎడమ, కాలువల పరిధిలో ఐదు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు ఉన్నారు. ఈ ఐదుగురు పోటీ చేసేందుకు అర్హులైనప్పటికీ, సనపల ఢిల్లీశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 14న జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఢిల్లీశ్వరరావు కొర్లకోట హైలెవల్ సంఘం నుంచి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 16న జరిగిన కొర్లకోట డిస్ట్రిబ్యూటరీ సంఘానికి జరిగిన ఎన్నికల్లో ఢిల్లీశ్వరరావు (ఐదు సాగునీటి సంఘాలు) అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో నారాయణపురం ఆనకట్ట డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు అత్యంత సన్నిహితుడు కావడంతో పాటు మండల రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం, మండలంలో గుర్తింపు పొందడం, వార్డు మెంబర్ స్థాయి నుంచి నీటి సంఘ అధ్యక్షునిగా కొనసాగిన అనుభవం ఢిల్లీశ్వరరావుకు ఉంది. ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో ఆయకట్టు ఎక్కువగా ఉండడంతో ఢిల్లీశ్వరరావుకు అవకాశం దక్కిందని పార్టీ శ్రేణులు చెబుతన్నాయి. ఢిల్లీశ్వరరావు ప్రస్తుతం టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాను కొనసాగుతున్నారు. రాజకీయంగా తండ్రి బాటలోనే ఢిల్లీశ్వరరావు ప్రయాణిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. తల్లి అన్నపూర్ణమ్మ కొర్లకోట గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఈయన చైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నీటి సంఘాల అధ్యక్షులు హనుమంతు బాలకృష్ణ, దేశలంక వెంకటరమణారావు, పొట్నూరు కొండయ్య, గురుగుబెల్లి అప్పలనాయుడు, తమ్మినేని అమర్నాథ్, తమ్మినేని నాని, తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీశ్వరరావు మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు అభినందనలు తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో తూనికలు, కొలతలుపై అవగాహన

హిరమండలం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

తూనికలు, కొలతలపై శనివారం హిరమండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు శ్రీకాకుళం జిల్లా తూనికలు, కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్,శంకర విశ్వేశ్వరరావు అవగాహన పరిచారు. శనివారం వినియోగదారుల సంఘం జిల్లా సెక్రటరీ అందవరం వెంకట్ సురేష్ ఆధ్వర్యంలో వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా వినియోగదారులారా మోసపోకండి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కంట్రోలర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వస్తువులు వినియోగించే ప్రజలు అందరూ ప్రతి నిత్యం ఆన్‌లైన్‌లో ఖరీదైన వస్తువులతో పాటు నిత్యావసర వస్తువులు విరివిగా కొనుగోలు చేస్తున్నారని, లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మోసపోవడానికి ఎక్కువగా అవకాశం ఉందని అన్నారు. ఇన్‌స్పెక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ కొన్న ప్రతి వస్తువుకు బిల్లు అడగాలని తూకం గుండ్లు బరువు సక్రమంగా ఉందా లేదా చూసుకోవాలని, అలాగే కంప్యూటర్ కాటాలో కూడా తూనిక సక్రమంగా జరగడం లేదని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వినియోగదారుల జనరల్ సెక్రటరీ అందవరం వెంకట్‌సురేష్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో కూడా ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని మీరంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, ప్రజలు చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యత కూడా కలిగి ఉండాలని అప్పుడే సమాజంలో వినియోగదారులకు సరైన సేవలు అందేందుకు అవకాశం ఉందని వినియోగదారులు వస్తువులు కొనేటప్పుడు మోసపోతే వినియోగదారుల ఫోరంకు సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి, ఉపాధ్యాయినిలు, సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్ భార్గవి, విద్యార్థినిలు తదితరులు ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నౌపడలో పేదలకు దుప్పట్లు పంపిణీ

సంతబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని నౌపడలో నారిమణి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ చెన్నూరు దుర్గారావు బాబ్జి, లక్ష్మి దంపతులు ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది 225 మందికి దుప్పట్లు అందజేశారు. పేదలకు తన వంతు సాయం అందిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులకు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



శ్రీకాకుళం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఎచ్చెర్ల మండలం పొన్నాడలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ సర్పంచ్ నీలమప్పుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా భారీ కేక్‌కట్ చేయడం జరిగింది. పేదల పెన్నిధి, సంక్షేమ పథకాల రథసారధి, అందరి మన్ననలు పొందిన జననేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. అలాగే నిత్యం రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచన చేసే వారని అన్నారు. రానున్న రోజుల్లో మరలా జగనన్న ప్రభుత్వం పేదలకు అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొన్నాడ గ్రామ సర్పంచ్ నేతింటి యమున,గంగు ఎర్రన్నాయుడు, అల్లు రాజారావు, ఉనుకు కన్నప్పుడు, జి.కె.నాయుడు, గంగు రమణ, పొన్నాడ గ్రామ ప్రజలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అంతకు ముందు లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి లొద్దపుట్టిలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. లొద్దపుట్టిలో గల ప్రజా సంకల్పయాత్ర స్థూపం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా సాయిరాజ్, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, ఇచ్ఛాపురం జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కవిటి ఎంపీపీ కడియాల పద్మ, నర్తు నరేంద్రయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణమణి, వైఎస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, కడియాల ప్రకాష్, ఆర్.చిట్టిబాబు, ఆశి పురుషోత్తం, చల్ల దేవరాజు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్య, నర్తు ప్రేమ్‌కుమార్, కాళ్ల సత్యం, కాళ్ల మనోజ్, పాల్గొన్నారు.

## హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి అన్నారు. భారతరాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఖండించారు. దళితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడం సరి కాదని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రక్రియ సరికాదని అన్నారు.



## తూర్పు కాపు డైరెక్టర్‌గా టంకాల దుర్గారావు

సీతంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

తూర్పు కాపు డైరెక్టర్‌గా టంకాల దుర్గారావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. గత 30 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రియాశీలక నాయకుడిగా తమ సేవలను అందజేస్తున్నారు. దీని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాలకొండ నియోజకవర్గం ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో పాలకొండ మండల నీటి సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో పాటు తూర్పుకాపు డైరెక్టర్‌గా నియమించడం పట్ల పలువురు అభినందించారు. తనకు పార్టీ గుర్తించి ఈ పదవి కట్టబెట్టడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు కార్యకర్తలకు దుర్గారావు హృదయపూర్వకంగా అభినందించారు.

## మా దైవం జగనన్న : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మా దైవం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం హిరమండలంలోని ప్రేమసాయి వృద్ధాశ్రమంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జజెసిఎస్ మండల కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, మాజీ జెడ్పీటీసీ లోలుగు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపల్ల చిన్నారావు, సర్పంచ్ డి.సుందరమ్మ, పోలయ్య, వి.బాలరాజు, నక్క ఆనంద్, పొట్నూరు సింహాచలం, రెడ్డి జగదీష్, కె.బాలకృష్ణ, గొర్లె మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



కొత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలం ఓండ్రుజోల గ్రామ పంచాయతీ కేంద్రంలో కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ వైఎస్సార్ సీపీ నేత చింతాడ సూర్యనారాయణ నేతృత్వంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చింతాడ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి ఆయన వివరించారు. అలాగే నిత్యం రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచన చేసేవారని అన్నారు. అనంతరం జగనన్న పుట్టినరోజు సందర్భంగా కేక్‌ను కట్ చేసి కార్యక్రమానికి హాజరైన వారందరికీ మిఠాయి పంచిపెట్టారు. కార్యక్రమంలో కొత్తూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఓండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, వరాహాలింగం తదితరులతో పాటు వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామును ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

రణస్థలం, డిసెంబరు 21ప్రభాతవార్త



నూతనంగా రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన రణస్థలం మండలం, జె.ఆర్.పురం పంచాయతీ వెంకటేశ్వరకాలనీకి చెందిన గురజాపు రామును శనివారం మంగళగిరిలోని రాష్ట్ర తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టతను పెంచేలా పని చేయాలని సూచించారు. అనంతరం రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ రాము మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి రజకుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. డైరెక్టర్లు కారాటి చందు, రామకృష్ణ, రామారావు, సురేష్, డాక్టర్ పృథ్వీలత పాల్గొన్నారు.

22 -12pg 9 cheli.qxd:22 -12pg 9 cheli.qxd 1/1/02 7:23 AM Page 1



# ఎయిర్ ఫ్రయర్ మంచిదే!



బయట కాలుష్య తీవ్రత గురించీ, దానితో వచ్చే అనారోగ్య సమస్యల గురించి తెలుసు. మరి ఇంట్లోని కాలుష్యం మాటేంటి... అంటే ఇంటి కాలుష్యం పెరగడానికి ప్రధాన కారకాలు,

మన వంటింట్లోంచి వెలువడే హానికారక వాయువులేనట. అందులోనూ మనం వండే పద్ధతులు కూడా ఇంటి కాలుష్యాన్ని పెంచుతున్నాయని అంటోంది యూకేకి చెందిన బర్మింగ్‌హామ్ యూనివర్సిటీ అధ్యయనం. నూనెలో ఎర్రగా వేయించిన వేపుళ్లు తింటే, అవి మన ఆరోగ్యానికి హానిచేస్తాయని తెలుసు. కేవలం ఆ వంటకాలు మాత్రమే కాదు, వాటి నుంచి వెలువడే ఓసీ(వొలటైల్ కాంపౌండ్స్) కూడా మన ఆరోగ్యానికి హానిచేస్తాయట. ఈ వీఓసీ కణాల క్యాన్సర్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు రావడానికి కారణం. అలాగని వంట వండు కోకుండా ఉండలేం కదా అంటారా... అదీ నిజమే! అన్నిటికీ డీప్ ఫ్రై చేయకపోవడమే మంచిదట. ఒక వేళ చేయక తప్పదంటే, గ్యాస్ స్టవ్ అవెన్ల కన్నా ఎయిర్ ఫ్రయర్ లో మేలని ఈ అధ్యయనం చెబుతోంది. గ్యాస్, అవెన్‌లతో తాజా ఎయిర్ ఫ్రయర్లలో వంటలు చేసినప్పుడు తక్కువ మోతాదులో వీఓసీలు వెలువడు తున్నాయి. *

# చూపు లేకున్నా మహిళలకు ఉపాధి కల్పిస్తూ..



అదొక హాలు, 2030మంది మహిళలు వరుసగా హాజరై వెయ్యప్పం అనే స్వీటు తయారు చేస్తున్నారు. వాళ్ల మధ్యలో ఒకామె కళ్లు మూసుకుని నిర్వహణ బాధ్యతలు చేపడుతోంది. అలాగని కంటిచూపు లేదని కాదు, పాక్షి కంగా చూడగలదామె అయితే ఆ చూపు మరెన్నాళ్లు ఉండదని తెలిసి అంధత్వం వస్తే పనెలా చేయాలో ముందుగానే సాధన చేస్తోంది. ఆ తర్వాత ఆమె చూపు పూర్తిగా పోయింది. అయితే, ఆమె వ్యాపార లాభాల బాట పట్టింది. తోటి మహిళలకు ఉపాధి కల్పిస్తూ కోట్ల ఆదాయాన్ని అందుకుంటున్న కేరళకు చెందిన జాస్మిన్ స్ఫూర్తిదాయకమైన కథ ఇది.

పైళ్లైన ఏడాదికే అఖిల్ పుట్టాడు. జాస్మిన్, అజీ దంపతులకు. 5 సంతోషం ఎంతో కాలం నిలవలేదు. సెరెబ్రలాల్సీ బాధితుడని తెలిసి చలించిపోయారా భార్యాభర్తలు కొడుకు కోసం వాళ్లు తిరగని లేరు. చేయించని వైద్యం లేదు. అయినా కొడుకు ఆరోగ్యపరిస్థితిలో మార్పు రాలేదు. ఇది చాలద న్నట్లు అనుకోకుండా జాస్మిన్‌కు కళ్ల సమస్య మొదలైంది. అబిల్కి అప్పుడు రెండేళ్లు. ఓరోజు అకస్మాత్తుగా నా చూపు మసకబారింది. అదే తగ్గుతుందనుకున్నా రోజులు గడుస్తున్నకొద్దీ చూపు మరింత మందగించింది. ఆసుపత్రికెళ్తే ఇదో నరాల సంబంధిత వ్యాధి అన్నారు. చికిత్స లేదనీ క్రమేణా నా చూపు దూరమవుతుందనీ డాక్టర్లు చెప్పేసరికి తల్లడిల్లిపోయా. అబిల్కు నేనున్నంతకాలం తోడుగా ఉండాలనుకున్నా. నేను అంధురాలినైతే నా బిడ్డనెలా సంరక్షి ంచగలననే బాధ మొదలైంది. ఏం తెలియని స్థితిలో ఉండిపోయానని గుర్తు చేసుకుంటుంది జాస్మిన్

**వెనుతిరిగి చూడలేదు....** మానసిక వేదన నుంచి బయటపడాలంటే మెదడుకి ఏదైనా పని చెప్పాలంటూ జాస్మిన్ తెలిసిన ఒక ఆయన సలహా ఇచ్చారు. డిగ్రీ పూర్తిచేసిన జస్మిన్ ఏదైనా ఉద్యోగం చేయాలనున్నా అనారోగ్యంతో ఉన్న కొడుకు, మంచానికి పరిమితమైన అత్తగారిని వదిలి బయటకు వెళ్లలేని పరిస్థితి. ఆ ఇద్దరినీ చూసుకుంటూనే ఇంట్లోనే ఏదైనా చేయాలనుకుంది. అలా వచ్చిన ఆలోచనే చెయ్యప్పం స్వీటు తయారీ ఆలయాల్లో, వివాహాది శుభకార్యాల్లో దిన్నెక్కువగా వడ్డిస్తారు. దీంతో ఇంట్లోనే కొద్దిమొత్తంలో చేసి తెలిసినవారికి, స్నేహితులకూ పంపించా అందరికీ నచ్చింది. దాంతో మరికొన్ని వేసి మావారి కిరాణా దుకాణంలో ఉంచితే రెండు గంటల్లో అమ్ముడు పోయాయి. నాపై వాకు నమ్మకం వచ్చింది. అలా 2005లో 'అప్పూన్ ఫుడ్స్' ప్రారంభించా ఆర్డర్లు మొదలయ్యాయి. అంతలో తీవ్రమైన కంటినొప్పి, కొన్నాళ్లు తయారీ నిలిపే చూపు క్రమేణా తగ్గిపోతున్నట్లు గుర్తించా. నాకు 'రెటినిటిస్ పిగ్మంటోసా' దశలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే పూర్తిగా చూపు కోల్పోతానని అర్థమైంది. ఈలోపే ఏదైనా సాదించాలని తిరిగి స్వీట్లు తయారీ ప్రారంభించా అయితే ఈసారి కళ్లు మూసి పనిచేయడం సాధన చేశా. పూర్తిగా చూపు పోయాక ఇది పడుకున్నా తర్వాత పూర్తిగా కంటి చూపు పోయింది. అప్పటికి పెళ్లిళ్ల ఆలయాలూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్వీట్ల విక్రయాలు పెరిగేలా కష్టపడ్డా 30మందికి ఉపాధి కప్పిస్తున్నానప్పుడు. నెలకు 50 వేల నెయ్యప్పం స్వీట్లు ఆర్డర్లు వస్తాయి. కొన్నిసార్లు అది వేలల్లోనూ ఉంటుంది. కోటిరూపాయలకుపైగా ఆదాయాన్నీ అందుకుంటున్నాం అంటోన్న జాస్మిన్... వంటకు కావాల్సిన పిండి నుంచి ప్యాకింగ్ వరకు చూపు లేకుండానే చక్కబెట్టేయగలదు. నష్టాలెదురైనప్పుడు రకరకాల పాదుల తయారీతో సిబ్బందికి ఆర్థిక కష్టం రాకుండా కాపాడిందేవి అంతేకాద కాలేజీలకెళ్లి స్ఫూర్తి ప్రసంగాలూ ఇస్తోంది. తనవల్ల మరొకరు స్ఫూర్తి పొందుతున్నారంటేనే చాలా గర్వంగా

## తిరుప్పావై

## 7వ పాశురము



కీశుకీశెన్దెంగుమ్ ఆనై చ్చాత్తన్,
కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో
పేయెప్పెణ్ణే
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప
క్కైపేర్త్తు,
వాశనఱుంగుళల్ ఆయిచ్చియర్,
మత్తినాల్
ఓశైప్పడుత్తత్తయిరరవమ్
కేట్టిలైయో !
నాయగప్పెణ్ పిళ్లాయ్ !
నారాయణన్ మూర్త్తి,
కేశవన్నైపాడవుమ్ నీకేట్టే
కిడత్తియో
తేశముడైయాయ్! తిఱవేలో
రెమ్బావాయ్

పగలు గూట్లో ఉండబోమని తెలిసిన భరద్వాజ పక్షులు కీచుకీచుమని ఒకదానితోనొకటి మాటలాడుచున్న ధ్వని వినవస్తున్నది. గోపికలు పెరుగు చిలుకుతున్నప్పుడు వాని చేతి గాజులు మరియు ఆభరణముల చప్పుడు విని పిస్తూ మరియు పూలతోనున్న కొప్పుముడి విడివడుటచే సువాసన అంతటా వ్యాపించుచున్నది. కేశియను రాక్షసుని చంపిన సర్వ పదార్థములయందు లోపల మరియు వెలు పల వ్యాపించియున్న కృష్ణరూపమున అవతరించిన ఆ సర్వేశ్వరుని కీర్తించుచున్న ధ్వని వినవస్తున్నది.లోపలనున్న గోపికను పిచ్చిపిల్లాయని, నాయకు రాలాయని బ్రహ్మతేజస్సు కలదానా అని పొగడుతు తెల్లవా రిందని తెలుపుతూ తలుపుతీసి తమతో కలవమని వెలుపల నున్న గోపికలు మేల్కొలుపుతున్నారు.

ఫలం :"తేజస్సు, వర్చస్సు కలుగుతుంది"

## రంగవల్లి





ఎం. హారతి
కల్లూరిపల్లి,
నెల్లూరు

15 చుక్కలు
1 వరకు
సరిచుక్కలు





-సాయి శరణ్య
కె.ఆర్.ఆర్ హిల్స్
హైద్రాబాద్

18 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు

## చెలి చిట్కా

◆ పసుపునీరును వారానికి ఒకసారి తాగ్రటంవలన ఒంట్లోని వేడిని రక్తాన్ని శుద్ధిచేస్తుంది.

◆ వర్షాకాలంలో పాదాలు8నేఆని ఒరుసుకుపోయి బాధకుగురిచేస్తాయి పసుపురాసుకుంటే పాదాలు ఒరుసుకుపోవటం తగ్గుతుంది.

◆. పసుపురాసుకుంటే యాంటీ సెప్టిక్‌గా పనిచేసి క్రిములను నివారిస్తుంది. శరీరం మీద ఏరనపడిన దుదరదతో బాధపడు తుంటే పసుపు వేపాకునూరి ఒంటికినపూయండి దురద తగ్గుతుంది. *

## క్యారమెట్ పుడ్డింగ్

**కావలసినవి:** చిక్కటి పాలు రెండు కప్పులు, కస్టర్డ్ పౌడర్ రెండు స్పూన్లు, పంచదార అర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, యోగర్ట్ కప్పు, వెనీలా ఎసెన్స్ అర చెంచా

**తయారీ:** నాన్స్టిక్ పాన్లో పంచదార, కొన్ని నీళ్లు పోసి, మరిగించి క్యారమెల్ తయారు చేయాలి. బంగారు రంగులోకి మారాక.. మరో పాత్రలోకి తీసుకోవాలి. పాలు, యోగర్ట్, కస్టర్డ్ పౌడర్, వెనీలా ఎసెన్స్‌లను ఒకసారి గ్రైండ్ చేసి ముందు సిద్ధం చేసిన క్యారమెల్ ఉన్న పాత్రలో పోయాలి. దీన్ని



సుమారుగా అరగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక మూడు గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. అంతే నోరూరించే క్యారమెట్ పుడ్డింగ్ రెడీ..



పెట్టదగిన అడుగునకాస్త నెయ్యి రాయాలి. దాని మీద తయారు చేసుకున్న పిండిలో సంగం వేసి, సమంగా సర్ది,ర గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేదాకా బేక్ చేయాలి. మిగిలిన పిండిని కూడా ఇలాగే బేక్ చేయాలి. చల్లారాక స్లైసులుగా కట్ చేసి వడ్డించండి.

## జింజర్‌బ్రెడ్ స్నోఫ్లేక్స్ ..

**కావలసినవి:** మైదాపిండి 2 కప్పులు, అల్లం ముద్ద ఒకటిన్నర చెంచా, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు అర చెంచా చొప్పున, నూనె తగినంత, పంచదార పొడి రెండున్నర కప్పులు, సోయా మిల్క్, బెల్లం పాకం పావు కప్పు చొప్పున, ఎగ్ రీప్లేసర్ టేబుల్ స్పూన్, నిమ్మరసం ఒకటిన్నర చెంచా, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, పంచదార ఐదున్నర కప్పులు, ఫుడ్ కలర్ చిటికెడు



**తయారీ:** ఒక పాత్రలో మైదాపిండి, అల్లం ముద్ద, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు, నూనె, పంచదార పొడి వేసి ఎలక్ట్రిక్ మిక్సర్తో మూడు నిమిషాలు బీట్ చేయాలి. సోయా మిల్క్ పోసి మరోసారి బీట్ చేయాలి. ఈ పిండిని రెండు భాగాలుగా చేసి.. పాలిథిన్ కవర్ చుట్టి మూడు గంటలు ఫ్రిజ్‌లో ఉంచాలి. అవెన్ను 350 డిగ్రీ స్థాయి వరకూ ప్రీహీట్ చేయాలి. పిండిని కాస్త మందమైన రొట్టెల్లా వచ్చేట్టు.. చపాతీకర్రతో రోల్ చేయాలి. వాటిని కుకీ కటర్స్తో నచ్చిన ఆకృతుల్లోకి కట్ చేసి., బేకింగ్ షీట్ మీద అమర్చాలి. అలా అన్నీ సిద్ధమయ్యాక.. అవెన్లో బేక్ చేయాలి. ఫ్లేక్స్ సైజు, మందాలను బట్టి 8 నుంచి 12 నిమిషాలు పడుతుంది. ఇవి చల్లారేలోపు.. ఒక పాత్రలో ఎగ్ రీప్లేసర్ పొడి, కొన్ని నీళ్లు పోసి.. నాలుగు నిమిషాలు బీట్ చేయాలి. అందులో నిమ్మరసం, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్, పంచదార, ఫుడ్ కలర్ వేసి మెత్తగా అయ్యేదాకా కలపాలి. దీన్ని కోన్లో వేసి కుకీస్ మీద నచ్చిన డిజైన్లు వేయాలి. అంతే.. సూపర్ స్నోఫ్లెక్స్ రెడీ:



# క్రిస్మస్ స్నోఫ్లేక్స్

ఇంటి ముందు స్టార్స్.. ఇళ్లల్లో క్రిస్మస్ ట్రీ.. సందడే సందడి. ఎప్పట్లాగే శాంటాక్లాజ్ అనేక కానుకలు తెస్తున్నాడు. మీరూ మీ వాళ్లకోసం డోనటన్స, కేక్స్, కుకీస్ లాంటి వంటలతో పసందైన విందు చేసేందుకు సిద్ధమయ్యే ఉంటారు. ఈ పండుగ మరింత సంతోషాలు పంచాలంటే ఈ ప్రత్యేక రెసిపీలు ప్రయత్నించండి.

## క్రంచీ కుల్‌కుల్స్

**కావలసినవి:** మైదాపిండి రెండు కప్పులు, ఉప్మారవ్వ అర కప్పు, పంచదార పొడి కప్పున్నర, కొబ్బరి పాలు కప్పున్నర, ఉప్పు పావు చెంచా, నెయ్యి పావు కప్పు, నూనె వేయించేందుకు సరిపడా



తయారీ: ఒక పాత్రలో మైదాపిండి, రవ్వ, కరిగిన నెయ్యి, పంచదార పొడి, కొబ్బరి పాలు, ఉప్పు వేసి కలపాలి. మెత్తగా అయ్యేదాకా మళ్లీ మళ్లీ కలిపి, శుభ్రమైన తడి వస్త్రం చుట్టి, అరగంట సేపు పక్కనుంచాలి. ఈ పిండిని చిన్నచిన్న ఉండలుగా చేసుకోవాలి. ఒక్కో బాల్ను కుల్కుల్ రోలర్ మీద దొర్లించి, వెడల్పుగా అయ్యాక.. రెండు అంచులనూ మెల్లగా కలిపేసి ట్రేలో వేయాలి. రోలర్ లేదంటే ఫోర్క్, లేదా కొత్త దువ్వెన సాయంతో చేయొచ్చు. అన్నీ అయ్యాక కడాయిలో నూనె కాగనిచ్చి, బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే సరిపోతుంది. రుచికరమైన కరకర లాడే కుల్కుల్స్ రెడీ: ఇవి చల్లారాక.. గాలి చొరబడని డబ్బాలో ఉంచితే రెండు వారాలు నిలవుతాయి.

## బెబింకా.

**కావలసినవి:** మైందాపిండి-పావుకిలో,కోడిగుడ్లు-10 పంచాదా- అర కిలో, కొబ్బరి పాలు-గ్లాసు, జాజికాయ పొడి- చిటికెడు. నెయ్యి-పావు కప్పు.

**తయారీ :** ఒక పాత్రలో మైదాపిండి కోడిగుడ్ల సొన, పంచదార, కొబ్బరి పాలు, జాజికాయ పొడి, చెంచా నెయ్యి వేసి బాగా కలపాలి. అవెన్‌లో

## గ్వావా చీజ్

కావలసినవి: జామకాయలు కిలో, పంచదార అర కిలో, ఫుడ్ కలర్ చిటికెడు, నిమ్మరసం రెండు చెంచాలు, నెయ్యి మూడు చెంచాలుతయారీ: జామకాయలను కడిగి, తుడిచి నాలుగు భాగాలుగా కోయాలి. గింజలను తీసేసి, చిన్న ముక్కలుగా కోయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో ఈ ముక్కలు వేసి, కొన్ని నీళ్లు పోసి మూత పెట్టి ఉడికించాలి. మెత్తగా మగ్గిన తర్వాత రెండు చెంచాల నెయ్యి, పంచదార, నిమ్మరసం కలపాలి. ఇంకో రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉడికించి, దించాలి. ఒక ప్లేటులో మిగిలిన నెయ్యి రాసి జామకాయ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. ముక్కలుగా కోసి గాలి చొరబడని పాత్రలో నిలవచేసుకోవాలి. ఈ గ్వావా చీజ్ డిజర్ట్ ఎంత రుచిగా ఉంటుందో, అంత ఆరోగ్యం కూడా.



## వహ్వా అనిపించే చాక్లెట్ బ్రౌనీస్

**కావలసినవి..** కోడిగుడ్లు 6, పంచదార పొడి 400గ్రా, మైదా 250గ్రా, కోకో పౌడర్ 50వెనీలా ఎసెన్స్ చెంచా, డార్క్ చాక్లెట్ 150గ్రా, వెన్న 300గ్రా

**తయారీ..** చాక్లెట్ను చిన్న ముక్కలుగా కట్ చేసి, చిన్న పాత్రలో వేయండి. ఆ పాత్రను మరుగుతున్న నీళ్లలో ఉంచి చాక్లెట్‌ను కరిగించండి. అది చల్లారాక వెన్న జతచేసి బాగా కలప కోడిగుడ్లలో పంచదార పొడి, వెనీలా ఎసెన్స్ వేసి నురగ వచ్చేదాకా బీట్ చేయాలి. అందులో చాక్లెట్ మిశ్రమం జతచేసి కలియబెట్టాలి. తర్వాత జల్లించిన మైదా, కోకో పౌడర్ కూడా జోడించి.. కట్ అండ్ ఫోల్డ్ మెథడ్‌లో స్పాటులాతో అంతా కలిసేలా కలపాలి. మోల్డ్ బటర్ పేపర్ ఉంచి దాని మీద చాక్లెట్ మిశ్రమం పోసి నెమ్మదిగా తడితే.. లోపల బుడగలు ఉంటే పోతాయి. అవెన్ను ప్రీహీట్ చేసి, కేక్ మోల్డ్ ఉంచాలి. 180 డిగ్రీ దగ్గర 40 నుంచి 50 నిమిషాలు బేక్ చేసుకోవాలి. బయటకు తీసి, పూర్తిగా చల్లారే దాకా మోల్డ్‌లోనే ఉంచాలి. తర్వాత అంచులని తీసేసి ముక్కలుగా కట్ చేసుకోండి. వీటిని ఐస్క్రీమ్తో తింటే. మరింత రుచిగా ఉంటాయి. *





మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్- 80.
Gmail: cheli@vaartha. com


# శిరోజాలకు శీతకాలం మాస్కులు !

వారానికి మూడుసార్లు తలకు నూనె మసాజ్, ఆపై స్నానం అంటూ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా... చలిగాలుల ప్రభావం నుంచి తప్పించుకోలేం. ఈ సీజన్‌లో మాడు పొడిబారి చుండ్రు, శిరోజాలు రాలడం వంటి సమస్యలు లేవు. కొన్ని ప్రత్యేక మాస్కులతో వీటికి పరిష్కారాలు, అదనపు ప్రయోజనాలనూ పొందొచ్చు.

**ఉల్లిరసంతో....** ముందుగా పావుకప్పు ఉల్లి రసానికి రెండు చెంచాల కొబ్బరినూనె కలిపి తలకు పట్టించాలి. ఆపై అరగంట ఆరనిచ్చి తలస్నానం చేయాలి. ఇది కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. ఉల్లిలోని సల్ఫర్ కొలాజెన్ ఉత్పత్తికి శిరోజాలను ఒత్తుగా అయ్యేలా చేస్తుంది. చుండ్రుకు కారణమయ్యే బాక్టీరి యాతో పోరాడటానికీ... తోడ్పడు తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు మాడుపై మృత కణాలను తొలగించి దురద, ఇరిటేషనన్ను తగ్గిస్తాయి. చుండ్రు రాకుండా నివారి స్తాయి. మడుపై రక్తప్రసరణను మెరుగుపరిచి శిరోజాలను సంరక్షి స్తాయి.



**పెరుగుకు ఇవి కలిపి...** గంటసేపు నీటిలో నానబెట్టిన రెండుచెంచాల మెంతుల్లో నాలుగైదు వేప ఆకులు వేసి మెత్తగా పేస్టులా మిక్సీ పట్టుకోవాలి. ఇందులో రెండు టేబుల్‌స్పూన్ల పెరుగు వేసి కలిపిన మిశ్రమాన్ని మాడుకు పూతలా వేయాలి. అరగంట తర్వాత స్నానం చేస్తే చాలు. లేదా రెండు చెంచాల పెరుగుకు చెంచా తేనె కలిపి మాడుకు పట్టించి 1015 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. అంతేకాదు, మూడు టేబుల్స్పూన్ల ఉసిరిపొడికి చెంచా పెరుగు, తగినన్ని నీటిని కలిపిన మిశ్రమాన్ని మాడుకు పట్టించి 20 నిమిషాల తర్వాత స్నానం చేస్తే చాలు. పెరుగులోని ప్రొటీన్లు, జింక్, ఫ్యాటీయాసిడ్లు, బి విటమిన్ మాడుపై చర్మాన్ని తేమగా ఉంచి చుండ్రు నివారణకు తోడ్పడతాయి. జుట్టుకు సహజమైన కండిషనర్గా, మాయిశ్చరైజర్గానూ పనిచేస్తుంది.

**కలబందతో....** రెండు టేబుల్స్పూన్ల చొప్పున కలబంద గుజ్జు, నిమ్మరసం తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో నాలుగైదు చుక్కల ఆలివ్ నూనె వేసి మాడుకు పట్టించి ముప్పావు తర్వాత తలస్నానం చేయాలి. విటమిన్లు, ఖనిజలవణాలు, అమైనోయాసిడ్స్ మెండుగా ఉన్న ఈ మిశ్రమం మాడుకు సహజసిద్ధమైన మాయిశ్చరైజర్గా పనిచేసి తేమగా ఉంచుతుంది. చుండ్రును దరి చేరనివ్వదు. *

## సొరకాయతో వైద్యం

- పచ్చి సొరకాయ రసం తల్లిపాలతో సమానం.
- టిబి వ్యాధి గలవారికి సొరకాయ రసాన్నిస్తే దగ్గుతగ్గి బరువు పెరుగుతారు.
- పచ్చిసొరకాయ రసంలో కొద్దిగా తేనెకలిపి తీసుకుంటే కడుపులో మంటట తగ్గటమే కాకుండా గొంతు సంబంధబాధలు కూడా తగ్గుతాయి.
- సొరకాయరసం మూత్రసంబంధ వ్యాధులను నివారి స్తుంది.



## ఎక్స్‌ట్రార్డినరీ స్టోరీ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణ పతి సినిమాస్ బ్యానర్‌పై వెన్న పూస రమణారెడ్డి నిర్మిం




చారు. ఈచిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్?** ఇప్పటివరకూ ఇలాంటి కథ నేను వినలేదు. మోహన్ గారు కథ చెప్పినపుడు చాలా కొత్తగా అనిపించింది. ఒక సంఘటన జరిగినపుడు అందులో ఒకొక్కరి కోణం నుంచి ఒకొక్క పెర్స్పెక్టివ్ ఉంటుంది. **టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?** ఇందులో డిటెక్టివ్ అమ్మ పేరు షర్మిలమ్మ, నాన్న పేరు లోకనాథ్, తన పేరు ఓం ప్రకాష్. ఈ మూడు పేర్లలో ఫస్ట్ లెటర్ సౌండింగ్ తో షెర్లాక్ హోమ్స్ అని పెట్టడం జరిగింది. తెలుగులో డిటెక్టివ్ సినిమా అనగానే చిరంజీవి చంటబ్బాయ్ గుర్తుకు వస్తుంది. **మీ పాత్ర గురించి?** ఇందులో నా పాత్ర పేరు భ్రమరాంబ. కథలో నారోల్ చాలా బావుంటుంది. ఇప్పటివరకూ చేయని రోల్. అలాగే ఇది ఎక్స్ ట్రార్డినరీ స్టోరీ. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వైజాగ్ పర్యటన ముగించుకొని అదే రోజు శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ చనిపోయారు. ఒక పెద్ద ఇన్సిడెంట్ జరిగినప్పుడు చిన్న సంఘటనలని ఎవరూ పట్టించుకోరు. అదే రోజు ఓ కేసు జరిగింది. ఆ కేసు తీగలాగితే డొంక కదిలినట్లుగా చాలా మలుపులతో కథనం ఎంగేజింగ్‌గా ఉంటుంది. **మ్యూజిక్ గురించి?** ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి, శ్రీకాకుళం పాటకు బాగా కనెక్ట్ అయ్యారు. లవ్ స్టోరీ సాంగ్ కూడా చాలా బాగా వచ్చింది. **పవన్ కళ్యాణ్ గారితో వర్క్ చేశారు కదా.. ఆయన ఎలాంటి కాంప్లిమెంట్స్ ఇచ్చారు?** కోర్టు సీన్ చేస్తున్నప్పుడు చాలా బాగా చేస్తున్నారు మీలో ఎమోషనల్ కోషెంట్ చాలా వుంది. **ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమాలు చేసే ఆలోచన ఉందా?** తెలుగుతో పాటు హిందీలో ఓ ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా ఆల్రెడీ చేస్తున్నాను.

## వందేళ్ల హిందీ సినిమా చరిత్రను తిరగరాసిన అల్లు అర్జున్

పుష్ప2 ది రూల్ వైల్డ్ ఫైర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌తో బాలీవుడ్‌లో ఐకాన్‌స్టార్ సరికొత్త చరిత్ర ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలి యంట్ దర్శకుడు సుకుమార్ కలయికలో రూపొం దిన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప2 ది రూల్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ పతాకంపై తెర కెక్కిన ఈ చిత్రం డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. ఈ చిత్రం విడు దలకు ముందే పలు కొత్త రికార్డులను క్రియేట్ చేసిన ఈ ఇండియన్ బిగ్గెస్ట్ మూవీ విడుదల తరువాత సృష్టిస్తున్న సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. విడుద లైన తొలిరోజే నుంచే అన్ని ఏరియాల్లో కలెక్షన్స్ విష యంలో ఆల్‌టైమ్ రికార్డులు నెలకొల్పుతున్న పుష్ప2 ది రూల్ బాక్సాఫీస్ వద్ద



తన హవా కొనసాగిస్తుంది. ముఖ్యంగా వందేళ్ల హిందీ సినీ చరిత్రలో పుష్ప2 చిత్రంతో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటి వరకు హిందీ సినీచరిత్రలో ఏ సినిమా కలెక్ట్ చేయని విధంగా కేవలం 15 రోజుల్లోనే 632 కోట్ల 50 లక్షల రూపాయల వసూళ్లను సాధించిన తొలి భారతీయ చిత్రంగా పుష్ప2 దిరూల్ ఆ ఘనతను దక్కించుకుంది. ఇప్పటి వరకు హాయ్యెస్ట్ వసూళ్లను సాధించిన చిత్రంగా ఉన్న స్త్రీ2 చిత్రం లైఫ్ టైమ్ రన్‌ను కేవలం 15రోజుల్లోనే పుష్ప2 అధిగ మించడం విశేషం. దీంతో పాటు అత్యంత వేగంగా 14రోజుల్లోనే రూ.1500 కోట్ల రూపాయాలు సాధించిన తొలి భారతీయచిత్రంగా, కేవలం ముంబైలోనే 200కోట్ల రూపాయాల నెట్‌ను వసూలు చేసిన తొలి చిత్రంగా పుష్ప2 రికార్డు క్రియేట్‌చేసింది. ఇక 2024 సంవత్సరంలో హాయ్యెస్ట్ గ్రాస్‌ను సాధించిన తొలి భారతీయసినిమాగా రికార్డును నమోదు చేసింది. అల్లు అర్జున్ తన కెరీర్‌లో పుష్ప ది రైజ్, పుష్పది రూల్ చిత్రాలతో 2021, 2024లో బ్యాక్ టు బ్యాక్ హ్యాయెస్ట్ గ్రాసర్స్ వసూలు చేసిన ఇండియన్ సినిమాల హీరోగా కొత్త రికార్డును సాధించాడు. భవిష్యత్‌లో పుష్ప2 ది రూల్ లాంగ్ రన్‌లో మరిన్ని సరికొత్తరికార్డులు ఐకాన్ స్టార్ సొంతం చేసుకోబోతున్నాడని అంటున్నాయి ఇండియన్ ట్రేడ్ వర్గాలు.

## 'పుష్ప 2' జాతర సాంగ్‌కి భారీ రెస్పాన్స్




**పుష్ప 2** టైటిల్ సాంగ్, జాతర పాటకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ కొరియోగ్రఫర్‌గా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాట నా కెరీర్ లో మైల్ స్టోన్‌గా నిలిచిపోతుంది అన్నారు స్టార్ కొరియోగ్రఫర్ విజయ్ పోలాకి మాస్టర్. రీసెంట్‌గా ఆయన కొరియోగ్రఫీ చేసిన పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాటలు టాప్ ట్రెండింగ్‌లో నిలిచిన నేపథ్యంలో విలేకరులు సమావేశంలో తన జర్నీ గురించి పలు ఆసక్తికరమైన విషయాలని పంచుకున్నారు విజయ్ పోలాకి మాస్టర్. ఈ మధ్య కాలంలో ఏ కొరియోగ్రఫర్‌కి రాని గుర్తింపు మీకు వచ్చింది. **ట్విట్టర్‌లో ట్రెండింగ్ కొరియోగ్రాఫర్ అని వైరల్ అయ్యారు. ఈసక్సెస్ ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** చాలా హ్యాపీగా అనిపిస్తుంది. ఇంకా భాద్యతగా ఫీలౌతున్నాను ఏ సాంగ్ వచ్చిన బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. **మీ జర్నీ గురించి చెప్పండి?** డ్యాన్సర్‌గా ఉన్నప్పటి నుంచే కొరియోగ్రఫీ అవకాశాలు కోసం తిరిగాను. నేను కొరియోగ్రఫీ చేసిన మొదటి సాంగ్ కొబ్బరిమట్ట సినిమాలోని అఆ ఇఈ. తర్వాత పలాసలో అన్ని పాటలు చేశాను. అందులో నిక్కిలీసు గొలుసు పాట వైరల్ హిట్ అయ్యింది. తర్వాత అల్లు అర్జున్ సుకుమార్ పుష్ప సినిమా అవకాశం వచ్చింది. **జాతర సాంగ్ గురించి చెప్పండి?** నా చిన్నప్పుడు ఊర్లో జాతర ఎలా జరుగుతుందో చాలా నిశితంగా గమనించే వాడిని. తలపై కుండపెట్టుకొని నడుస్తున్నపుడు కాళ్ళని పసుపు నీటితో అడుగుతారు, కొందరు నేలపై చీరలు, పైట పరుస్తారు. జాతర సాంగ్ లీడ్‌ని సుకుమార్ చెప్పినప్పుడు చాలా ఎమోషన్ అయ్యాను. చీర మూమెంట్ కి చాలా బాగా కనెక్ట్ అయ్యారు. ఈ సాంగ్‌కి మూడు నెలలు ప్రిపేర్ అయ్యి, 20 రోజులు షూట్ చేశాం. సినిమా చూసిన తర్వాత అందరూ జాతర సాంగ్ గురించి మాట్లాడుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బన్నీ గారు అద్భుతమైన పెర్ఫార్మర్. **ఇప్పటివరకూ మీరు చేసిన సాంగ్స్‌లో ఛాలెంజింగా అనిపించిన పాట?** నేను ప్రతి సాంగ్ ఛాలెంజ్‌గా తీసుకునే చేస్తాను. చేసిన ప్రతి సాంగ్ కి బెస్ట్ ఇవ్వాలనిఫీలౌతాను. **మీకు డ్యాన్స్‌పై ఎప్పుడు ఆసక్తి కలిగింది?** నేను చిరంజీవికి పెద్ద ఫ్యాన్‌ని. ఇంద్ర సినిమాని కేవలం దాయి దాయి దామ్మ వీణ స్టెప్ కోసమే 22 సార్లు చూశాను. ఇంట్లో అమ్మనాన్నలకి కూడా చింజీవి ఇష్టం. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత ఎజాజ్ మాస్టర్ పరిచయమయ్యారు.



కళ్యాణీ ప్రియదర్శన్ నయా లుక్

## 'పుష్ప-2' సక్సెస్‌తో 2024కు సెండాఫ్

తన కెరీర్‌లో మెమొరబుల్ ఇయర్ 2024కు సెండాఫ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది నేషనల్ క్రష్ రశ్మికమందన్న.




ఈ యేడాది ఆమె పుష్ప 2 వంటి బ్లాక్ బస్టర్ హిట్ దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ వసూళ్లలో బాలీవుడ్‌లోనూ కొత్త రికార్డులు క్రియేట్ చేసింది పుష్ప 2. ఈ చిత్రంలో శ్రీవల్లిగా రశ్మిక పర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. రశ్మికకు ఎంతోమంది కొత్త అభిమానులను సంపాదించి పెట్టింది. పుష్ప 2తో పాటు రశ్మిక మందన్న నటిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ రీసెంట్‌గా రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ సినిమా రశ్మిక కెరీర్‌లో మరో మైల్‌స్టోన్ కాబోతోంది. బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్ సరసన రశ్మిక నటిస్తున్న సికిందర్ సినిమా కూడా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఈ సినిమాలో నటించడం కూడా రశ్మికకు 2024 మిగిల్చిన ఒక మంచి మెమొరీ. ఈబ్లాక్ బస్టర్ ఇయర్‌కు సెండాఫ్ ఇస్తూ మరో సెన్సేషనల్ స్టార్ట్ కోసం 2025 కు వెల్ కమ్ చెప్పేందుకు రశ్మిక క్యూరియస్‌గా వెయిట్ చేస్తోంది.

## 'డ్రింకర్ సాయి'లో ప్రేక్షకులు కనెక్ట్ అయ్యే క్యారెక్టర్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇంటర్వ్యూలో డ్రింకర్ సాయి సినిమా హైలైట్స్ హీరోయిన్ ఐశ్వర్య శర్మ తెలిపారు. డ్రింకర్ సాయి సినిమాలో నా క్యారెక్టర్ పేరు బాగీ. ఈ కథ విన్నప్పుడు నాది చాలా బలమైన క్యారెక్టర్ అనిపించింది. ఈ క్యారెక్టర్‌ను జెన్యూన్‌గా ప్రెజెంట్ చేయాలని బాధ్యతగా ఫీలయ్యాను. నటిగా నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఈ సినిమా కోసం ఆడిషన్స్ ఇచ్చాను. కొన్ని సీన్స్ ఇస్తే చేసి చూపించాను. అందులో పర్ ఫార్మెన్స్ నచ్చి ప్రాజెక్ట్ లోకి తీసుకున్నారు. బాగీ క్యారెక్టర్‌కు మీరు బాగా కనెక్ట్ అవుతారు.మా నాన్న స్టేజ్ యాక్టర్. నాపైనా ఆ ప్రభావం తెలియకుండానే పడింది. చిన్నప్పటి నుంచి ఆర్టిస్టుగానే ఉండాలనుకున్నాను. డ్యాన్సర్, సింగర్ కావాలనేది నా కోరిక. ఈ ఫీల్డ్ లోకి రాకుంటే ఫలానా జాబ్ చేయాలనే ఆప్షన్ కూడా పెట్టుకోలేదు. 12 క్లాస్ పూర్తయిన తర్వాత జమ్మూ నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్సులో జాయిన్ అయ్యాను. యాక్టింగ్ కోర్సు పూర్తయ్యాక ఆడిషన్స్ ఇవ్వడం ప్రారంభించాను. గతంలో షార్ట్ ఫిలింస్, వెబ్ సిరీస్‌లలో నటించలేదు. కొన్ని యాడ్స్‌లో నటించాను. డ్రింకర్ సాయితో హీరోయిన్‌గా మీ ముందుకు వస్తున్నా. తెలుగమ్మాయిని కాకపోవడం వల్ల డైలాగ్స్ చెప్పేప్పుడు ఇబ్బందిగా ఉండేది. నేను ఏ డైలాగ్ చెబుతున్నాను అనేది అర్థమయ్యేది కాదు. ఈ సినిమా చేసేప్పుడు భాష ఒక్కటే నేను ఎదుర్కొన్న సమస్య. అది తప్ప సెట్ లో నటిస్తున్నప్పుడు బాగా ఎంజాయ్ చేశాను. హీరో ధర్మతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. పర్సనల్‌గా చాలా మంచివాడు. డ్రింకర్ సాయి క్యారెక్టర్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వం అతనిది. డైలాగ్స్ చెప్పడంలో నాకు సపోర్టివ్‌గా ఉన్నాడు. ఈ చిత్రంలో సాయి పాత్రలో తను బాగా పర్ఫార్మ్ చేశాడు. ప్రేమతో మనకు విడదీయరానికి అనుబంధం ఉంటుంది. మన




జీవితంలోని ప్రతిదశలో, ప్రతిసందర్భంలో ప్రేమను అనుభూతిచెందుతాం. డ్రింకర్ సాయిలో ఒక మంచి ప్రేమకథను చూస్తారు. ఈ సినిమాలో నటించే అవకాశంరావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈచిత్రంతో కొన్ని మంచి విషయాలు చెబుతున్నాం.

## 'బరోజ్ 3డి' యూనిక్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ బరోజ్ 3డీ. ఈ ఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో మోహన్ లాల్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**బరోజ్ జర్నీ ఎలా మొదలైయింది?** బరోజ్ త్రీడీ ఫాంటసీ ఫిల్మ్. ఇప్పటివరకూ మలయాళం నుంచి మూడు త్రీడీ సినిమాలే వచ్చాయి. అయితే బరోజ్ లో ఇప్పుడున్న టెక్నాలజీని వాడుకొని చాలా యూనిక్ గా సినిమాని రూపొందించాం. సినిమా అద్భుతంగా వచ్చింది. విజువల్ వండర్ తో పాటు స్టోరీ టెల్లింగ్‌ని రీడిస్కవర్ చేసేలా ఉంటుంది. పిల్లలు, పెద్దలు అందరికీ నచ్చేలా వుంటుంది. **ఈ కథకు స్ఫూర్తి ఉందా?** గార్డియన్ ఆఫ్ డి గామాస్ ట్రెజర్ నవలను ఆధారంగా చేసుకొని ఒక ఇమాజనరీ అడ్వంచర్ కథని రూపొందించాం. వాస్కో డి గామాలో దాగి ఉన్న రహస్య నిధిని కాపాడుతూ వచ్చే బరోజ్, ఆ సంపద ను దాని నిజమైన వారసుడికి అందించడానికి చేసే ప్రయత్నాలు చాలా అద్భుతంగా వుంటాయి. స్టోరీ టెల్లింగ్ చాలా కొత్త వుంటుంది. ప్రేక్షకులు ఓపెన్ మైండ్ తో వచ్చి ఈ ఇమాజినరీ వరల్డ్ ని ఎక్స్ పీరియన్స్ చేయాలని కోరుకుంటున్నాను. **త్రీడీ సినిమా నిర్మించడంలో ఎదురుకున్న సవాళ్ళు?** త్రీడీ సినిమా చేయడం అంత ఈజీ కాదు. ప్రత్యేకమైన కెమరాలు అవసరం పడతాయి. అన్ని కెమరాల విజన్ పర్ఫెక్ట్‌గా సింక్ అవ్వాలి. ప్రేక్షకడికి గొప్ప త్రీడీ అనుభూతి ఇవ్వడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. **తొలిసారి దర్శకత్వం వహించడం ఎలా అనిపించింది?** ఈ సినిమాకి ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు పని చేశారు. హాలీవుడ్ పాపులర్ కంపోజర్ మార్క్ కిల్లియన్ బీజీఎం ఇచ్చారు. ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. 12యేళ్ల లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి సాంగ్స్ కంపోజ్ చేయడం మరో విశేషం. టాప్ లెన్స్ మ్యాన్ సంతోష్ శివన్ కెమేరా వర్క్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.



## 'ఓదెల 2' నుంచి తమన్నా టెర్రిఫిక్ లుక్ రిలీజ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2, ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యూరియాసిటీని పెంచాయి. తమన్నా భాటియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఓదెల2 నిర్మాతలు తమన్నాను తన పెరోషియస్ నాగ సాధు అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ఆమె పుర్రెలపై ధైర్యంగా నడుస్తున్నట్లు కనిపించారు, రాబందులు పైన ఎగురడం టెర్రిఫిక్‌గా వుంది. ఈ అద్భుతమైన పోస్టర్ చిత్రంలో ఆమె



పాత్రఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ నేచర్‌ని సూచిస్తున్నాయి. ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్ ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా తన పాత్ర కోసం ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల2 భారీ బడ్జెట్, హై క్వాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. ఈసినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఇవ్వబోతోంది. ఎంగేజింగ్ కథనాలతో థ్రిల్లింగ్ యాక్షన్‌ను బ్లెండ్ చేయడంలో పాపులరైన సంపత్ నంది ఈ చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు. ఓదెల2కి కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రముఖ డీఓపీ సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు. ఆర్ట్ డైరెక్షన్ రాజీవ్ నాయర్. డైనమిక్ టెక్నికల్ టీమ్‌తో ఓదెల 2 ఒక మరపురాని సినీ ప్రయాణంగా రూపొందుతోంది.

తారాగణం: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి

సాంకేతిక సిబ్బంది: నిర్మాత: డి మధు, క్రియేటెడ్ బై: సంపత్ నంది, బ్యానర్లు: మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్, దర్శకత్వం: అశోక్ తేజ, డీవోపీ: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.

## డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ తెలుగోడి బీట్ సాంగ్ లాంచ్

డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు నోయెల్ తెలుగోడి బీట్ సాంగ్ లాంచ్ ఈవెంట్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా చేశారు. ఈ వేడుకలో నోయెల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ తరపున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ ప్రేమ, ప్రోత్సాహం లేనిదే ఈ కార్యక్రమం సాధ్యం కాలేదు. డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ టీమ్ హార్షడైస్, మనస్వి రాజేష్ కన్నా మాట్లాడుతూ, నోయెల్ సాంగ్ ఈవెంట్ భారీ విజయాన్ని సాధించింది. దీన్ని మర్చిపోలేని విధంగా చేసినందుకు నా జెఎన్ఎఫ్ఎయు విద్యార్థులకు మరియు అతిథులకు ధన్యవాదాలు. నోయెల్ తన అద్భుతమైన ప్రదర్శనకు మరియు మాతో చేరినందుకు మా అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమం జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అందరికీ ధన్యవాదాలు. ఈ ఈవెంట్‌ని హోస్ట్ చేసి అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చే అవకాశం లభించినందుకు థ్రిల్‌గా ఉన్నాను. ఇది సంగీతం, నవ్వు మరియు జ్ఞాపకాలతో నిండిన రాత్రి, మేము ఎప్పటికీ ఆదరిస్తాము. మరోసారి, ఈ ఈవెంట్‌ను ఇంత ప్రత్యేకంగా చేసినందుకు మీలో ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో రాహుల్ సిప్లిగంజ్, దేత్తడి హారిక, సిద్దు రెడ్డి కందకట్ల, మెహబూబా, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ నోయల్ మాట్లాడుతూ.. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఇంత బాగా రావడానికి కారణం అయినా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పాటకు పని చేసిన డిఓపి భార్గవ్ అత్యద్భుతమైన విజువల్స్ అందించాలని, పాటలో స్టన్నింగ్ విజువల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే కొరియోగ్రాఫర్ సుభాష్ మాస్టర్ డాన్స్ చాలా బాగా కంపోజ్ చేశారని తెలిపారు. ఇక ఈవెంట్ కు రాహుల్ సీట్లు గంజ్ రావడం ఎంతో ప్రత్యేకమన్నారు. తన పాటలు మాత్రమే కాకుండా వేరే వాళ్ళ పాటల్లో యాక్ట్ చేశాను అంటే అది రాహుల్ సిప్లిగంజ్ పాటే అని గుర్తు చేసుకున్నారు. ఇక భవిష్యత్తులో కూడా రాహుల్ సిప్లిగంజ్ తో తప్ప ఏ ఒక్కరితో కొలాబరేట్ అవ్వను అన్నారు. ఈవెంట్‌కు వచ్చిన మహబూబా, హారిక కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక ఈ పాట అందరికీ నచ్చుతుందని డిసెంబర్ 31, సంక్రాంతి పండుగలకు దుమ్ము రేపుతుందని తెలిపారు.



22-12pg10exHMNWJQELBRPT.qxd:22-12pg10exHMNWJQELBRPT.qxd 1/1/02 8:09 AM Page 1



# టెస్టు మ్యాచ్‌ల్లో థ్రిల్లింగ్ మూమెంట్లు



## 100 కంటే తక్కువ స్కోరుకీ టీమ్స్ పాట్లు

**న్యూఢిల్లీ:** దాదాపు 150 సంవత్సరాల సుదీర్ఘ టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అద్భుతమైన పోరాటాలు ఉన్నాయి. ముఖ్యంగా నాలుగో ఇన్నింగ్స్‌లో టీమ్‌లు అతి తక్కువ స్కోర్‌ని కాపాడుకున్న థ్రిల్లింగ్ మూమెంట్స్ చాలానే ఉన్నాయి. ఇప్పటి వరకు టెస్ట్ క్రికెట్‌లో 150 కంటే తక్కువ స్కోర్‌ని ఆయా టీమ్‌లు 19 సార్లు కాపాడుకున్నాయి. వీటిలో కేవలం రెండు సార్లు మాత్రమే ఒక జట్టు 100 కంటే తక్కువ లక్ష్యాన్ని కాపాడుకుంది. ఈ రెండు అరుదైనరికార్డులు 118 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య 1882లో ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో చాలా పాపులర్. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 63 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ బౌలర్ ఫ్రెడరిక్ స్పోఫోర్త్ ఏడు వికెట్లతో చెలరేగాడు. తర్వాత ఇంగ్లాండ్ 101 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా కేవలం 122 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్‌కు ఇంగ్లాండ్ 512తో శుభారంభం చేసినా, ఆసీస్ బౌలర్ స్పోఫోర్త్ మరో మ్యాజిక్ స్పెల్ అందించాడు. ఏడు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేయడంతో ఆస్ట్రేలియా ఏడు పరుగుల తేడాతో గెలిచింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత స్వల్ప లక్ష్యం కాపాడుకున్న జట్టుగా ఆసీస్ రికార్డు సృష్టించింది.

ఇక జింబాబ్వేతో 2000లో స్పెయిన్‌లో జరిగిన సిరీస్ మొదటిటెస్టులో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 187, రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు చేసింది. జింబాబ్వేకు విండీస్ 99 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో మ్యాచ్‌పై విండీస్ ఆశలు వదులుకుంది. అయితే 4వ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే బ్యాటింగ్ ఆర్డర్ కూప్పకూలింది. గ్రాంట్ ఫ్లవర్ 26 పరుగులు తప్ప, ఎవరూ రెండంకెల స్కోర్‌కు చేరుకోకపోవడంతో 63 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో గెలిచింది. ముంబయి వేదికగా 2004లో ఆసీస్‌తో జరిగిన టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 104 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 99 పరుగుల ఆధిక్యం సాధించింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ ముందు 107 పరుగుల స్వల్పలక్ష్యం ఉంది. కానీ భారత స్పిన్నర్లు ఆసీస్‌ని ముప్పతిప్పలు పెట్టారు. ఆస్ట్రేలియాను 93 పరుగులకే ఆలౌట్ చేశారు. ఫలితంగా భారత్ 13 పరుగుల తేడాతో విజయం అందుకుంది. కాగా 1887 సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవల 45 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 119పరుగులు చేయ గలిగింది. కీలకమైన 74పరుగులఆధిక్యాన్ని పొందింది. అయితే ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 184 పరుగులుచేసి, ఆస్ట్రేలియాకు 111 లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆస్ట్రేలియా ఒదశలో 584తో లక్ష్యాన్ని అందుకునేలా కనిపించింది. ఇంగ్లాండ్ బౌలర్ బిల్లీ బర్న్స్ అసాధారణమైన బౌలింగ్‌తో ఆరు వికెట్లు పడగొట్టి, ఆస్ట్రేలియాను 97 పరుగులకే ఆలౌట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. 1896లో ఆస్ట్రేలియా మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలిఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 84 పరుగులకే ఆలౌటైంది. మొత్తానికి 4ఇన్నింగ్స్‌లోఆసీస్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఆస్ట్రేలియా అనూ హ్యంగా 44 పరుగులకే కుప్పకూలింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో వారి మూడో అత్యల్ప స్కోరు. ఫలితంగా ఇంగ్లాండ్ 66 పరుగులతో అద్భుత విజయాన్ని అందుకుంది.





## జాతీయ ఆర్చరీలో..
# స్వర్ణాలతో మెరిసిన ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ధీరజ్, దీపికాకు స్వర్ణ పతకాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ జాతీయ సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చినా పతకం సాధించలేకపోయిన ఈ ఆంధ్ర ఆర్చర్ జాతీయ టోర్నీలో పెద్దగా పోటీ ఎదుర్కోకుండానే స్వర్ణం గెలుచుకున్నాడు. జంషెడ్‌పూర్‌లో జరిగిన రికర్వ్ సింగిల్స్ ఫైనల్లో ధీరజ్ 6-2తో హరియాణాకు చెందిన దివ్యాన్స్‌చౌదరిపై విజయంసాధించాడు. తొలి రెండుసెట్‌లలో వెనుకబడిన ధీరజ్ ఆతర్వాత పుంజుకుని అదరగొట్టాడు. ఉత్తరాఖండ్‌కు చెందిన అతుల్ వర్మ కాంస్యం గెలుచుకున్నాడు. ఇక మహిళల విభాగంలో నాలుగుసార్లు ఒలింపియన్ దీపికా కుమారి ఛాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌లో తన సహచర ఆర్చర్ అకింత భకత్‌పై విజయంతో దీపికా కుమారి పసిడి పతకం కైవసంచేసుకుంది. ఫైనల్లో దీపిక 6-2తో అంకితపైగెలిచింది. సిమ్రన్‌జీత్ కౌర్‌కు కాంస్యం దక్కింది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ దీపిక స్వర్ణం గెలిచింది. ఫైనల్లో పీఎస్పీబీ 6-2తో పంజాబ్ టీమ్‌పై విజయం సాధించింది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. గోవా
# హ్యాట్రిక్ విజయం
### 2-1తో మోహన్ బగాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో గోవా జట్టు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. పనాజీలో జరిగిన పోరులో గోవా ఫుట్ బాల్ క్లబ్ 2-1 గోల్స్ తేడాతో మోహన్ బగాన్‌పై గెలుపొందింది. గోవాజట్టు తరఫున బ్రిసన్ ఫెర్నాండెజ్ (12వ నిముషం, 68వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, మోహన్ బగాన్ జట్టు తరఫున దిమిత్రి పెట్రాటస్ (55వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడగా, మోహన్ బగాన్ జట్టు 59 శాతం బంతిని తమఆధీనంలో పెట్టుకుని మూడుసార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసి ఒక గోల్ నమోదు చేసింది. అదేసమయంలో 5 సార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసిన గోవా జట్టు అందులో రెండుసార్లు సఫలమైంది. లీగ్‌లో ఇప్పటి వరకు 12మ్యాచ్‌లు ఆడిన గోవాజట్టు 6విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 22 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. మోహన్ బగాన్ జట్టు 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 2 పరాజయాలు, 2 డ్రాలతో 26 పాయింట్లు సాధించి టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది.



## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో..
# జ్యోస్నకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత్ యువ వెయిట్ లిఫ్టర్ జ్యోస్న సబర్ ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో మెరిసింది. ఖతర్ వేదికగా ప్రారంభమైన ఈ ఛాంపియన్‌షిప్‌లో జ్యోష్న 40 కేజీల విభాగంలో రికార్డు బరువు ఎత్తి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జ్యోష్న 135 కేజీలు ఎత్తి రికార్డు బద్దలు కొట్టడంతో పాటు, వరల్డ్ రికార్డుకు ఒక కేజీ దూరంలో నిలిచింది. స్నాచ్‌లో 60 కేజీలు ఎత్తిన జ్యోష్న, క్లీన్ అండ్ జెర్క్‌లో 75 కిలోలు ఎత్తింది. 45 కేజీల విభాగంలో పాయల్ 155 కేజీల (70 స్నాచ్+85 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఇక బాలుర 49 కేజీల విభాగంలో బాబులాల్ 197 కేజీల (88 స్నాచ్+109 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్యం గెలుచుకున్నాడు.

# ప్రాకబడ్డీలో తెలుగు టైటాన్స్ 12వ విజయం



### పూణెరి పల్టన్‌పై 48-36తో విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రాకబడ్డీ లీగ్ (పికెఎల్-11)-2024లో తెలుగు టైటాన్స్ 12వ విజయాన్ని సాధించింది. పూణేలో జరిగిన పోరులో టైటాన్స్ 48-36తో పుణెరి పల్టన్‌పై విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ జట్టును కెప్టెన్, రెయిడర్ పవన్ సెహ్రావత్ ముందుండి నడిపించాడు. 16 సార్లు రెయిడింగ్‌కు వెళ్లిన కెప్టెన్ 11 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చాడు. 4 బోనస్ పాయింట్లు కలుపుకొని మొత్తం 15 పాయింట్లు సాధించాడు. డిఫెండర్లలో అంకిత్ 6 పాయింట్లు, అజిత్ పవార్ 3 పాయింటులతో రాణించారు. పుణెరి జట్టులో రెయిడర్ అజిత్ 10 పాయింట్లతో అదరగొట్టాడు.

సబ్‌స్టిట్యూగా ఆలస్యంగా మైదానంలోకి దిగిన అజిత్ 133 సార్లు కూతకెళ్లి 10 పాయింట్లు చేశాడు. మిగిలిన సహచరుల్లో రెయిడర్ ఆర్యవర్ధన్ నవలె 8 పాయింట్లు, డిఫెండర్లు అమన్ 5 పాయింట్లు, దాదాజో పూజారి 3 పాయింట్లతో రాణించారు. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో జైపూర్ పింక్పాంథర్స్ 31-28తో బెంగాల్ వారియర్స్‌పై గెలుపొందడంతో ప్లే ఆఫ్స్‌కు ఐదో జట్టుగా అర్హత సాధించింది. జైపూర్ జట్టులో కెప్టెన్, రెయిడర్లు అర్జున్ దేశ్వాల్ (9), అభిజిత్ మాలిక్ (7) నిలకడగా స్కోరుచేశారు.మిగతావారిలో డిఫెండర్లు రెజా మీర్‌టఘేరి(5), అంకుశ్ రాఠి(3) మెరుగ్గా ఆడారు. బెంగాల్ వారియర్స్ తరఫున రెయిడర్లు ప్రణప్రయ్ (8), అర్జున్ రాఠి (7) ఆకట్టుకున్నారు. డిఫెండర్లలో వైభవ్ గార్జే 4 పాయింట్లు చేశాడు.

# బీమాపై జిఎస్‌టి రద్దు వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ (జిఎస్‌టి) తొలగింపు సహా పలు అంశాల్లో ఎజెండాగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం (జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం) శనివారం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 55వ సమావేశానికి రాజస్థాన్‌లోని జైసల్మేర్ వేదికైంది. పలు వస్తువులపై రేట్ల హేతుబద్ధీకరణ, శ్లాబుల మార్పు వంటి అంశాలు ఇందులో చర్చకు రానున్నాయి. అయితే, జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తొలగింపు మండలి మరోసారి వాయిదావేసింది. మరింత పరిశీలన అవసరం అని మండలి అభిప్రాయపడినట్లు తెలిసింది. ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని మినహాయించాలని పాలసీదారులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. పరిశీలించిన మంత్రుల బృందం(జీఓఎం) నవంబర్‌లో సమావేశమై చర్చించింది. జీఎస్టీ తొలగించేందుకు నిర్ణయించింది. టర్మ్ పాలసీలు సహా పెద్దలు తీసుకున్న ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు మంత్రుల బృందం సుముఖత వ్యక్తం చేసింది. సాధారణ వ్యక్తులు తీసుకునే రూ.5 లక్షలలోపు ఆరోగ్య బీమా పాలసీలపైనా జీఎస్టీని మినహాయించాలని, రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలకు ప్రస్తుత 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. ఈ వెంటనే వాయిదా వేసింది. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశేఎదురైంది. ఇతర విషయాల చర్చ జరుగుతోంది. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన)ని 5 శాతం (ఐటీసీ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. ఈ అంశం సమావేశంలో చర్చకురానుంది. పాత విద్యుత్ వాహనాలతో పాటు చిన్న పెట్రోల్/డీజిల్‌కార్లపై ప్రస్తుతం 12శాతం జీఎస్టీని 18% పెంచాలన్న ప్రతిపాదనపైనా ఈ భేటీలో చర్చ జరగనుంది. ప్రస్తుతం పెద్ద కార్లకు 18 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అంశంపైనా చర్చించనున్నారు. స్థిరాస్తి జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం 148వస్తువుల రేట్లను హేతుబద్ధీకరించాలని ప్రతిపాదించింది. అందులో సిగరెట్లు, శీతలపానీయాలు, పొగాకు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రస్తుతం వీటి పై ఉన్న 28 శాతం జీఎస్టీని5% చేర్చాలన్న కీలక ప్రతిపాదనపై కౌన్సిల్‌లో చర్చించనున్నారు. ప్రస్తుతం జీఎస్టీలో 5,12,18, 28 పన్ను శ్లాబులున్నాయి.



# రియాల్టీలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ రియాల్టీ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ(పిఇ) పెట్టుబడులు భారీగా పెరిగాయి. ప్రస్తుత కేలండర్ ఇయర్‌లో ఇప్పటి వరకూ 4.15 బిలియన్ డాలర్లు లభించాయి. ఒక నివేదిక ప్రకారం వార్షికంగా ఇవి 32శాతం అధికం. పెట్టుబడుల్లో అత్యధికంగా హౌసింగ్ విభాగానికి ప్రవహించినట్లు తెలియచేసింది. 2024 ఇండియాలో పిఇ పెట్టుబడుల ట్రెండ్‌పేరుతో నివేదికను విడుదల చేసింది. ఈ వివరాల ప్రకారం 2024లో ఇప్పటి వరకూ రియాల్టీలో పిఇ పెట్టుబడులు 415 కోట్ల డాలర్లను అధిగమించాయి. రియాల్టీ రంగ మొత్తం పిఇ పెట్టుబడుల్లో వేర్‌హౌసింగ్ 45శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, రెసిడెన్షియల్ విభాగం 28శాతం వాటాను ఆక్రమించింది. కార్యాలయ విభాగం 26శాతం పెట్టుబడులను ఆకట్టుకుంది. అయితే గతేడాదితో పోలిస్తే రెసిడెన్షియల్ విభాగం రెట్టింపునకుపైగా వృద్ధితో 117.7 కోట్ల డాలర్లు అందుకుంది. గృహ కొనుగోళ్లలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ ప్రభావం చూపుతోంది. కాగా వేర్‌హౌసింగ్‌కు 187.7 కోట్ల డాలర్లు అందితే, ఆఫీస్ ప్రాపర్టీలకు 109.8 కోట్ల డాలర్లు లభించాయి. ప్రధానంగా భారత్‌లో గత దశాబ్ద కాలం నుంచి



పెట్టుబడులు పుంజుకుంటున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, థర్డ్‌పార్టీ, లాజిస్టిక్స్ ఊపందుకున్న నేపథ్యంలో వేర్‌హౌసింగ్‌కు భారీ డిమాండ్ నెలకొన్నట్లు వివరించింది. వెరసి వేర్ హౌసింగ్ విభాగం అత్యధిక పెట్టుబడులకు నెలవుగా మారినట్లు తెలియ చేశారు. ఈబాటలో గృహ రంగం కూడా ప్రస్తావించదగ్గ స్థాయిలో పెట్టుబడులను ఆకట్టుకుంటున్నట్లు పేర్కొన్నారు. పిఇ పెట్టుబడుల్లో కార్యాలయ విభాగం కొంతమేర నీరసించినప్పటికీ, ఉద్యోగులు తిరిగి వర్క్‌ప్లేస్‌లకు రావడం, ఆఫీసులుపెరగడం, అద్దెలుబలపడడంవంటి అంశాలు అండగా నిలుస్తున్నట్లు వివరించింది.


# 2030 నాటికి 'ఈవీ'ల్లో 5 కోట్ల ఉద్యోగాలు!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21:** భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఇవి) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగు తుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్ప టికీ ప్రారంభదశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా ఇవిలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా 'ఇవి'లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారు తుందని మంత్రి అన్నారు. ఇవి పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్లు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఇవి హబ్‌గా మారాలనే లక్ష యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇవిల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టిసారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.



# 10% మంది గూగుల్ ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, డిసెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌తో సహా చాలా టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విప్లవాన్ని తీసుకొచ్చాయి. ఓపెన్ ఎఐతో సహా అనేక ఎఐ ఫెసిలిటీస్ అందుబాటులోకి రావడం కారణంగా, ఇప్పుడు అన్ని విభాగాలలో హ్యూమన్ రిసోర్సెస్ వినియోగం తగ్గింది. గూగుల్ కోసం ఎఐని అభివృద్ధి చేసే ఉద్యోగులు ఇప్పుడు ఇబ్బం దుల్లో పడ్డారు. ఎందుకంటే గూగుల్ ఇప్పుడు ఉద్యోగులలో 10 మందిని తొలగించింది. ముఖ్యంగా మేనేజర్లు, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లు సహా కీలక పదవుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. ఓ సమావేశానికి గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహా బోర్డు కీలక సభ్యులు హాజరయ్యారు. ఉద్యోగాలు కోత గురించి కీలక చర్చ తర్వాత 10 ఉద్యోగుల తొలగింపును ప్రకటించారు. ఒక విధంగా చూస్తే గూగుల్‌లో ఇకపై కొన్ని పొజిషన్స్ అవసరం లేదు, ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాటిని నిర్వహించబడుతుంది అనేది కనిపిస్తుంది అని తెలిపారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాల కోతకు ప్రత్యక్ష కారణంకాదు. ముఖ్యంగా గత సంవత్సరం గూగుల్ ఆదాయంలో 57 సెర్చ్ ఇంజిన్ నుండి వచ్చింది. అయితే గూగుల్ పోటీ రోజురోజుకూ పెరుగుతోంది. దీనికి పరిహారం చెల్లించే బాధ్యత కూడా గూగుల్‌పైనే ఉంది. ఇవన్నీ ఉద్యోగాల కోతలో భాగమే. గూగుల్ కొన్ని సంవత్సరాల క్రితం ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. గూగుల్ సెప్టెంబర్ 2022లో ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. ఇక క్రమంగా ఉద్యోగాలను తొలగిస్తోంది. ఇప్పుడు చేసిన 10% కోత కూడాఇందులో భాగమే. ఈ చర్య 2024లో గూగుల్ చేసిన నాల్గవ దశ తొలగింపులు. 2024 ప్రారంభంలో అంటే జనవరిలో గూగుల్ గ్లోబల్ అడ్వర్టైజింగ్ టీమ్ నుండి 100కంటే ఎక్కువ మంది ఉద్యోగాలను తొలగించింది. జూన్‌లో క్లౌడ్‌టీమ్ నుండి 100 మందికి పైగా ఉద్యోగాలు తొలగించగా ఈ విధంగా, 2024లో ఇప్పటి వరకు 4 సార్లు ఉద్యోగాల్లో కోత విధించింది. జనవరి2025 నాటికి గూగుల్ మొత్తం ఉద్యోగాల కోతలు 12,000కి చేరుకుంటాయి. అంటే ప్రపంచవ్యాప్తంగా 6.4 గూగుల్ ఉద్యోగులు ఉద్యోగాలను కోల్పోతారు. గూగుల్ ఉద్యోగ కోతలలో చాలా అంశాలను పరిగణిస్తారు. ఉద్యోగి పర్ఫార్మెన్స్, ఆదాయం, అవసరాలు, పని స్థాయి, బాధ్యతలు మొదలైన వాటితో సహా కీలక అంశాలు పరిగణిస్తారు.




# వాణిజ్యం

# ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** గడువు ముగిసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. గడువు ముగిసిన కార్డు చెల్లింపులపై ఏటా 30వ తేదీ వడ్డీరేట్లను పరిమితం చేస్తూ జాతీయ వివాదాల పరిష్కార కమీషన్ (ఎన్‌సిడిఆర్‌సి) 2008లో ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పువల్ల కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లను నిర్ణయించే బ్యాంకులకు ఎక్కువ స్వయంప్రతిపత్తిని ఇచ్చినట్లు అవుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. క్రెడిట్ కార్డు లేట్ పేమెంట్ చెల్లింపులపై వడ్డీ రేట్లను సంవత్సరానికి 30శాతానికి పరిమితం చేస్తూ ఎన్‌సిడిఆర్‌సి తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆవాజ్ ఫౌండేషన్ అనే ఎన్‌జిఒ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కార్డు బకాయిలపై ఏడాదికి 36 శాతం నుంచి 49 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేయడం వడ్డీ విధానాలకు వస్తుందని పిటీషన్ కింద కాగా, ఇటువంటి అధిక వడ్డీరేట్లు మితిమీరినపని, అన్యాయమైన వాణిజ్య పద్ధతిని ఎస్ సీడీఆర్సీ గతంలో తీర్పుఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఇటీవల ఈ నిర్ణయాన్ని కొట్టివేస్తూ, ప్రస్తుత నిబంధనలకు లోబడి బ్యాంకులు తమ సొంత వడ్డీ రేట్లను నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు న్యాయమూర్తి బేల ఎం త్రివేది, న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసింది. వడ్డీ రేట్లను మార్కెట్ డైనమిక్స్, ఆర్బీఐ నియంత్రణ పర్యవేక్షణ ద్వారా నియంత్రిస్తారని కోర్టు పేర్కొంది.



# నెట్‌ఫ్లిక్స్‌కు రూ.42.3 కోట్ల జరిమానా..

**ముంబై, డిసెంబరు 21:** సాంకేతికత అభివృద్ధి చెందడంతోపాటు వినోదం కూడా పెరిగింది. గతంలో సినిమాథియేటర్లు, టెలివిజన్లు, రేడియోలు వినోదం కోసం ఉపయోగిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ వంటి ఒటిటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితిలో నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్‌పై మోసం ఆరోపణలు వచ్చాయి. నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్ తన వినియోగదారుల సమాచారం ఎలా ఉపయోగించబడుతుందో సరిగ్గా వివరించడంలో విఫల మైనందున పెనాల్టీ పడింది. మరో మాటలో చెప్పాలంటే, 2018-2020 మధ్య వినియోగదారుల వివరాలను ఎలా ఉపయోగించారో నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వివరించలేదు. దీనిపై దర్యాప్తు 2019లో ప్రారంభమైంది. ఈ దర్యాప్తులో నెట్‌ఫ్లిక్స్ జిడిపిఆర్ (యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్) వ్యవస్థ సూత్రాలకు అనుగుణంగాలేదని కనుగొన్నారు. డిపిఎ (డచ్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ) చేసిన ఈ పరిశోధనలో నెట్‌ఫ్లిక్స్ వారికంపెనీ విధానాల గురించి, వారి వినియోగదారుల సమాచారం ఎలా నిర్వహించబడుతుందనే దానిపై స్పష్టతలేనట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా నెట్‌ఫ్లిక్స్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని ఎలా ఉపయోగిస్తుందనే దానిపై తగిన సమాచారం అందించలేదని అధికారులు తెలిపారు. అందువల్ల వినియోగదారులు తమ వివరాలను ఎలా ఉపయోగిస్తున్నారు అనే ప్రశ్నలను లేవనెత్తినప్పటికీ, వారికి సరైన సమాధానాలు ఇవ్వలేదని అంటున్నారు. ఫలితంగా డీపీఏ నెట్‌ఫ్లిక్స్‌కు 4.75 మిలియన్ యూరోల జరిమానా, భారతకరెన్సీలో దాదాపు రూ.42.35 కోట్ల జరిమానా విధించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.